WWW.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

TELANGANA

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం, జనవరి 31, 2025 | సంపుటి - 21 | సంచిక 134 | వెల - 7 | పేజీలు -12 + 8

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam







# ముచ్చింతల్ కబ్జాలపై విచారణ జరుపుతాం

- ప్రభుత్వ భూముల్ని ఆక్రమిస్తే సహించేదిలేదు
- ఆక్రమణదారులు ఎంతటి వారైనా చర్యలు తీసుకుంటాం
- కలెక్టర్ సి నారాయణరెడ్డి



రంగారెడ్డి బ్యూరో, జనవరి 30 (నినాదం):

జిల్లాలోని శంషాబాద్ మండలం ముచ్చింతల్ గ్రామంలో భూ కబ్జాలపై విచారణ చేపడతామని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి షాద్ నగర్ నియోజకవర్గం మొగిలిగిద్ద పర్యటన సందర్భంగా ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు వచ్చిన ఆయనను నినాదం ప్రతినిధి కలిసి వివరణ కోరగా పై విధంగా స్పందించారు. ప్రభుత్వ ఆస్తులను ఆక్రమించడం చట్ట వ్యతిరేకమని, వాటిని కాపాడేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముచ్చింతల్ గ్రామంలో జరుగుతున్న భూ ఆక్రమణలపై నినాదం దినపత్రిక గత కొంతకాలంగా వరుస కథనాలు ప్రచురించింది. తద్వారా విషయం తెలుసుకున్న కలెక్టర్ రెవెన్యూ అధికారులతో విచారణ జరిపించనున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వభూముల దురాక్రమణకు పాల్పడితే ఎంతటి వారినైనా వదిలేది లేదన్నారు. పూర్తి విచారణ జరిపి బాధ్యులయిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

## విద్యార్థి వీసాలపై ట్రంప్ దృష్టి

- గడువు ముగిసిన వారి జాబితా సిద్ధం
- 7వేలమంది భారతీయ విద్యార్థులు ఉన్నట్లు గుర్తింపు

4



అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఏ రోజు ఎవరిని టార్గెట్ చేస్తాడో తెలియడం లేదు. ఒక్కో నిర్ణయంతో బాధితులు వణుకుతున్నారు. తాజాగా విద్యార్థి వీసాల గడువు ముగిసినా అమెరికాలోనే అక్రమంగా ఉంటున్న వారిపై ఇప్పుడా దేశం దృష్టిపెట్టింది. తాజాగా అమెరికాలో వలస చట్టాల అమలును పునరుద్ధరించడంపై హౌస్ కమిటీ విచారణ చేపట్టింది.

## ఏఐ స్టార్టప్ డీప్‌సీక్ దూకుడు

- ఇంటర్నెట్‌కు అనుసంధానిస్తున్నట్లు అనుమానం
- ఇజ్రాయిల్ సైబర్ సెక్యూరిటీ సంస్థ విజ్ వెల్లడి

న్యూఢిల్లీ, నినాదం:

చైనాకు చెందిన ఏఐ స్టార్టప్ డీప్‌సీక్ దూకుడు కొనసాగుతోంది. చాట్‌జిపిటి ని మించి దూకుడు కనిపిస్తోంది. దీంతో ప్రపంచం షేక్ అవుతోంది. చైనా టెక్నాలజీకి ప్రపంచ టెక్కీలంతా ఆశ్చర్యపోతున్నారు. అభినందిస్తున్నారు. ఈ క్రమంలో ఆర్1 మోడల్ విడుదలతో మొత్తం ఇండస్ట్రీనే షేక్ చేస్తోంది. ఈనేపథ్యంలోనే ఆ సంస్థకు సంబంధించిన కీలక విషయాలను ఇజ్రాయెల్ కు చెందిన సైబర్ సెక్యూరిటీ సంస్థ విజ్ పేర్కొంది.

4



## తొక్కిసలాట ఘటనతో ప్రభుత్వం అప్రమత్తం

- కుంభమేళాలలో పలు మార్పులకు శ్రీకారం
- మరింత పకడ్బందీగా భద్రతా చర్యలు

## హిమాచల్‌తో విద్యుత్ ఒప్పందాలు

ఆ రాష్ట్ర సీఎంతో భట్టి విక్రమార్క భేటీ



2

న్యూఢిల్లీ, నినాదం:

రాష్ట్ర విద్యుత్ సామర్థ్యాన్ని పెంపొందించడంలో తెలంగాణ ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. డిప్యూటీ సీఎం, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క సూచనలతో రాష్ట్ర అధికారుల ప్రయత్నాలు ఫలించాయి. హిమాచల్ ప్రభుత్వం బూట్ విధానంలో 22 హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెక్టులపై ప్రతిపాదనలు ఆహ్వానించగా.. తెలంగాణ విద్యుత్‌శాఖ అధికారుల బృందం ఆయా ప్రతిపాదనలపై అధ్యయనం చేసి.. 100 మెగావాట్లకు పైబడిన సామర్థ్యం గల ప్రాజెక్టులపై ఆసక్తిని వ్యక్తం చేసింది. 2లో

## నేటినుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

- ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ముర్ము ప్రసంగం
- సమావేశాలపై ప్రభుత్వం అఖిలపక్ష భేటీ నిర్వహణ
- విపక్షాలకు వక్ఫ్ తదితర బిల్లుల జాబితా అందచేత



న్యూఢిల్లీ, నినాదం:

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. తొలిరోజు ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. తరవాత సభలు వాయిదా పడతాయి. ఫిబ్రవరి 1న నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశ పెడతారు. ఈ నేపథ్యంలోనే గురువారం అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ▸▸తరువాయి 2లో



# ఘన వారసత్వానికి నవ తేజస్సు

- నేడు ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణానికి భూమి పూజ
- 27 ఎకరాల్లో రూ. 2వేల కోట్లతో..
- 30 డిపార్టుమెంట్‌లు, 2వేల పడకలు
- భూమి పూజ చేయనున్న సీఎం రేవంత్
- పేద ప్రజలకు ప్రజా ప్రభుత్వం మరో కానుక
- ప్రపంచ స్థాయి ప్రమాణాలతో నిర్మాణం..

తెలంగాణ వైద్యారోగ్య చరిత్రలో మరో కొత్త శకం ప్రారంభం కానుంది. వందేళ్లుగా తెలంగాణతో పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, పొరుగున ఉన్న మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక రాష్ట్రాల ప్రజలకు సేవలందించిన ఉస్మానియా నూతన ఆసుపత్రికి నూతన భవనం నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం నిర్ణయించింది.

హైదరాబాద్, నినాదం:

ప్రస్తుతం ఉస్మానియా ఆసుపత్రి అఫ్జల్ గంజ్‌లో ఉండగా.. నూతన ఆసుపత్రిని గోషామహల్ స్టేడియంలో నిర్మించనున్నారు. నూతన ఆసుపత్రి నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం భూమి పూజ చేయనున్నారు. 30 డిపార్టుమెంట్‌లు, 2 వేల పడకల సామర్థ్యంతో మొత్తం 32 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నూతన ఆసుపత్రిని నిర్మించనున్నారు. 26 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న ఈ నూతన ఆసుపత్రిని కార్పొరేట్ ఆసుపత్రులను తలదన్నేలా నిర్మించాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయించింది.

## బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్పొరేటర్లు తోసేసుకున్నారు

రసాభాసగా జీహెచ్ఎంసీ కౌన్సిల్ మీటింగ్

- మేయర్ పోడియంపైకి ప్లకార్డులను విసిరేసిన కార్పొరేటర్లు
- మేయర్‌ను అడ్డుకున్న బీఆర్ఎస్, బీజేపీ కార్పొరేటర్లు



హైదరాబాద్, నినాదం:

జీహెచ్ఎంసీ కౌన్సిల్ మీటింగ్ సమావేశం రసాభాసగా మారింది. మేయర్ గద్వాల విజయలక్ష్మి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం గురువారం ఉదయం ప్రారంభమైంది. అయితే సమావేశం మొదలైన వెంటనే గందరగోళ పరిస్థితి నెలకొంది. ముందుగా బడ్జెట్ ప్రవేశపెడుతామని మేయర్ చెప్పగా.. అందుకు బీఆర్ఎస్, బీజేపీ కార్పొరేటర్లు ససేమిరా అన్నారు. ముందు ప్రజా సమస్యలపై మాట్లాడాలని రెండు పార్టీల సభ్యులు పట్టుబట్టారు. ప్లకార్డులు పట్టుకుని మేయర్ పోడియం వద్దకు వచ్చిన బీఆర్ఎస్ కార్పొరేటర్లను కాంగ్రెస్ కార్పొరేటర్లు అడ్డుకున్నారు.

2

## ఖలిస్థానీ ఉగ్రవాది పన్నూపై 104 కేసులు

గెజిట్ విడుదల చేసిన కేంద్రప్రభుత్వం

న్యూఢిల్లీ, నినాదం:

ఖలిస్థానీ ఉగ్రవాది, 'సిఖ్స్ ఫర్ జస్టిస్' ఉగ్ర సంస్థ వ్యవస్థాపకుడు గురుపత్వంత్ సింగ్ పన్నూపై భారత్‌లో 104 కేసులు నమోదయ్యాయి. 'పంజాబ్, చండీగఢ్, హిమాచల్ ప్రదేశ్, హరియాణా, రాజస్థాన్, అస్సాం రాష్ట్రాల్లో ఎస్ఎఫ్‌జెపై 96 కేసులు ఉన్నాయి. మిగతా ఎనిమిది కేసుల్ని జాతీయ దర్యాప్తు సంస్థ విచారిస్తోందని కేంద్ర ప్రభుత్వం తన గెటిజ్‌లో పేర్కొంది. ఎస్ఎఫ్‌జెపై ఉన్న ఐదేళ్లపాటు నిషేధాన్ని పొడిగించినట్లు దిల్లీ హైకోర్టుకు చెందిన ట్రైబ్యునల్ ధ్రువీకరించింది.



## అమెరికాలో ఘోర విమాన ప్రమాదం

- ల్యాండ్ అయ్యే సమయంలో ఢీకొన్న హెలికాప్టర్
- నదిలో కుప్పకూలిన విమానం, హెలికాప్టర్
- ఎటిసి సమాచారం ఇచ్చి 30 సెకన్లలోనే ప్రమాదం
- విమాన ప్రమాదంలో అందరూ మృతి చెందినట్లే
- ఇప్పటికే 28 మృతదేహాలు వెలికితీత
- ప్రాణాలతో మిగిలే ఛాన్స్ లేదన్న అధికారులు

2

## పెళ్లి పేరుతో యువతిపై నాలుగేళ్లుగా అత్యాచారం

కాంగ్రెస్ ఎంపి రాకేశ్ రాథోడ్ అరెస్ట్




## పాఠశాల విద్యలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం

పూర్తిస్థాయిలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ వినియోగం

బెంగళూరు ఎక్ స్టెప్ -ఫౌండేషన్‌ను సందర్శించిన అధికార బృందం

హైదరాబాద్, నినాదం:

ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ను పూర్తి స్థాయిలో ఉపయోగించడం ద్వారా రాష్ట్రంలో పాఠశాల విద్యలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టనున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో పాఠశాల విద్యను మరింత నాణ్యతా ప్రమాణాలతో అందించడానికి గాను ఆర్టిఫిషల్ ▸▸ 2లో

## కొత్త స్కీంలకు కోడ్ ఎఫెక్ట్..

2

ఫిబ్రవరిలోనే ఎమ్మెల్సీ ఎన్నికలు

- ఏడు పాత జిల్లాల్లో నిబంధనలు.
- ఆగిపోనున్న నాలుగు పథకాలు
- ప్రారంభ, శంఖుస్థాపనలు బంద్
- వరుస ఎలక్షన్లతో పథకాలకు బ్రేక్..?

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన అనంతరం ఆరు గ్యారెంటీల్లో నాలుగు సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని ఆనందపడ్డ లబ్దదారులకు భంగపాటు తప్పేలాలేదు..

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):





# కొత్త స్కీంలకు కోడ్ ఎఫెక్ట్..

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):**

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన అనంతరం ఆరు గ్యారెంటీల్లో నాలుగు సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని ఆనందపడ్డ లబ్దిదారులకు భంగపాటు తప్పలేదు. జనవరి 26న రైతు భరోసా, రేషన్‌కార్డులు, రైతు ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు పథకాల అమలును రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో లాంఛనంగా ప్రారంభించారు. సదరు పథకాల అమలుపై నెలకొన్న సందిగ్ధత నుంచి తేరుకోక ముందే ఎన్నికల కమీషన్ తాజా షాకిచ్చింది. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులోకి తీసుకువస్తున్నట్లు ప్రకటన జారీ చేసింది. దీంతో ఎన్నికలు జరగబోయే ఏడు ఉమ్మడి జిల్లాల్లోపై నాలుగు స్కీంలకు బ్రేక్ పడినట్లయింది.

**ఎన్నికలు ఏ ఏ జిల్లాలకు..**

రెండు ఉపాధ్యాయ, ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఈసీ బుధవారం షెడ్యూల్ రిలీజ్ చేసింది. వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ, మెదక్-నిజామాబాద్- ఆదిలాబాద్--కరీంనగర్ ఉపాధ్యాయ, మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ పట్టభద్రుల స్థానానికి ఎన్నికలు జరగనున్నాయి. దీంతో 7 ఉమ్మడి జిల్లాల్లో దాదాపు 40 రోజులు ఎలక్షన్ కోడ్ అమల్లో ఉంటుంది. హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల్లో తప్ప మిగతా అన్ని ఉమ్మడి జిల్లాల్లో కోడ్ అమలులో ఉంటుంది.

**నిరాశ మిగిల్చిన మంజూరీ పత్రాలు..**

సంక్షేమ పథకాల అమలుపై సంబరపడ్డ లబ్దిదారులకు నిరాశే మిగిలినట్లయింది. జనవరి 26న నాలుగు సంక్షేమ పథకాలకు సంబంధించిన మంజూరీ పత్రాలను లబ్దిదారులకు పంపిణీ చేశారు. అయితే ఎన్నికల కోడ్ అమలులో ఉన్న క్రమంలో ఇప్పటికే ప్రకటించి అమలులోఉన్న పథకాలను మాత్రమే కొనసాగించే అవకాశాలున్నాయి.

కొత్తగా అమలు చేసిన నాలుగు పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల మంజూరు పథకాలకు సంబంధించిన మంజూరీ పత్రాలు అందజేసినా లబ్దిదారులకు లబ్ది జరిగే అవకాశాలు లేవనే చెప్పచ్చు.

**ప్రారంభోత్సవాలకు కోడ్ ఎఫెక్ట్...**

ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగనున్న ఏడు ఉమ్మడి జిల్లాల్లో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంఖుస్థాపనలకు బ్రేక్ పడింది. ఎమ్మెల్సీ కోడ్ అమల్లోకి రావడంతో జిల్లాల్లో మంత్రులు, ఎమ్మెల్యేల పర్యటనలు తగ్గనున్నాయి. నిన్నటి వరకు ఆయా జిల్లాల్లో మంత్రులు, జిల్లా ఇంచార్జి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పర్యటిస్తూ అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. కానీ బుధవారం నుంచి కోడ్ అమలులోకి రావడం మరిన్ని అభివృద్ధి పనులకు సంబంధించిన కార్యక్రమాలను వాయిదా వేశారు. దీంతో ఆయా జిల్లాల్లో మంత్రుల పర్యటనలను రద్దు చేసినట్లు తెలిసింది.

**ఇక నుంచి వరుస ఎన్నికలే....**

ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్నికల వాతావరణమే నెలకొంది. జిల్లా, మండల పరిధిలో, గ్రామ పంచాయతీల్లో ప్రజా ప్రతినిధుల పదవీకాలం ముగిసిన విషయం తెలిసిందే. ఇక స్థానిక సంస్థల ఎన్నికలు కూడా జరుగనున్నాయి. ఎమ్మెల్సీ ఎన్నికల నుంచి గ్రామపంచాయతీ సర్పంచ్‌లు, మండల స్థాయిలో ఎంపీటీసీ, జిల్లా స్థాయిలో జెడ్పీటీసీలతో పాటు మున్సిపల్, కార్పోరేషన్ ఎన్నికలు జరుగనున్నాయి. తాజాగా ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులోకి రాగా వరుసగా ఎన్నికలు జరిగే అవకాశాలు ఉండటంతో కోడ్ యధా విధిగా కొనసాగుతుందనే వాదనలు వినిపిస్తున్నాయి. అంటే ఈ ఏడాదిలో పలుమార్లు ఎన్నికల కోడ్ అమలులోకి రానున్నట్లు తెలుస్తోంది.

**నిరాశలోనే లబ్దిదారులు...**

వివిధ సంక్షేమ పథకాల మంజూరీ పత్రాలు పొందిన లబ్దిదారులకు నిరాశే మిగిలినట్లు అయింది. ఈ నెల 26న నాలుగు సంక్షేమపథకాలకు సంబంధించిన మంజూరీ పత్రాలను ఆయా గ్రామాల్లో గ్రామసభల ద్వారా లబ్దిదారులకు అందజేశారు. అయితే వారం రోజుల్లోనే ఈ పత్రాలకు సంబంధించిన లబ్ది జరుగుతుందని ఆశించిన లబ్దిదారులను ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ నిరాశపర్చింది. అయితే ఎన్నికల కోడ్ వస్తుందని ముందే తెలిసిన ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు చేసిందా అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.



## ఖలిస్థానీ ఉగ్రవాది పన్నూపై 104 కేసులు

ఈ విషయాన్ని కేంద్రం పేర్కొంది. ప్రభుత్వంలో అగ్రస్థానాల్లో ఉన్న వ్యక్తులను ఉద్దేశించి ఆ గ్రూప్ చేసిన బెదిరింపులు, ఇతర విధ్వంసకర కార్యకలాపాలను ప్రస్తావించింది ఇదిలాఉంటే.. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణం సందర్భంగా ప్రముఖులతో ఏర్పాటుచేసిన ఓ కార్యక్రమంలో పన్నూ ప్రత్యక్షమవడం ఆందోళనలకు కారణమైంది. ఈ పరిణామంపై స్పందించిన భారత్.. తమ దేశ భద్రతకు సంబంధించిన అంశాలను అమెరికా వద్ద లేవనెత్తుతూనే ఉంటామని స్పష్టం చేసింది. 'భారత వ్యతిరేక కార్యకలాపాలు ఎప్పుడు జరిగినా అమెరికా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం. మా దేశ భద్రతపై ప్రభావం చూపే, భారత్ వ్యతిరేక ఎజెండాలపై ఆందోళనలను అక్కడి ప్రభుత్వం వద్ద లేవనెత్తడాన్ని కొనసాగిస్తాం' అని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ పేర్కొన్నారు. ట్రంప్ ప్రమాణం సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆహ్వానం లేకున్నా పన్నూ హాజరయ్యాడని పలు మీడియా కథనాలు వెల్లడిరచాయి. ట్రంప్ వేదిక పైకి వచ్చిన సమయంలో 'యూఎస్ఏ, యూఎస్ఏ' అని అక్కడున్నవారంతా నినాదాలు చేస్తుంటే.. పన్నూ మాత్రం ఖలిస్థానీకి మద్దతుగా చిన్నగా నినాదాలు చేసినట్లు సమాచారం. ఇక, ఈ ఫిబ్రవరిలో ప్రధాని మోదీ అమెరికాలో పర్యటించనున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఎస్ఎఫ్‌జెపై కేంద్రం తీసుకుంటున్న చర్యల ప్రస్తావన వచ్చింది.

## పాఠశాల విద్యలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం

ఇంటిలిజెన్స్, డిజిటల్ ఇనీషియేటివ్స్ లను పాఠశాల విద్యశాఖ పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని నిర్ణయించింది. విద్యార్థులలో మరింత మెరుగైన అభ్యాస పద్దతులను, సాంకేతిక ప్రమాణాలను పెంపొందించడం లాంటి వినూత్న కార్యక్రమాలను ప్రవేశ పెట్టనున్నారు. దీనిలో భాగంగా, బెంగుళూరు కేంద్రంగా పనిచేస్తున్న ఎక్ స్టెప్ -ఫౌండేషన్ ను రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి డా. యోగితా రాణా నేతృత్వంలో ఉన్నతస్థాయి ప్రతినిధి బృందం గురువారం సందర్శించింది. ఈ ప్రతినిధి బృందంలో రాష్ట్ర ఇంటర్మీడియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ కృష్ణ ఆదిత్య, పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ ఈవీ నర్సింహా రెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్లు ఉమా హారతి, గరిమ తదితరులున్నారు. విద్యా రంగంలో డిజిటల్ పద్దతులను ప్రవేశపెట్టడం ద్వారా విద్యార్థులలో విద్యా పరమైన నాణ్యతా ప్రమాణాలను పెంపొందించడంలో ఎక్ స్టెప్- ఫౌండేషన్ అగ్రగామిగా ఉంది. ఎక్ స్టెప్- ఫౌండేషన్ విజనరీ టెక్నోక్రాట్, ఫిలాంత్రపిస్ట్, ఇన్ఫోసిస్ కో-ఫౌండర్ అయినా నందన్ నీలేకని ఈ ఎక్ స్టెప్-ఫౌండేషన్ కు కో-ఫౌండర్ గానూ ఉన్నారు. విద్యా, వైద్యం, వ్యవసాయ రంగాల్లో డిజిటల్ పద్దతులను ప్రవేశపెట్టి మరింత మెరుగైన సేవలను అందించడానికి ఈ ఎక్ స్టెప్- ఫౌండేషన్ ప్రారంభించారు. ఈ ఫౌండేషన్ ఇప్పటికే గుజరాత్, కర్ణాటక, ఒడిస్సా, పంజాబ్, తమిళనాడు రాష్ట్రాలలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతో కలసి పనిచేస్తోంది. గురువారం నాడు, బెంగుళూర్ లో ఎక్ స్టెప్- ఫౌండేషన్ ప్రతినిధులతో కలసి తెలంగాణా విద్యా శాఖ ప్రతినిధి బృందం విద్యారంగంలో చేపట్టాల్సిన పలు ఇన్షియేటివ్ లపై చర్చించింది. ఫౌండషనల్ లిటరసీ, న్యూమెరసీ ప్రాథమిక విద్యా స్థాయిలో ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ ఆధారిత డిజిటల్ పద్దతుల ద్వారా ప్రాథమిక స్థాయిలో రాయడం, చదవడం, సంఖ్యా పరమైన విజ్ఞానాన్ని పెంపొందించుకోవడం. ఉపాధ్యాయులలో వృత్తిపరమైన ప్రమాణాలను పెంపొందించడం , పాఠశాల గదుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్ధవంతంగా ఉపయోగించడానికి ఉపాధ్యాయులకు డిజిటల్ పద్దతులపై పూర్తి స్థాయిలో శిక్షణ అందించడం వంటి విషాయల్లో వీటిని ఉపయోగిస్తారు. ఎక్ స్టెప్ -ఫౌండేషన్ ను సందర్శించిన, రాష్ట్ర విద్యా శాఖ ప్రతినిధి బృందం 2024 లో కేరళను సందర్శించి అక్కడి విద్యా రంగంలో చేపట్టిన ఆధునిక పద్దతులను పరిశీలించింది. కేరళ ప్రభుత్వం కూడా తన రాష్ట్ర విద్యాశాఖలో ఏ.ఐ టూల్స్ లను పూర్తిస్థాయిలో వినియోగించుకొని మెరుగైన విద్యా ప్రమాణాలను సాధించిందని ఈ బృందం పరిశీలనలో గుర్తించింది. ఈ బెస్ట్ ప్రాక్టీసులను కూడా తెలంగాణా విద్యా శాఖలో ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. ఎక్ స్టెప్ - ఫౌండేషన్ భాగస్వామ్యంతో ఈ ఏ.ఐ ఆధారిత విద్యను ప్రవేశ పెట్టడానికి తెలంగాణ సమగ్ర ప్రణాలికను రూపొందిస్తోంది. డిజిటల్ ఇనిషియేటివ్స్, ప్రాథమిక స్థాయిలో అభ్యసన నైపుణ్యాల పెంపు, విద్యార్థులు, ఉపాధ్యాయులకు స్నేహపూర్వక అభ్యసన పద్దతుల్లో సహాయం అందించడం రంగాల్లో ఈ ప్రణాళిక ను రూపొందిస్తున్నారు.

## మహాత్ముడికి గవర్నర్ జిష్ణుదేవ్, సిఎం నివాళి

హైదరాబాద్ :

జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పలువురు ప్రముఖులు నివాళి అర్పించారు. గ్రామస్థాయి నుంచి రాజధాని వరకు బాపూకు నివాళి అర్పించారు. ఈ క్రమంలో హైదరాబాద్ బాపుఘాట్ లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు ,పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి,డీజీపీ జితేందర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, ఉన్నతాధికారులు నివాళులు అర్పించారు. బాపూఘాట్ చేరుకున్న వీరంతా బాపూ విగ్రహం వద్ద పూలు అర్పించి నివాళి అర్పించారు.



# అమెరికాలో ఘోర విమాన ప్రమాదం

**వాషింగ్టన్,జనవరి30(నినాదం):**

అమెరికాలోని వాషింగ్టన్‌లో ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. 64 మందితో వెళ్తున్న ఓ ప్రయాణికుల విమానం.. మరో హెలికాప్టర్ పరస్పరం ఢీకొన్నాయి. ఎయిర్‌పోర్టులో ల్యాండ్ అవుతుండగా ఈ ప్రమాదం జరిగింది. దీంతో ఆ రెండూ పక్కనే ఉన్న పోటోమాక్ నదిలో కూలిపోయాయి. ఘటనాస్థలంలో అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. అమెరికా కాలమానం ప్రకారం బుధవారం రాత్రి 8.30 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది.సమాచారం అందుకున్న అధికారులు వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. గజ ఈతగాళ్లు, డ్రైవర్ల సాయంతో నదిలో గాలిస్తున్నారు. ఇప్పటివరకు 28 మంది మృతదేహాలను వెలికితీసినట్లు తెలుస్తోంది. పీఎస్ఏ ఎయిర్‌లైన్స్ ప్రయాణికుల విమానం కాన్సాస్‌లోని విషిటా నుంచి బయల్దేరింది. వాషింగ్టన్ సమీపంలోని రోనాల్డ్ రీగన్ నేషనల్ ఎయిర్‌పోర్టు రన్‌వేపై దిగేందుకు సిద్ధమవుతుండగా.. రక్షణ శాఖకు చెందిన సికోర్‌స్కీ హెచ్-60 బ్లాక్‌హాక్ హెలికాప్టర్‌ను ఢీకొట్టింది. గగనతలంలో చోటుచేసుకున్న ఈ ప్రమాదంతో భారీ శబ్దం వినిపించింది. అమెరికన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఈ విమానాన్ని.. స్థానికంగా పీఎస్ఏ ఎయిర్‌లైన్స్ నిర్వహిస్తోంది. ఘటన సమయంలో విమానంలో 60 మంది ప్రయాణికులు, నలుగురు సిబ్బంది ఉన్నట్లు అమెరికన్ ఎయిర్‌లైన్స్ వెల్లడిరచింది. ఇక, హెలికాప్టర్‌లో ముగ్గురు సైనికులు ఉన్నారని, వీఐపీలు ఎవరూ లేరని రక్షణ శాఖ అధకారులు తెలిపారు. ప్రమాద సమాచారం అందుకున్న అధికారులు,



రెస్క్యూ సిబ్బంది వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రయాణికుల కోసం నదిలో గాలింపు కొనసాగుతోంది. ఇప్పటివరకు ప్రాణ నష్టానికి సంబంధించిన వివరాలు తెలియరాలేదు. ఘటనపై అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ 'ఎక్స్'లో స్పందించారు. ప్రమాదం నుంచి ప్రయాణికులంతా సురక్షితంగా బయటపడాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. అమెరికన్ ఎయిర్‌లైన్స్ విమానం కాన్సాస్‌లోని విచిటా నుండి బయలుదేరింది. విమానం నదిలో కూలిపోయిన తర్వాత ప్రయాణికుల కోసం శోధిస్తున్నారు. ప్రమాదానికి కారణం అస్పష్టంగా ఉంది. ప్రమాదం కారణంగా రోనాల్డ్ రీగన్ విమానాశ్రయం నుండి విమాన సేవలు నిలిపివేసారు. ఈ ప్రమాదం ఎలా జరిగిందన్న దానిపై స్పష్టమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. అయితే, కేవలం 30 సెకన్లలోనే అంతా జరిగిపోయినట్లు సమాచారం.కాన్సాస్ నుంచి వచ్చిన ప్రయాణికుల

విమానాన్ని ల్యాండిరగ్‌కు కొన్ని నిమిషాల ముందు ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్స్ సంప్రదించారు. రీగన్ ఎయిర్‌పోర్టులో కొత్తగా ఏర్పాటుచేసిన రన్‌వే 33పై ల్యాండ్ చేయగలరా అని అడిగారు. అందుకు పైలట్లు సమ్మతి తెలిపారు. దీంతో కొత్త రన్‌వేపై ప్రయాణికుల విమానం ల్యాండిరగ్‌కు ఏటీసీ క్లియరెన్స్ ఇచ్చింది.

సరిగ్గా అదే సమయానికి ఓ మిలిటరీ హెలికాప్టర్ ఆ మార్గంలోకి వచ్చింది. దీంతో అప్రమత్తమైన ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్.. హెలికాప్టర్‌కు సమాచారమిచ్చారు. 'మీ ముందు విమానం వస్తోంది కన్పిస్తుందా?' అని అడిగారు. కొన్ని క్షణాల్లోనే మరో రేడియో కాల్‌ను పంపించారు. ఆ తర్వాత కేవలం 30 సెకన్లలోపే ఆ రెండూ ఢీకొన్నట్లు శబ్దం వినిపించింది. రన్‌వేకు 2400 అడుగుల దూరంలో ప్రయాణికుల విమానం నుంచి రేడియో ట్రాన్స్‌పాండర్ డేటా ఆగిపోయింది. విమానం సరిగ్గా నది మధ్యలో ఉన్నప్పుడే సిగ్నల్స్ ఆగిపోయాయని తెలిసింది.ప్రమాదం కారణంగా విమానం ముక్కలై నదిలో పడిపోయింది. హెలికాప్టర్ కూడా తలకిందులుగా కూలింది. ఘటన సమయంలో విమానంలో 64 మంది, హెలికాప్టర్‌లో ముగ్గురు సైనికులు ఉన్నారు. ఈ ప్రమాదంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్పందించారు. అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నట్లు తెలిపారు. సహాయక చర్యలు వేగవంతం చేస్తున్నామన్నారు. ఘటన జరిగిన గగనతలం ప్రపంచంలోనే అత్యంత నియంత్రణతో, నిరంతరం పర్యవేక్షణలో ఉండే ప్రాంతం. అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్, క్యాపిటల్‌కు దక్షిణాన కేవలం మూడు మైళ్ల దూరంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.

### విమాన ప్రమాదంలో అందరూ మృతి చెందినట్లే

వాషింగ్టన్ సమీపంలో ప్రయాణికుల విమానం, సైనిక హెలికాప్టర్ ఢీ కొన్న ఘటనలో విమానంలో ఉన్న మొత్తం 64 మంది ప్రాణాలు కోల్పోయి ఉండొచ్చని అక్కడి అగ్నిమాపక శాఖ చీఫ్ వెల్లడిరచారు. ఇప్పటి వరకు 28 మృతదేహాలను నదిలోంచి బయటకి తీసినట్లు తెలిపారు. గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. అయితే, విమానంలో ఉన్న వారెవరూ ప్రాణాలతో బయటపడే అవకాశం లేదని ఆయన స్పష్టం చేశారు. గత 24 ఏళ్లలో అమెరికాలో ఇదే అతిపెద్ద ప్రమాదమన్నారు. విమానం తలకిందులుగా నది అడుగుభాగంలో కూరుకుపోయిందని, అక్కడికి దగ్గర్లోనే హెలికాప్టర్ శకలాలను కూడా గుర్తించామని సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్న జాన్ డొన్నెలీ తెలిపారు.



## ఘన వారసత్వానికి నవ తేజస్సు

**పూర్తి వసతులతో...**

రాబోయే వందేళ్ల అవసరాలకు తగినట్లు నూతన ఆసుపత్రిని నిర్మించాలని ఇటీవల నిర్వహించిన సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా.. అన్నిరకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు, ప్రతి డిపార్ట్‌మెంట్‌కు ప్రత్యేకంగా ఆపరేషన్ థియేటర్లు, ప్రతి థియేటర్‌కు అనుబంధంగా పోస్ట్ ఆపరేటివ్, ఐసీయూ వార్డులు, గ్రౌండ్ ఫ్లోర్‌లో ఒకే చోట అన్ని రకాల డయాగ్నసిస్ సేవలు,అత్యాధునిక టెక్నాలజీతో కూడిన మార్చురీ, స్టేట్ ఆఫ్ ఆర్ట్ ఫెసిలిటీస్ కూడిన ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ యూనిట్లకు రూపకల్పన చేశారు. అలాగే అండర్ గ్రౌండ్ రెండు ఫ్లోర్లలో పార్కింగ్, ఆసుపత్రి సమీపంలో ఫైర్ స్టేషన్, ఆసుపత్రి చుట్టూ విశాలమైన రహదారులు, ఆసుపత్రి ప్రాంగణంలో ఎక్కడికైనా ఫైర్ ఇంజిన్లు, అంబులెన్స్‌లు తిరిగే మార్గాలు, దివ్యాంగులు ఆసుపత్రిలోకి రాకపోకలు సాగించేందుకు వీలుగా ర్యాంప్‌లు, ఆసుపత్రిలోని రోగులకు సహాయకులుగా వచ్చే వారు సేద తీరేందుకు డార్మెటరీలు, క్యాంటీన్, మరుగుదొడ్లు నిర్మించనున్నారు.

## బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్పొరేటర్లు తోసేసుకున్నరు..

కాంగ్రెస్ కార్పొరేటర్లు సీఎన్ రెడ్డి, బాబా ఫసియుద్దీన్.. బీఆర్ఎస్ సభ్యుల నుంచి ప్లకార్డులను లాక్కొని చించేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్పొరేటర్ల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. ఇరు పార్టీల కార్పొరేటర్లు ఒకరినొకరు తోసేసుకున్నారు. సమావేశం మొదలైన ఐదు నిమిషాల్లోనే తీవ్ర గందరగోళం నెలకొనడంతో మార్షల్స్ కౌన్సిల్ మీటింగ్‌లోకి ప్రవేశించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్పొరేటర్లు ఒకరినొకరు తోసుకోవడంతో పాటు దుర్భాషలాడుకున్నారు. మేయర్ పోడియంపై బీఆర్ఎస్ సభ్యులు ప్లకార్డులు విసిరారు. వెంటనే మార్షల్స్ అక్కడకు చేరుకుని బీఆర్ఎస్ కార్పొరేటర్లను అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను రాష్ట్రంలో అమలుకావడం లేదని, గ్రేటర్ హైదరాబాద్‌లో నిధులు ఎక్కడిక్కడ దుర్వినియోగం అవుతున్నాయని బీఆర్ఎస్ కార్పొరేటర్లు ఆరోపిస్తున్నారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగట్లేదని బీఆర్ఎస్ కార్పొరేటర్లు ఫ్లకార్డులు పట్టుకుని కౌన్సిల్ మీటింగ్‌కు వచ్చారు. మేయర్ వద్దకు దూసుకెళ్తున్న క్రమంలో కాంగ్రెస్ కార్పేరేటర్లు సీఎన్ రెడ్డి, బాబా ఫసియుద్దీన్ వారిని అడ్డుకున్నారు. వెంటనే మార్షల్స్ అక్కడకు చేరుకుని బీఆర్ఎస్ కార్పొరేటర్లను అరెస్ట్ చేశారు. మరోవైపు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపై బీఆర్ఎస్ కార్పొరేటర్లు విరుచుకుపడుతున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒకటే అని అందుకే సమావేశం ముందుకు జరగకుండా ఎక్కడికక్కడ అడ్డుకుంటున్నారని కమలం పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు.

## నేటినుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో జరిగిన ఈ భేటీలో కేంద్రమంత్రులు, పలు పార్టీల ఎంపీలు హాజరయ్యారు. ఈసందర్భంగా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే బిల్లుల జాబితాను కేంద్రం అఖిలపక్షానికి అందించింది. ఇందులో వక్ఫ్ సవరణ బిల్లు కూడా ఉంది. బడ్జెట్ సమావేశాల్లోనే వక్ఫ్ సవరణ బిల్లును పార్లమెంట్‌కు తీసుకురానున్నట్లు కేంద్రం తెలిపింది. దీంతోపాటు మొత్తం 16 బిల్లులను సభల్లో ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడిరచింది. ఆ జాబితాను అఖిలపక్షం ముందు ఉంచింది. వక్ఫ్ చట్ట సవరణపై గతంలో కేంద్రం జేపీసీని ఏర్పాటుచేసిన సంగతి తెలిసిందే. వక్ఫ్ చట్టంలో మార్పుల పరిశీలన కోసం ఏర్పాటుచేసిన పార్లమెంటరీ సంయుక్త కమిటీ ఇటీవల సవరణ బిల్లును ఆమోదించిన సంగతి తెలిసిందే. విపక్ష ఎంపీలు సహా ఇతరులు మొత్తంగా 44 మార్పులు సూచించగా.. 14 సవరణలను కమిటీ ఆమోదించింది. దానికి సంబంధించిన తుది నివేదికను సిద్ధం చేసి.. తాజాగా లోక్‌సభ స్పీకర్‌కు అందించింది. వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని తీసుకురావడమే ఈ బిల్లు ముఖ్య ఉద్దేశమని కేంద్రం చెబుతోంది.

### సవరణలపై విపక్షాల అసమ్మతి..

ముస్లింలకు రాజ్యాంగపరంగా ఉన్న హక్కులపై దాడికే ఈ బిల్లును తెచ్చారని, వక్ఫ్‌బోర్డుల పనితీరులో జోక్యం చేసుకోవడమే ప్రభుత్వం అసలు ఉద్దేశమని విపక్ష సభ్యులు ఆరోపించాయి. కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి బీజేపీ నుంచి జేపీ నడ్డా, కిరణ్ రిజిజు, అర్జున్ రామ్ మేఘ్వాల్ తదితరులు హాజరయ్యారు. కాంగ్రెస్ నుంచి ఎంపీ జైరామ్ రమేశ్, గౌరవ్ గగోయ్ సహా ప్రతిపక్ష ఇండియా కూటమిలోని పార్టీలకు చెందిన పలువురు ఎంపీలు హాజరయ్యారు. సభ సజావుగా సాగడంతో పాటు ముఖ్యమైన అంశాలపై భేటీలో చర్చించారు. పార్లమెంట్ సమావేశాలు రెండు విడుతల్లో జరుగనున్న విషయం తెలిసిందే. తొలి విడత సమావేశాలు 31 నుంచి మొదలై.. ఫిబ్రవరి 13 వరకు కొనసాగుతాయి. ఇక రెండో విడుత సమావేశాలు మార్చి 10న మొదలై.. ఏప్రిల్ 4 వరకు కొనసాగుతాయి. తొలిరోజు శుక్రవారం పార్లమెంట్ ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. రాష్ట్రపతి ప్రసంగం అయిన అరగంట తర్వాత.. రాజ్యసభ కార్యకలాపాలు మొదలవుతాయి.

## హిమాచల్‌తో విద్యుత్ ఒప్పందాలు

హిమాచల్ సీఎం సుఖ్విందర్‌సింగ్ సఖుతో గురువారం దిల్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమావేశమయ్యారు. ఈ భేటీలో ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. 400 మెగావాట్ల సెలీ హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు ప్రాంతాలను పరిశీలించారు. వాటికి సంబంధించిన ముసాయిదాను పంపించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హిమాచల్ ప్రదేశ్ సీఎంకు విజ్ఞప్తి చేశారు. ఈ ఒప్పందంపై తెలంగాణ ప్రభుత్వం తగిన పరిశీలన చేసి త్వరితగతిన ఎంవోయూపై సంతకం చేసే విధంగా చర్యలు చేపడుతుందని భట్టి విక్రమార్క తెలిపారు.

## పెళ్లి పేరుతో యువతిపై నాలుగేళ్లుగా అత్యాచారం

కాంగ్రెస్ ఎంపి రాకేశ్ రాథోడ్ అరెస్ట్

లక్నో : కాంగ్రెస్ ఎంపీ రాకేశ్ రాథోడ్‌ను యూపీ పోలీసులు అరెస్టు చేశారు. సీతాపుర్ ఎంపీగా ఉన్న ఆయనపై అత్యాచార ఆరోపణలపై కేసు నమోదు కావడంతో అదుపులోకి తీసుకున్నారు. సీతాపుర్‌లోని తన నివాసంలో మీడియాతో మాట్లాడుతుండగానే ఆయన్ను అరెస్టు చేసినట్లు సమాచారం. భారీ పోలీసు భద్రత నడుమ ఆయన్ను కోర్టుకు తీసుకెళ్లారు. తనను పెళ్లి చేసుకుంటానని నమ్మించి నాలుగేళ్లుగా తనపై అత్యాచారానికి పాల్పడినట్లు ఆరోపిస్తూ ఓ మహిళ జనవరి 17న పోలీసులకు ఫిర్యాదు చేశారు. తనతో మాట్లాడిన కాల్ రికార్డింగ్స్‌ను సైతం పోలీసులకు సమర్పించారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో బుధవారం ఉదయమే ఎంపీ రాథోడ్ అలహాబాద్ హైకోర్టు లఖ్‌నవూ బెంచ్‌లో ముందస్తు బెయిల్ పిటిషన్ వేయగా.. న్యాయస్థానం తిరస్కరించింది. రెండు వారాల్లోగా సెషన్స్ కోర్టులో లొంగిపోవాలని సూచించినట్లు సమాచారం. అంతకముందు ఇదే కేసులో ఎంపీ, ఎమ్మెల్యే కోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ వేసినా తిరస్కరణకు గురైంది. ఈ నేపథ్యంలో గురువారం ఆయన నివాసం వద్దకు భారీ బందోబస్తుతో వెళ్లిన పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బుధవారం రాకేశ్ అలహాబాద్ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ వేయగా బెయిల్ ఇచ్చేందుకు కోర్టు నిరాకరించింది. పోలీసుల ముందు లొంగిపోవాలని ఆదేశించింది.

# గాంధీ ఆశయాలను నిర్వీర్యం చేస్తున్న రేవంత్ సర్కార్

- మళ్లీ ఆత్మహత్యల తెలంగాణాగా మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వం
- అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల కోసమే పని చేస్తా
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని జనవరి 30( నినాదం న్యూస్):**
గాంధీ ఆశయాలను రేవంత్ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపులో బాగంగా మోసపూరిత మాటలతో పాలన చేస్తున్న రేవంత్ సర్కార్‌కు కళ్లు తెరిపించాలని కోరుతూ గురువారం మంథని పట్టణంలోని మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి, వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడే మహాత్మాగాంధీ స్థాపించిన కాంగ్రెస్ పార్టీ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఉండవద్దని చెప్పారని, కాంగ్రెస్ పార్టీ భవిష్యత్‌కార్యాచరణ గాంధీకి ముందే తెలుసని అన్నారు. గాంధీ పేరు చెప్పుకుంటూ ఆయన ఆశయాలను నిర్వీర్యం చేస్తున్నారని, మానీఫెస్టో కమిటి చైర్మన్‌గా ప్రజలను నమ్మించి 420 హమీలకు రూపకల్పన చేసిన మంథని ఎమ్మెల్యే గడ్డ మీదనుంచే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి కళ్లు తెరిపించాలని గాంధీని వేడుకుంటున్నానని అన్నారు. పథ కాల పేర్లకు మాత్రం కొదవలేదు కానీ ఆచరణలో మాత్రం శూన్యమని ఆయన ఎద్దేవా చేశారు. ఉన్నత చదువులు చదువుకున్నా మీ కష్టాలు సోనియమ్మకు చెప్పి తీర్చుతానని, మానీఫెస్టోను తానే తయారు చేస్తున్నానని గొప్పలు చెప్పిన మంథని ఎమ్మెల్యే మానీఫెస్టోలో పొందుపర్చిన 420పథకాలపై సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. పదేళ్ల పాటు ఆత్మహత్యలు లేని తెలంగాణాగా తీర్చిదిద్దుకుంటే మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆత్మహత్యల తెలంగాణాగా మార్చా రని, 420హమీల పుణ్యాన 410మంది రైతులు, వంద మంది ఆటో డ్రైవర్లు 35మంది చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకోగా 55మంది గురు కుల విద్యార్థులు ప్రభుత్వ నిర్లక్ష్య పాలనలో ప్రాణాలు కోల్పోయారని ఆయన వాపో యారు. ఆనాడు బీఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్ నాయకత్వంలో ఆరులక్షలకు పైగా రేషన్‌కార్డులు ఇచ్చాయని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియను చేశామన్నారు. అలాగే ఈనాడు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో పెట్టిన పథ కంలో లబ్దిదారు కనీసం 20రోజులు ఉపాధి హామీ పనికి వెళ్లాలని నిబంధనలు పెట్టి గ్రామానికి 20నుంచి 30మందిని మాత్రమే ఎంపిక చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఓట్ల కోసం నోట్ల కట్టలతో వచ్చే మంథని ఎమ్మెల్యే నీతిని సమాజం, ప్రజలు గమనించాలని, మానీఫెస్టో కమిటి చైర్మన్‌గా అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని అన్నారు. తాము అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల కోసమే పోరాటం చేస్తామని, ఎన్ని కుట్రలు, కేసులు పెట్టినా తాము వెనుకడుగు వేసేప్రసక్తి లేదని స్పష్టం చేశారు.

# సీఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

## కలెక్టర్ సి.నారాయణరెడ్డి



**రంగారెడ్డి బ్యూరో, జనవరి 30 (నినాదం) :**
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొగలిగిద్ద పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అక్కడ్డీబందీగా చేయాలాని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశించారు. షాద్ నగర్ నియోజకవర్గం లోని ఫరుక్ నగర్ మండలం, మొగలిగిద్ద గ్రామంలో ఈనెల 31న శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనకు సంబంధించిన సభ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, స్థానిక శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ తో కలిసి సభా ప్రాంగణం, తదితర వేదిక ఏర్పాట్లను గురువారం పర్యవేక్షించారు. ఈ నెల 31న శుక్రవారం మొగలిగిద్ద ప్రభుత్వ పాఠశాల 150వ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్య అతిధిగా విచ్చేస్తున్న సందర్భంగా ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల కోసం ప్రతి అధికారికి కేటాయించిన విధులను పొరపాట్లకు జరగకుండా నిర్వర్తించాలన్నారు. సభకు వచ్చే పూర్వ విద్యార్థులు, ప్రజలు, నాయకులు తదితరులకు సౌకర్యాల విషయంలో కూడా పొరపాట్లు జరుగకుండా చూడాలని అధికారులకు తెలియజేశారు. సభకు వచ్చే పౌరులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా కార్యక్రమం విజయవంతం చేసే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. వాహనాల పార్కింగ్, సభా వేదిక, పాఠశాలలో ముఖ్యమంత్రి సందర్శన తదితర ఏర్పట్లపై ప్రత్యేకంగా పరిశీలించారు.

# గిరిజన గ్రామాల్లో మెరుగైన వైద్య సేవలకు కృషి

## జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ములుగు ప్రతినిధి, (నినాదం):**
దట్టమైన అటవీ ప్రాంతాల్లోని గిరిజన గ్రామాలలో నెలకొన్న సమస్యలను దశల వారీగా పూర్తి చేస్తామని, మెరుగైన వైద్య సేవలు అందించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. గురువారం జిల్లాలోని ఐలాపూర్, కొండాయి, మల్యాల, దొడ్ల గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించి ఆయా గ్రామాల్లోని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొండాయి గ్రామంలో సమ్మక్క సారక్క వనదేవతలను కలెక్టర్ దర్శించుకున్నారు. అమ్మవార్ల పూజారి కాక వెంకటేశ్వర్లు గిరిజన సాంప్రదాయ ప్రకారం పూజలు నిర్వహించారు. ఆయా గ్రామాలలో కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన గ్రామాల ప్రజలకు సత్వర వైద్య సేవలు అందించడానికి వైద్య శిబిరాలు నిర్వహించడమే కాకుండా ప్రత్యేక అంబులెన్స్ 24 గంటలు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. సత్వర వైద్య సేవలను అందించడానికి స్థానికంగా ఉండే వారితో విధులను నిర్వహిస్తామని, గ్రామాలలో చిన్న చిన్న సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, అన్ని సమస్యలు ఒకేసారి పరిష్కరించడానికి సాధ్యపడదని అన్నారు. ఏజెన్సీ గ్రామాలలో రోడ్ల సమస్యను పరిష్కరించడానికి కొన్ని సమస్యలు ఉన్నా రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేస్తామని, ఈ నెల 12 నుండి కొండాయి గ్రామంలో జరిగే మినీ మేడారం జాతర సందర్భంగా ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేస్తామని వివరించారు. గ్రామాలలోని సమస్యలను ప్రజలు సమిష్టిగా పట్టించుకుని ఆయా సమస్యల పరిష్కారం కోసం కలసికట్టుగా ఉండాలని సూచించారు. అటవీ ప్రాంతాల్లోని గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తనకు తెలుసునని, ఆయా సమస్యలను పరిష్కరించడం కోసమే గ్రామాలలో పర్యటించడం జరుగుతుందని వివరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులను మధ్యాహ్నం భోజనం అందించడంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పిల్లలకు పౌష్టికాహారం అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి వారి తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని విద్యార్థులకు సూచించారు.అనంతరం గవర్నర్ దత్తత తీసుకున్న కొండపర్తిని సందర్శించారు. సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ వీరభద్రం, ఆయా శాఖల సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కుష్టు రహిత జిల్లాగా తీర్చిదిద్దుకోవాలి

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. గోపాలరావు

**ములుగు ప్రతినిధి, (నినాదం):**
కుష్టు వ్యాధిపై అవగాహన పెంచుకుని ములుగు జిల్లాను కుష్టు రహిత జిల్లాగా తీర్చిదిద్దుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గోపాలరావు అన్నారు. స్పర్శ్ లెప్రసీ కార్యక్రమంలో బాగంగా గురువారం జిల్లా ప్రధాన ఆస్పత్రి వద్ద జెండా అవగాహన ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లడుతూ గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. కుష్టు వ్యాధిగ్రస్తులకు మహాత్మాగాంధీ చేసిన సేవలకు గుర్తుగా ఆయన వర్ధంతి జనవరి 30న కుష్టు వ్యాధి నివారణ దినంగా పాటిస్తున్నామని చెప్పారు. కుష్టి వ్యాధి వంశపార్యం పరంగా వచ్చే వ్యాధి కాదని గత జన్మలో చేసిన పాపం వల్ల వ్యాధి సోకదని తెలిపారు. కుష్టు వ్యాధి మైకో బ్యాక్టీరియా లెప్రే అనే క్రిమి వల్ల వస్తుందని, ఇది దీర్ఘకాలికమైన వ్యాది అని, దీనిని మల్టీ డ్రగ్ తెరపి ద్వారా పూర్తిగా నయం చేయవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా లెప్రొసీ నియంత్రణాధికారి డాక్టర్. చంద్రకాంత్, డెమో సంపత్ , డిపిఏంఒ సాంబయ్య, సంజీవరావు, పర్యవేక్షకులు దేవేందర్, నిర్మలా మేరీ, దెవమ్మ, కమల, పుష్పకుమారీ , రాయినిగూడెం ఆరోగ్యకేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి...**
ఆస్పత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ గోపాల్‌రావు అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్, సూపర్వైజర్స్, ఆరోగ్య కార్యకర్తలతో జిల్లా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను సాధించని ఆరోగ్య సిబ్బందిపై కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. ఏ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అబార్షన్లు ఎక్కువ సంఖ్యలో నమోదు అయితే వాటిపై సమీక్షించి ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. జాతీయ క్షయ నివారణ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఏసిఎఫ్ క్యాంపులో ప్రణాళికలను తయారు చేసుకొని ప్రతి ఆశ పది తెమడ పరీక్షలను క్యాంపుకు తీసుకొని రావాలని, టీబి వ్యాధి గ్రస్తులను గుర్తించి చికిత్సను అందించాలని, సిబ్బంది ఎవరైతే నిర్లక్ష్య వైఖరి కొనసాగిస్తే వారికి శాఖా పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే జాతీయ మాత సంరక్షణ పోషకాహార ప్రోగ్రాంలో గర్భిణీ స్త్రీల నమోదును పెంచాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రసవాల సంఖ్యను పెంచాలని సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. విపిన్ కుమార్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ శ్రీకాంత్ డాక్టర్ చంద్రకాంత్, డాక్టర్ రణధీర్, డెమో సంపత్, ఏఎంఒ దుర్గారావు, ఎన్‌సిడి కోఆర్డినేటర్ వెంకట్ రెడ్డి, మాత సంరక్షణ న్యూట్రిషన్ మానిటరింగ్ సూపర్వైజర్ సురేష్ బాబు, ఎస్ఓ స్వరూప రాణితో పాటు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశం మందిరం లో మహాత్మా గాంధీకి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, కార్యాలయ అధికారులు, సిబ్బంది రెండు నిముషాల పాటు మౌనం పాటించారు. **- మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి30,(నినాదం న్యూస్)**

# నేర రహిత సమాజమే పోలీస్ ధ్యేయం

**- సమర్థవంతమైన పోలీసు వ్యవస్థలో దేశంలోని టాప్ పది రాష్ట్రాల్లో తెలంగాణ ప్రథమ స్థానంలో ఉండడం గర్వకారణం : తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్**

**- నేర శాతం తగ్గింపుకు అన్ని విభాగాల పోలీసులు సమన్వయంతో కృషి చేయాలి : రాచకొండ పోలీస్ కమిషనర్ సుదీర్ బాబు**

**మేడ్చల్ ప్రతినిధి, జనవరి29,(నినాదం న్యూస్):**
రాచకొండ కమిషనరేట్ పరిధిలోని అన్ని జోన్ల డీసీపీలు, అదనపు డీసీపీలుఎసిపి స్థాయి అధికారులతో నేరేడ్ మెట్ లోని కమీషనర్ కార్యాలయంలో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారుల నుండి సంబంధిత జోన్లు, అడ్మిన్, ట్రాఫిక్, క్రైమ్, ఉమెన్ సేఫ్టీ, సైబర్ క్రైమ్, ఎస్ఓటి, రిజర్వు పోలీస్ వంటి విభాగాల వారీగా నేర నియంత్రణ, కేసుల విచారణ తీరు, శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న ప్రత్యేక చర్యల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో వారికి ఎదురవుతున్న సమస్యలను కూలంకషంగా తెలుసుకుని వాటి పరిష్కారానికి పలు విలువైన సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ ఉన్నతాధికారులు క్రమం తప్పకుండా తమ పరిధిలో ఉన్న స్టేషన్లను ప్రత్యక్షంగా సందర్శించి, వారి పనితీరు సమీక్షించాలని , తమ స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకుని వాటి ప్రకారం నేర నియంత్రణకు కృషి చేయాలని సూచించారు. సమర్థవంతమైన పోలీసు వ్యవస్థలో దేశంలోని టాప్ పది రాష్ట్రాల్లో తెలంగాణ ప్రథమ స్థానంలో ఉండడం గర్వకారణం అని, ఇతర రాష్ట్రాల కంటే తెలంగాణలో శాంతి భద్రతల వ్యవస్థ పటిష్టంగా ఉందని పేర్కొన్నారు. ఇక్కడున్న ఇరవై నాలుగు గంటల పెట్రోలింగ్ గస్తీ వంటి ఏర్పాట్ల ద్వారా నెలకొన్న ప్రశాంత వాతావరణం వల్లనే మన రాష్ట్ర అభివృద్ధికి ఉపయోగపడే పెట్టుబడులు కూడా అధికంగా వస్తున్నాయని, తలసరి ఆదాయంలో కూడా మన రాష్ట్రం ముందజలో ఉందని పేర్కొన్నారు. ఇకనుండి రోజువారీ పెట్రోలింగ్ ను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని, వీలైనంత తక్కువ సమయంలో బాధితుల వద్దకు చేరుకోవాలని సూచించారు. నేరస్తులను పట్టుకోవటంలో, నేరపరిశోధనలో, సాంకేతిక ఆధారాలను మరియు సీసీటీవీ కెమెరాలను ఉపయోగించుకోవాలని అధికారులకు సూచించారు. అంతర్రాష్ట్ర దొంగల ముఠాలను వెంటాడి పట్టుకోవాలని, పాత నేరస్తుల కదలికల మీద నిఘా వేసి ఉంచాలని, వారు మళ్ళీ నేరాలకు పాల్పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలీసులు తమ విధి నిర్వహణలో పారదర్శకంగా, నిజాయితీగా, జవాబుదారీతనంతో ఉండాలని పేర్కొన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకోవటానికి ప్రజలతో మమేకమై పని చేయాలని, విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, ఫుట్ పెట్రోలింగ్ ను మరింత ముమ్మరంగా చేయాలని సూచించారు. నూతన నేర న్యాయ చట్టాల గురించి అధికారులు, సిబ్బంది సంపూర్ణ పరిజ్ఞానం కలిగి ఉండాలని, చట్టపరిధిలోనే పని చేయాలని, దర్యాప్తు నిబంధనలకు అనుగుణంగా నేర పరిశోధన జరగాలని, గరిష్ట శిక్షా రేటు సాధించేలా కృషి చేయాలని సూచించారు. మహిళా సంరక్షణ కోసం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, షీ టీమ్స్ బృందాలను మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు. డ్రగ్స్ సరఫరా వినియోగం మీద ఉక్కుపాదం మోపాలని, యువత మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ప్రజలలో సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించేలా పలు కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో ట్రాఫిక్ విభాగం యొక్క ప్రాధాన్యతను వివరిస్తూ పట్టణాలు, నగరాల్లో సామాన్య ప్రజలకు ఎక్కువగా కనిపించేది, అందుబాటులో ఉంటూ తక్షణమే స్పందించే అవకాశం ఉండేది ట్రాఫిక్ పోలీసులకే అని తెలిపారు. ఎండా వానలలో, చలిలో సైతం రోడ్ల మీద విధులు నిర్వర్తించే ట్రాఫిక్ పోలీసుల వల్లే నగరాల్లో ఎన్నో నేరాలు, రోడ్డు ప్రమాదాలు అదుపులో ఉన్నాయని డీజీపీ గారు అభినందించారు. అన్ని విభాగాల పోలీసులు సమన్వయంతో పని చేయాలని, సమర్థవంతంగా పని చేసే అధికారులు, సిబ్బందికి రాష్ట్రస్థాయి పతకాలు, ప్రోత్సాహకాలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీపీ సుధీర్ బాబు ఐపీఎస్, డిసిపి మల్కాజిగిరి పద్మజ, దయాదాద్రి, రాజేష్ చంద్ర, డిసిపి ఎల్బీనగర్ ప్రవీణ్ కుమార్ , డిసిపి క్రైమ్ అరవింద్ బాబు, డిసిపి మహేశ్వరం సునీత రెడ్డి, డిసిపి ఎస్ఓటి 1 రమణారెడ్డి, డిసిపి ఎస్ఓటి 2 మురలీధర్, డీసీపీలు ట్రాఫిక్ మల్లా రెడ్డి, శ్రీనివాస్, డిసిపి అడ్మిన్ ఇందిర, డీసీపీ సైబర్ క్రైమ్ నాగలక్ష్మి , డిసిపి ఉమెన్ సేఫ్టీ ఉషా విశ్వనాథ్, హెడ్ క్వార్టర్ డిసిపి శ్యాంసుందర్, పలువురు అదనపు డీసీపీలు, ఏసిపిలు ఇతర అధికారులు పాల్గొన్నారు.




**केनरा बैंक Canara Bank / సిండికేట్ Syndicate**
కెనరా బ్యాంక్, ఎఆర్ఎం బ్రాంచ్, గ్రౌండ్ ఫ్లోర్, సర్కిల్ ఆఫీస్ బిల్డింగ్, రైల్ నిలయం ప్రక్కన, సికింద్రాబాద్- 500026.
PH: 040-27725260, 27725259, E-Mail: cb2752@canarabank.com
Ref: 7700-BR/2752/SRIVAY/RN/2024-25/RSN Date: 16.01.2025

దిగువ వారికి, రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులు: 1) మెస్సర్స్ శ్రీవే ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, 101/ఎ, 3వ అంతస్తు, అక్షర బుక్స్ ఎదురుగా, జర్నలిస్ట్ కాలనీ, హైదరాబాద్-500033. 2) మెస్సర్స్ శ్రీవే ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఫ్లాట్ నెం: 102, భాను వ్యాలీ వ్యూ అపార్ట్‌మెంట్స్, ప్లాట్ నెం 68, నందగిరి హిల్స్, రియర్ రోడ్, హుడా ఎన్‌క్లేవ్, జూబ్లీ హిల్స్, హైదరాబాద్-500033. 3) శ్రీ మండవ వెంకట రఘునాథ్ (మేనేజింగ్ డైరెక్టర్ మరియు హామీదారు) ఇం.నెం.8-3-231/డబ్ల్యు/42, లక్ష్మి హోమ్స్, ఆర్.నెం. 2, జూబ్లీ హిల్స్, హైదరాబాద్-500033. 4) శ్రీమతి వెంపరాల లోహిత (డైరెక్టర్ & హామీదారు), నం: 14, గ్రౌండ్ ఫ్లోర్, 5వ కోర్స్, బాలాజీ లౌట్, బెంగళూరు-560093. 5) శ్రీ ఆర్ శ్రీకాంత్ రెడ్డి (హామీదారు), ఫ్లాట్ నెం 301, సాయి డ్రీమ్ క్యాజిల్, నిజాంపేట రోడ్, శ్రీ హోలిస్టిక్ హాస్పిటల్, కెపిహెచ్‌బి దగ్గర, హైదరాబాద్-500085. 6) శ్రీమతి మండవ లక్ష్మీ నాయకమ్మ (హామీదారు), డి.నెం.8-294, వికెవి బజార్, హర్షిణి డిగ్రీ కళాశాల దగ్గర, ఒంగోలు, ఆంధ్రప్రదేశ్-523001.

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట 'చట్టముగా" రెఫర్ చేయబడును) లోని సెక్షన్ 13(8) క్రింద విడిపించుకొను హక్కు వినియోగించుట కొరకు నోటీస్.

ఈ చట్టం కింద నియమించబడిన కెనరా బ్యాంక్, ఎఆర్ఎం బ్రాంచ్, హైదరాబాద్, తెలంగాణ (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటర్"గా రెఫర్ చేయబడును) యొక్క అధీకృత అధికారి అయిన క్రింది సంతకందారు SARFAESI రూల్స్‌లోని రూల్ 8(6)తో చదవబడు చట్టంలోని సెక్షన్ 13(8) కింద మీ అందరికీ ఈ నోటీసును జారీ చేస్తున్నారు:

సెక్యూర్డ్ క్రెడిటార్ 09.09.2024న చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసులను జారీ చేసి, మెస్సర్స్ శ్రీవే ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రతినిధిగా ప్రమోటర్లు మరియు డైరెక్టర్లు: 1. శ్రీ మండవ వెంకట రఘునాథ్, 2. శ్రీమతి వెంపర్ల లోహిత (ఇకపై "రుణగ్రహీత" అని పిలవబడును), తనఖాదారు మరియు హామీదారులు, 3. శ్రీమతి మండవ లక్ష్మీ నాయకమ్మ, 4. శ్రీ ఆర్ శ్రీకాంత్ రెడ్డి (ఇకపై "హామీదారు" అని పిలవబడును) తనఖాదారు మరియు హామీదారులు రూ.18,62,46,000 (రూపాయలు పద్దెనిమిది కోట్ల అరవై రెండు లక్షలు నలభై ఆరు వేలు మాత్రమే) (31.08.2024 నాటికి ఒప్పంద బకాయిల ప్రకారం - బ్యాంకు రికార్డుల ప్రకారం ఒప్పంద బకాయిలను గౌరవనీయులైన డిఆర్‌టి-హైదరాబాద్ సమక్షములో పెండింగ్‌లో ఉన్న ఓఎ విషయం కారణంగా డిమాండ్ నోటీసులో పరిగణించారు) మరియు దానిపై తదుపరి వడ్డీని సదరు నోటీసులు అందిన తేదీ నుండి 60 రోజుల్లోపు చెల్లించాలని మీ అందరికి తెలియజేయడమైనది.

పైన పేర్కొన్న డిమాండ్ నోటీసులలో పేర్కొన్న మొత్తాన్ని రుణగ్రహీతలు/సంస్థ, తనఖాదారులు మరియు హామీదారు (పైన పేర్కొన్న పేర్లు) తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, చట్టంలోని సెక్షన్ 13(4) కింద అధీకృత అధికారి 03.01.2025 తేది గల స్వాధీనత నోటీస్‌లో పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తిని లాంఛనప్రాయముగా స్వాధీనము చేసుకోవడమైనది. తదుపరిగా సదరు లాంఛనప్రాయ స్వాధీనత నోటీసు 08.01.2025 (ప్రచురణ తేదీ)న మన తెలంగాణ (తెలుగు), ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీష్), ఉదయకళ (కన్నడ) వార్తాపత్రికలలో సక్రమంగా ప్రచురించబడినది.

SARFAESI చట్టం, 2002 మరియు SARFAESI రూల్స్‌లోని రూల్ 8(6) నిబంధనలకు అనుగుణంగా, మీ అందరికీ ఈ నోటీసు అందిన 30 రోజులలోపు సెక్యూర్డ్ క్రెడిటార్ ఆధీనంలో ఉన్న సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి పొందేందుకు మరియు తిరిగి పొందేందుకు చివరి మరియు ఆఖరి అవకాశం ఇవ్వబడినది. దరఖాస్తు తేదీ నాటికి రూ.13,68,81,282.19 (రూపాయలు పదమూడు కోట్ల అరవై ఎనిమిది లక్షల ఎనభై ఒక వేల రెండు వందల ఎనభై రెండు మరియు పైసలు పంతొమ్మిది మాత్రమే) మరియు దరఖాస్తు తేదీ నుండి విడిపించుకునేంత వరకు సాలుకు 11.55% వంతున భవిష్య వడ్డీతో (క్లెయిమ్ చేయబడిన మొత్తం ఓఎ 121/2023లో తేది 03.12.2024న జారీ చేయబడిన ఓఎ డిక్రీ ఉత్తర్వుల ప్రకారం ఉంటుంది) చెల్లించవల్సిందిగా కోరబడుతున్నారు, విఫలమైనచో సెక్యూర్డ్ ఆస్తులను విక్రయించుటకు దిగువ తెలిపిన విధానాలలో ఏదైనా ఒక విధానాన్ని అమలు చేస్తూ చట్టం క్రింద అమ్మకపు నోటీసు వార్తా ప్రతికలలో ప్రచురించబడును.
1) సంబంధిత సెక్యూర్డ్ ఆస్తులతో వ్యవహరించు వ్యక్తుల నుండి కొటేషన్లు కోరుట ద్వారా లేదా ఆసక్తిగల వారి నుండి ఆస్తులను కొనుగోలు చేయుట ద్వారా లేదా
2) ప్రజానీకమునుండి టెండర్లు కోరుట ద్వారా లేదా
3) ఇ-వేలము విధానము ద్వారా బహిరంగ వేలము నిర్వహించుట ద్వారా లేదా
4) ప్రైవేట్ ఒప్పందం ద్వారా.

చట్టములోని సెక్షన్ 13(8) ప్రకారం దినపత్రికలలో అమ్మకపు నోటీసు ప్రచురణకు పూర్వమే ఏ సమయములోనైనా మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనగలరు. విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం మీ ఆస్తిని విడిపించుకొను హక్కులను నిలిపివేయబడును.
సదరు చట్టము క్రింద లేదా ఏదైనా ఇతర అమలులో గల చట్టం క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్‌కు లభించు ఇతర హక్కులతో జారీ చేయుటయే తప్ప మరే దురుద్దేశ్యము లేదని పరిగణించగలరు.
తేదీ: 16-01-2025, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



**HDB FINANCIAL SERVICES**
**హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్- 380009. బ్రాంచ్: శ్రీ బాలాజీ పిఎస్ఆర్ టవర్స్, 1వ అంతస్తు, ఇం.నెం. 1-8-616,1, ప్రకాష్ నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016.

**డిమాండ్ నోటీసు**
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(13)తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద నోటీసు

దిగువ తెలిపిన రుణగ్రహీత/తనఖాదారు అయిన మీకు తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మీ పై కంపెనీ వారు ప్రొసీడింగ్స్ చేపట్టినారు. మరియు తిరుగు రశీదుతో కూడిన రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా చట్టములోని సెక్షన్ 13(2) క్రింద మీకు నోటీసు పంపగా రుణగ్రహీత/లకు అందజేయబడకుండా తిరిగివచ్చినవి. అందువలన మీరు నోటీసును తీసుకుని ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా సదరు ఖాతా పై తెలిపిన రావల్సిన రుణబకాయి మొత్తమును మరియు లెక్కించిన వడ్డీతో తిరిగి చెల్లించమని కోరడమైనది. విఫలమైనచో బకాయిలు మరియు వడ్డీ & వ్యయాలతో విడిపించుకొనుటకు దిగువ తెలిపిన సెక్యూరిటీని అమలు చేయటం ద్వారా చట్టములోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (4) క్రింద హక్కును వినియోగించుకొనుట ద్వారా కంపెనీ మీ పై ముందుకుసాగును. కంపెనీకి లభించు ఏదేని ఇతర పరిష్కారానికి ఎటువంటి ప్రతికూలాభిప్రాయం లేకుండా మీకు ఈ నోటీసు అందజేయడమైనదని తెలియజేయాల్సిన అవసరం లేదు.

| క్ర. సం. | రుణగ్రహీత/ సహా-రుణగ్రహీత/ హామీదారు/ తనఖాదారు పేరు | రుణ ఖాతా నెం. | ఎన్‌పిఎ తేది & డిమాండ్ నోటీసు తేది | తేది నాటికి రావల్సిన బకాయి మొత్తం రూ.లలో |
|---|---|---|---|---|
| 1 | 1) రమేష్ ట్రాన్స్‌పోర్ట్, ఇం.నెం.8-3-250/బి/ఎ, యూసఫ్‌గూడ, హైదరాబాద్- 500045, తెలంగాణ, 2) కామునికంతల రమేష్ యాదవ్, ఇం.నెం.8-3-250/బి/ఎ, యూసఫ్‌గూడ, హైదరాబాద్- 500045, తెలంగాణ, 3) కామునికంతల సువర్ణ, ఇం.నెం.8-3-250/బి/ఎ, యూసఫ్‌గూడ, హైదరాబాద్- 500045, తెలంగాణ. | రుణ ఖాతా నెం. 3846103 | ఎన్‌పిఎ తేది: 03.12.2024 డిమాండ్ నోటీసు తేది: 17.01.2025 | తేది : 16.01.2025 నాటికి రూ. 20,69,033.11 మరియు ఒప్పంద రేటు ప్రకారం రుణం తీరే వరకు తదుపరి వడ్డీ, అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు వగైరా |

సెక్యూరిటీల షెడ్యూల్-1: హైదరాబాద్-500045, యూసఫ్‌గూడ వద్ద 187.54 చ.గ.లు లేదా 157.53 చ.మీ.ల విస్తీర్ణంలో ఇం.నెం.8-3-250/బితో గల గృహము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: వీర రాజేందర్ ఆస్తి, దక్షిణం: షేక్ మధర్ గృహము, తూర్పు: స్వామి కాలాల్ ఆసి, పడమర: లేన్.
తేది: 31.01.2025, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్



**UNITY Small Finance Bank**
**Unity Small Finance Bank Limited**
కార్పొరేట్ కార్యాలయము : సెంట్రమ్ హౌస్, విద్యానగరి మార్గ్, కలీనా, శాంతక్రజ్ (ఈ), ముంబయి - 400098

**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తుల కొరకు) రూల్ 8(1) చూడుము**
ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు దిగువ తెలిపిన తేదీన జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదార్లను నోటీసులో తెలిపిన బకాయి మొత్తము నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.
కానీ దిగువ తెలిపిన రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/హామీదారులు సదరు మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు క్రింద తెలిపిన ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని. రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతలు/ హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతలను/సహ-రుణగ్రహీతలను మరియు హామీదారులను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ వారికి చెందవలసిన బకాయి మొత్తం మరియు దానిపై తదుపరి వడ్డీ క్రింద వర్తించును.
సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)లోని నిబంధనల క్రింద మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరని రుణగ్రహీతలను/సహ-రుణగ్రహీతలను మరియు హామీదారులను కోరడమైనది.

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/ హామీదారులు/ పేరు & రుణ ఖాతా నెం. | డిమాండ్ నోటీస్ తేది మరియు రావాల్సిన బకాయి మొత్తం |
|---|---|
| 1. నిహారిక ఇన్ఫోటెక్, 2. శేషు రావు గంగాజి, 3. ముకేష్ గంగాజి, 4. జ్యోతి ముకేష్ గంగాజి, రుణఖాతా నెం.: CFSLHYDLOAN000005000168 స్వాధీనతా రకం : లాంఛనప్రాయ స్వాధీనతా తేది: 27.01.2025 | డిమాండ్ నోటీసు తేది.11.11.2024, తేది.06.11.2024 నాటికి రూ.13,36,963.04/- (రూపాయలు పదమూడు లక్షల ముప్పై ఆరు వేల తొమ్మిది వందల అరవై మూడు మరియు పైసలు నాలుగు మాత్రమే) + వర్తించు వడ్డీ ఇతర చార్జీలు. |
| తనఖాపెట్టిన ఆస్తులు/ సెక్యూర్డు ఆస్తుల వివరణ : కె.వి.రంగారెడ్డి 500048, రాజేంద్రనగర్, అత్తాపూర్, సర్వే నెం.345లోని నెం.4-6-148కి గల స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు (తనఖా దాక్యుమెంట్ల ప్రకారం): ఉత్తరం: 20'-0" వెడల్పు రోడ్డు, దక్షిణం: నాగమ్మ ఇల్లు, తూర్పు: 25'-0" వెడల్పు రోడ్డు, పడమర: నారాయణ ఇల్లు. | |
| 1. ఎవర్‌గ్రీన్ ఇంజినీరింగ్ వర్క్స్, 2. అర్షద్ మహమూద్, 3. మహ్మద్ వసీమ్ అన్వర్, 4. ఖాజా మహమూద్, 5. నఫీస్ బేగం, రుణఖాతా నెం.: USFBHYDLOAN000005003585 & USFBHYDLOAN000005010162 స్వాధీనతా రకం : లాంఛనప్రాయ స్వాధీనతా తేది: 27.01.2025 | డిమాండ్ నోటీసు తేది.06.11.2024, తేది.06.11.2024 నాటికి రూ.32,01,552.68/- (రూపాయలు ముప్పై రెండు లక్షల ఒకవేయి ఐదు వందల యాభై రెండు మరియు పైసలు అరవై ఎనిమిది మాత్రమే) + వర్తించు వడ్డీ ఇతర చార్జీలు. |
| తనఖాపెట్టిన ఆస్తులు/ సెక్యూర్డు ఆస్తుల వివరణ : తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, ఎల్లారెడ్డిగూడ వద్దగల గ్రౌండ్ ఫ్లోర్ 1670 చ.అ.లు మొదటి అంతస్తు 1670 చ.అ.లు మరియు 2వ అంతస్తు 510 చ.అ.ల ప్లింత్ ఏరియాతో 251 చ.గ.లు లేదా 209.83 చ.మీ.ల విస్తీర్ణం గ్రౌండ్, మొదటి, 2వ అంతస్తు కలిగి ఉండి మున్సిపల్ నెం.8-3-407 (పిటిఐఎన్ నెం.110825205) గల గృహము యావదాస్తి. సరిహద్దులు (తనఖా దాక్యుమెంట్ల ప్రకారం): ఉత్తరం: ఇం.నెం.8-3-407/1, దక్షిణం: ఇం.నెం. 8-3-403, తూర్పు: 16'-0" వెడల్పు రోడ్డు, పడమర: 16'-0" వెడల్పు రోడ్డు. | |

తేది: 31.01.2025, ప్రదేశం: తెలంగాణ. సం/- అధీకృత అధికారి, యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్



**MANAPPURAM HOME FINANCE LTD.**
**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
ఇంతకముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN: U65923K12010PIC039179, యూనిట్ 301-315, 3వ అంతస్తు, ఎ వింగ్, కనకియా వాల్ స్ట్రీట్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400093.

**డిమాండ్ నోటీసు**
భారత ప్రభుత్వం, ఆర్థిక సేవల శాఖ, ఆర్థిక మంత్రిత్వ శాఖ, న్యూ ఢిల్లీ వారిచే జారీ చేయబడిన నోటిఫికేషన్ నెం. S.O. 3466(E), తేది: 18 డిసెంబర్, 2015తో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట సదరు చట్టముగా వ్యవహరించబడును) లోని సెక్షన్ 2 యొక్క సబ్ సెక్షన్(1)లోని క్లాజ్ (m)లో సబ్-క్లాజ్ (iv) పరిధిలో ఆర్థిక సంస్థగా మరియు కంపెనీల చట్టము 1956 క్రింద నమోదైన కంపెనీగా భారత దేశములోని వివిధ ప్రదేశాల వద్ద బ్రాంచ్‌లు మరియు నమోదిత కార్యాలయము IV/470A (పాతది) w/638A (కొత్తది), మణప్పురం హౌస్, వలపడ్, త్రిస్సూర్, కేరళ- 680567 కలిగిన మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇకమీదట "MAHOFIN"గా వ్యవహరించబడును) వారి అధీకృత అధికారి నివాస యూనిట్‌ల కొనుగోలు మరియు/లేదా నిర్మాణం కొరకు ముందస్తు రుణముల యొక్క వ్యాపారమును చేపట్టినారు. దిగువ తెలిపిన చార్ట్‌లోని కాలమ్ నెం.2లో తెలిపిన విధముగా రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతలు MAHOFIN నుండి రుణమును పొందినారు. SARFAESI చట్టము క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన MAHOFN సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 2తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ నోటీస్‌లలో తెలిపిన మొత్తము మరియు దానిపై తదుపరి వడ్డీతో సదరు నోటీస్ తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని దిగువ తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలను కోరుతూ డిమాండ్ నోటీస్ జారీ చేసినారు. కానీ నోటీస్‌లు వివిధ కారణముల వలన వారిలోని కొందరికి అందజేయబడలేదు. అదనముగా దిగువ తెలిపిన సదరు రుణగ్రహీతల సమాచార ప్రయోజనార్థం కొరకు ఈ బహిరంగ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత పేరు/ LAN/ బ్రాంచ్ | ఇంటరెస్ట్ కల్పించబడిన వాటికి సంబంధించి సెక్యూర్డ్ ఆస్తుల వివరణ | ఎన్‌పిఎ తేది | నోటీస్ పంపిన తేది/ బకాయి మొత్తం |
|---|---|---|---|---|
| 1 | వేముల లక్ష్మి, వేముల రమేష్, రాజు సూర / MHL01110022196/ తిరుమల టాకీస్ క్రాస్ రోడ్ | తెలంగాణ, పిన్-503165, నిజామాబాద్, సిరికొండ పి.ఓ. భీమ్‌గల్ ఎస్ఆర్, నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం, రామదుగు గ్రామం వద్ద గల బిల్టప్ ఏరియా రూఫ్ (315.79) చ.అ.లు, మొత్తం స్థలం విస్తీర్ణం =(40-6" X 22-3")-(901.12) Sq.Ft Or-(100.12) Sq. Yds - Or (83.71) చ.మీ.లు కలిగియున్న జిపి 2-162 గల గృహము యావదాస్తి. సరిహద్దులు : తూర్పు: వేముల రాజేశ్వర్ ఖాళీ స్థలం, పడమర సిరికొండ నుండి కామారెడ్డి మెయిన్ రోడ్, దక్షిణం : ఉమ్మడి దారి, ఉత్తరం : రాజకిషన్ ఇల్లు. | 15-12-2024 | 20-12-2024 & రూ. 512754/- |
| 2 | రాజం శిరీషా/ రాజం శ్రీకాంత్/ NHL01110029495/ తిరుమల టాకీస్ క్రాస్ రోడ్ | తెలంగాణ, పిన్-502110, మెదక్, పివో మెదక్ జిల్లా, హవేలి ఘణ్‌పూర్ మండలం, గ్రామపంచాయతి పరిధిలో మదుల్‌వాయి శివారు ముత్తెకోట గ్రామం వద్ద 630.00 చ.లు 70.00 చ.గ.లు, 58.52 చ.మీలకు సమానమైన మొత్తం విస్తీర్ణం గల ఇం.నెం.2-32/బి/ఎ గల ఖాళీ స్థలం మరియు ఆర్‌సిసి రూమ్ సరిహద్దులు : తూర్పు : రాజ్యం ఆనంద్ ఇల్లు, పడమర : జి.పి. మెయిన్ రోడ్, దక్షిణం : సాప్రి, ఉత్తరం : సాప్రి. | 15-12-2024 | 20-12-2024 & రూ. 241293/- |

కావున ఈ నోటీస్ ద్వారా తెలియజేయునది ఏమనగా ఈ నోటీస్ ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా సంబంధిత రుణగ్రహీత/సహ-రుణగ్రహీతకు వ్యతిరేకముగా పైన చూపించిన విధముగా రావల్సిన పూర్తి బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించమని పైన తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలను కోరడమైనది. పూర్తి బకాయి మొత్తము మరియు తదుపరి వడ్డీతో సంబంధిత రుణగ్రహీత/సహ-రుణగ్రహీత చెల్లించుటలో విఫలమైతే, MAHOFIN వారు పైన తెలిపిన విధముగా ఆస్తులపై సెక్యూరిటీ ఇంటరెస్ట్ అమలు చేయుట కొరకు సెక్షన్ 13(4) క్రింద ముందుకు సాగెదరు, చట్టము మరియు అందులో ఏర్పడిన రూల్స్ క్రింద పేర్కొన్న విధముగా ఇతర పద్ధతులలో నోటీస్ సర్వీస్ కొరకు చర్యలు తీసుకొనబడును. SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(8)లో వివరించిన విధముగా అమ్మకం రూపములో బదిలీ కొరకు ప్రైవేట్ ఒప్పందం లేదా బహిరంగ వేలం కొరకు నోటీస్ ప్రచురణ తేదిలోగా ఏ సమయంలోనైనా పూర్తి బకాయి మొత్తము మరియు వ్యయాలు, చార్జీలు & MAHOFIN వారిచే వెచ్చించిన ఖర్చులతో మీరు చెల్లించినచో సదరు తనఖాను విడిపించుకొనగలరని మీకు ఈ నోటీస్ ద్వారా తెలియజేయడమైనది.
SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(13) ప్రకారం అమ్మకం, లీజు లేదా వేరే ఇతర పద్ధతులలో సెక్యూర్డ్ ఆస్తులను బదిలీ చేయుట మరియు/లేదా వ్యవహరించుట నుండి మీరు నిషేధించబడినారని గమనించగలరు.
ప్రదేశం : తెలంగాణ, తేది: 31.01.2025 సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్



## విషాదంలోనూ రాజకీయాలేనా ..?

సనాతనధర్మం...కుంభమేళ పర్వంలో స్పష్టంగా గోచరిస్తోంది. ప్రజలు తండోపతండాలుగా తరలి వచ్చి పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. కుంభమేళా కోసం యూపి ప్రభుత్వం గత రెండేళ్లుగా పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. దీంతో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరక్కుండా సిఎం యోగి ఆదిత్యనాథ్ జాగ్రత్తలు తీసుకున్నారు. కోట్లాది మంది వచ్చి పుణ్యస్నానాలు ఆచరించే స్థలం కాబట్టి పలు జాగ్రత్తలు అవసర మయ్యాయి. కానీమౌని అమవాస్యవేళ పుణ్యస్నానమాచ రించడం అద్భుతం..అంటూ భక్తకోటి ప్రయాగ్ రాజ్‌కు క్యూకట్టింది. ఇప్పటికే అక్కడ ఇసుకేస్తే రాలనంత జనం. కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్. బుధవారం మౌని అమవాస్య సందర్భంగా 10కోట్లమంది భక్తులు వస్తారని అంచనా వేసి మరీ ఏర్పాట్లు చేశారు. కానీ ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకున్నా..ప్రజలు మాత్రం కృశిక్షణ అలవర్చుకోలేక పోతున్నారు. ఈ క్రమంలో బుధవారం తెల్లవారు జామున పరిస్థితి తొక్కిసలాటకు దారితీసింది. జరగరాని అపచారం జరిగింది. ప్రశాంతంగా సాగుతున్న కుంభమేళా మహావిషాదం నింపింది. కనీసం 30 మంది మరణించారని, మరో 50 మంది క్షతగాత్రులు అయ్యారని ప్రభుత్వం ప్రకటించింది. ఈ ఘటన విషాదకరం. వారి కుటుంబాల కు తీరని లోటు. అలాంటి సమయంలో కాంగ్రెస్ పార్టీ సహా సమాజ్‌వాదీ పార్టీ రాజకీయాలు చేయడం దారుణం. కుంభమేళాలో విఐపి సంస్కృతి వల్లనే ప్రమాదం జరిగిందని రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలు విమర్శించారు. ప్రభుత్వ వైఫల్య మంటూ గగ్గోలు పెట్టారు. కుంభమేళాలోమునిగినా మోడీ, అమిత్ షాలు నరకానికి పోతారని ఖర్గే శాపనార్థాలు పెట్టారు. యోగి రాజీనామా చేయాలని యూపి మాజీ సిఎం అఖిలేశ్ యాదవ్ అన్నారు. ఏర్పాట్లు సక్రమంగా లేవని నిందించారు. ఇలా ఎంతగా రాజకీయం చేయాలో అంతా చేశారు. నిజంగానే ఇక్కడ కించిత్ కూడా లోపం లేదు. ఏర్పాట్లలో పొరపాట్లు లేవు. ప్రజల తొందరపాటు కారణంగా, గందరగోళం కారణంగా దుర్ఘటన జరిగింది. ఆ తరవాత అంతా సద్దుమణిగింది. దాదాపు మూడున్నర కోట్ల మంది ఒక్కరోజే పుణ్యస్నానాలు చేసినట్లుగా చెబుతున్నారు. ఇంత పెద్ద మహాజాతరలో జరిగిన ఘటనను కూడా రాజకీయం చేయడం కాంగ్రెస్‌కే చెల్లింది. యూపి సిఎం రాజీనామా చేయాలనడం అజ్ఞానం తప్ప మరోటి కాదు. జాతరలు, కుంభ మేళాలు, సముద్ర స్నానాల సమయంలో సంయమనంతో సాగాల్సి ఉన్నా అలా జరగలేదు. కోట్లాది మంది వస్తారని తెలిసీ..ప్రజలు ఉరుకులు పరుగులు తీయడంతో జరగరాని దుర్ఘటన జరిగింది. ప్రయాగరాజ్ మౌని అమవాస్య వేళ జనమహాసంద్రంగా మారింది. నిజానికి మంగళ వారం మధ్యాహ్నానానికే 2.39కోట్లమంది ప్రయాగ్‌రాజ్‌కు చేరుకున్నట్లు సమాచరం వచ్చింది.. మామూలుగా రోజుకు కోటిమంది వస్తేనే త్రివేణి సంగమ ప్రాంతం కిటకిటలాడుతూ ఉంటుంది. అలాంటిది ఒక్కరోజే 2కోట్ల 39లక్షలమంది రావడంతో..ప్రయాగ్‌రాజ్‌కు వచ్చే అన్నిదారులు కిటకిటలాడాయి. ఇంత భారీగా భక్తులు క్యూకట్టడంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయింది. ఇక భక్తులు రైల్వేస్టేషన్, బస్టాండ్,.. ఇలా పలుమార్గాల్లోనుంచి త్రివేణి సంగమం చేరుకోవాలంటే 10నుంచి 12కిలోమీటర్లు నడవాల్సిన పరిస్థితి ఏర్పడిరదంటే ఎంతగా జనం వచ్చారో అర్థం చేసుకోవచ్చు. జనవరి 13న ప్రారంభమైన ప్రయాగ్‌రాజ్ మహాకుంభ్..మొదటి రోజునుంచే బారీ భక్తజనం పోటెత్తింది. తొలిరోజే పౌష్ పూర్ణిమ కావడంతో మొత్తం 1 కోటి 65 లక్షల మంది స్నానాలు చేసినట్లు లెక్కలు వచ్చాయి. అలా ఇప్పటివరకు దాదాపు 17కోట్లమంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించినట్లు లెక్కలు చెబుతున్నాయి. డిజిటల్ కెమెరాల ద్వారా కౌంటింగ్ కొంచెం తేలికైంది. యూపీ ప్రభుత్వం ఈ ఏడాది నగరవ్యాప్తంగా 2700 కెమెరాలను ఏర్పాటు చేసింది. వీటిలో 1800 కెమెరాలను జాతర ప్రాంతంలో ఏర్పాటు చేశారు. 1100 పర్మినెంట్ కెమెరాలు కాగా, మిగిలిన700 తాత్కాలిక కెమెరాలు. 270 కంటే ఎక్కువ కెమెరాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను ఇన్‌స్టాల్ చేశారు. లెక్కింపు పక్రియ ఎలా ఉంటుందంటే..ఓవ్యక్తి కమెరా సర్కిల్‌లోకి రాగానే ఆటోమేటిక్‌గా కౌంట్ చేయబడతాడు. ఏఐ కెమెరాలు ప్రతి నిమిషానికి డేటా అప్‌డేట్ చేస్తూ ఉంటాయి. మొత్తం మూడు విధాలుగా ఈలెక్కింపు పక్రియ ఉంటుంది. ప్రయాగ్‌రాజ్ చేరుకునేందుకు 7ప్రధాన మార్గాలు ఉన్నాయి. అక్కడి నుంచి త్రివేణి సంగమానికి చేరుకునేందుకు మొత్తం 12 మార్గాలను ఏర్పాటు చేశారు. ఈసారి క్రౌడ్ మేనేజ్‌మెంట్ కోసం స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ యాప్‌ను యూపీ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. డ్యూటీ చార్ట్‌లు, రూట్ ప్లానింగ్, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, పాంటూన్ బ్రిడ్జ్ ఏర్పాట్లతో పాటు క్రౌడ్ కంట్రోల్ ప్లాన్‌లు వంటివన్నీ ఉన్నాయి. బుధవారం మౌని అమవాస్య కావడంతో దాదాపు 8 నుంచి 10కోట్ల మంది భక్తజనం వస్తారని అంచనా. అందుకు తగ్గట్టుగానే భారీ బందోబస్తు, వసతి సౌతర్యాలను ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. నిరంతరంగా అందుబాటులో ఉండేలా భద్రతా బలగాలను మోహరించి..ఎలాంటి అవాంఛనీయా సంఘటనలు జరగకుండా పూర్తి భద్రత ఏర్పాట్లును పకడ్బందీగా చేసింది. మౌని అమవాస్యలో స్నానమాచరిస్తే పాపాలన్నీ హరిస్తాయని భక్తుల నమ్మకం. అందుకే అఘోరాలు, సామాన్యులు, నాగ సాధువులు, ఇతర సాధువులు ప్రయాగ్‌రాజ్ వెళ్లి స్నానమాచ రిస్తారు. ఈ శుభ ముహుర్తంలో పుణ్యస్నానం ఆచరించాలని చాలా మంది ఆసక్తిగా ప్రయాగ్ రాజ్ చేరుకున్నారు. ఈ పవిత్రమైన రోజున గంగా స్నానం చేస్తే ఎంతో పుణ్యం దక్కుతుందని భక్తుల నమ్మకం. మౌని అమావాస్య రోజు మౌన వ్రతం పాటించే సంప్రదాయం ఉంది. సాధకులు ఈ రోజున మౌనంగా ఉపవాసం పాటిస్తారు. ఇది ప్రధానంగా స్వీయ నియంత్రణతో పాటు మానసిక ప్రశాంతత కోసం చేస్తారు. ఈ ఉపవాసాన్ని రుషులు, సాధువులు కూడా ఆచరిస్తారు. ఎందుకంటే మౌనంగా ఉండటం వల్ల మనస్సును నియంత్రించడంతో పాటు ధ్యానంలో ఏకాగ్రత వస్తుంది. మౌని అమావాస్య ఉపవాసం కేవలం మతపరమైన ఆచారం మాత్రమే కాదు, స్వీయ నియంత్రణ, ధ్యానం ద్వారా మానసిక, ఆధ్యాత్మిక శాంతిని పొందే అవకాశాన్ని కూడా అందిస్తుంది. అంతటి ప్రాముఖ్యం ఉంది కాబట్టే భక్తులు మౌని అమవాస్యలో త్రివేణిసంగమంలో స్నానమాచరించేందుకు ప్రయాగ్‌రాజ్‌కు కోట్లాదిగా తరలివచ్చారు. ఈ క్రమంలో జరిగిన తొక్కిసలాట మహా విషాదాన్ని నింపింది.

### తొక్కిసలాట ఘటనతో
# ప్రభుత్వం అప్రమత్తం



### కుంభమేళాలల్లో పలు మార్పులకు శ్రీకారం మరింత పకడ్బందీగా భద్రతా చర్యలు

ప్రపంచంలో అతిపెద్ద మత సంస్కృతి పండుగ అయిన మహా కుంభమేళా 2025 ఉత్సవం ఈసారి కీలక మార్పులతో జరుగుతోంది. ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్‌లో జరుగుతున్న ఈ మహా కుంభమేళాలో భక్తుల రద్దీ, రవాణా వ్యవస్థ పెరిగిన నేపథ్యంలో ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. బుధవారం జరిగిన తొక్కిసలాట నేపథ్యంలో యూపి ప్రభుత్వం మరింత పక్కాగా ఏర్పాట్లు చేసింది. అందుకు అనుగుణంగా మార్పులు చోటుచేసుకున్నాయి. ఇవి ఉత్సవం సక్రమంగా నిర్వహించేందుకు తోడ్పడనున్నాయి. ఈ మార్పులు భక్తులు సురక్షితంగా ఆయా ప్రాంతాలను చేరుకోవడానికి సహాయపడతాయి. ఈ మహా కుంభమేళాలో మున్ముందు మళ్లీ విషాదాలు జరక్కుండా ఇలాంటి కీలక మార్పులు తీసుకున్నారు. ఈ సారి భక్తుల రద్దీని నియంత్రించడానికి, ముఖ్యంగా ప్రధాన ఘాట్ల దగ్గర ప్రభుత్వం వివిధ చర్యలు తీసుకుంటోంది. ప్రతి గంటకు ఒక సెట్ కొంతమంది భక్తులను మాత్రమే అనుమతించడం ద్వారా రద్దీని కంట్రోల్ చేయాలని నిర్ణయించుకున్నారు. ముఖ్యమైన ఘాట్ల వద్ద రద్దీని తగ్గించడం, భక్తులకు బాగా ప్రాధాన్యత ఇవ్వడం, వృద్ధులు, వికలాంగులు, మహిళల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసేందుకు ఈ చర్యలు తీసుకోబడినట్లు ప్రభుత్వం తెలిపింది. మహా కుంభమేళా ప్రాంతంలో పర్యటించే భక్తుల రవాణాను బాగా కంట్రోల్ చేయడం కోసం ఫిబ్రవరి 4 వరకు 'నో వెహికల్ జోన్' అమలు చేయాలని నిర్ణయించారు. అంటే భక్తులు ప్రదేశంలో అడుగు పెట్టే ముందు తమ వాహనాలను ఆయా ప్రాంతాలలో మాత్రమే పార్క్ చేయాల్సి ఉంటుంది. ఈ క్రమంలో వీలైనంత వరకు అందరికీ పబ్లిక్ ట్రాన్స్ పోర్ట్ అందుబాటులో ఉండేలా చూస్తున్నారు. దీని ద్వారా ట్రాఫిక్ జామ్, రద్దీని తగ్గించేందుకు అవకాశం ఉంటుంది.ఈసారి మహా కుంభమేళాలో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వాహనాలకు అనుమతి ఇవ్వకూడదని నిర్ణయించారు. ప్రత్యేకంగా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వాహనాలు ఆ ప్రాంతంలో ప్రవేశించకుండా ఉండేలా ఏర్పాట్లు చేశారు. ఈ నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో భక్తులు ఆన్‌లైన్‌లో ముందుగా తమ వాహనాన్ని నమోదు చేసుకుని మాత్రమే పర్యటనకు రావాల్సి ఉంటుంది. ఈ చర్యకు అనుగుణంగా, వాహనాల సంఖ్యను కూడా నియంత్రించేందుకు ఇది సహాయపడుతుంది. భక్తుల రవాణా సరళతను పెంచేందుకు, ప్రయాగ్ రాజ్ నగరంలో వన్ వే రూట్ వ్యవస్థ అమలు చేయాలని నిర్ణయించారు. ముఖ్యమైన ప్రాంతాలకు, ఘాట్ల దగ్గరకు వెళ్లే దారులను ఒకవైపుగా మార్చి, మరో వైపు నుంచి రాకపోకలను పూర్తిగా వేరే రూట్లతో నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ విధంగా భక్తుల రవాణా మరింత సురక్షితంగా, సమర్థవంతంగా ఉండాలని ప్రభుత్వం ఆశిస్తోంది. మహా కుంభమేళాలో ఇతర సంవత్సరాల్లో వీఐపీ పాస్‌లు ఇచ్చి, ముఖ్య అతిథులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుండగా, ఈసారి యూపీ ప్రభుత్వం ఒక సంచలనం నిర్ణయం తీసుకుంది. 'వీఐపీ పాస్‌లు' ఇకపై ఇవ్వడం లేదని ప్రకటించారు. ఈ విధానం ద్వారా వీఐపీలు, సర్వసాధారణ భక్తులకు సమానమైన అవకాశం కల్పించబడుతుంది. ఈ నిర్ణయం వల్ల ప్రజల మధ్య అసమానతలు తగ్గిపోతాయని ప్రభుత్వం భావిస్తుంది. అంతేకాక ఇందులో వీఐపీ పాస్‌ల ద్వారా ఏర్పడే అనవసరమైన రద్దీని కూడా తొలగించాలని ప్రభుత్వం సంకల్పించింది. ప్రతీ సంవత్సరం కోట్లాది మంది భక్తులు కుంభమేళాలో పాల్గొంటూ తమ ఆధ్యాత్మిక

### గద్దర్ విమర్శిస్తే
# సహించేది లేదు :
### - ఉద్యమకారుల జేఏసీ

హైదరాబాద్ :

గద్దర్ ఒక వ్యక్తి కాదు సమూహశక్తి అని ఆయనను విమర్శిస్తే సహించేది లేదని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ సుల్తాన్‌యాదగిరి, ప్రధాన కార్యదర్శి తుమ్మల ప్రఫుల్ రాంరెడ్డిలు అన్నారు. చిక్కడపల్లి తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ఆధ్వర్యంలో గద్దర్‌కు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుల్తాన్ యాదగిరి, ప్రఫుల్ రాంరెడ్డి మాట్లాడుతూ సంగ్రామభేరి, వేలాది ప్రజలను మేల్కొల్పిన అంబేడ్కర్ వాది, అడవి బిడ్డలు, కార్మిక, కర్షక వర్గాలు, బడుగు, బలహీనవర్గాల కోసం పోరాడిన గద్దర్ లాంటి మహనీయులకు పద్మ అవార్డు చాలా చిన్నదన్నారు. నేడు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మనువాద సిద్ధాంతాలతో మూఢనమ్మకాలతో దేశాన్ని పాలించాలనిచూస్తున్నారని మండిపడ్డారు. దళితులను, ఆదివాసీలను అణిచివేయాలని చూస్తున్నారని అందులో భాగంగానే గద్దర్‌కు పద్మ అవార్డు తిరస్కరించారని మండిపడ్డారు. రాజ్యాంగపరిధిలో పనిచేస్తున్న తెలంగాణ రాష్ట్రప్రభుత్వం పద్మ అవార్డులు వీరికివ్వాలని తీర్మానం చేసి కొన్ని పేర్లు కేంద్రానికి పంపిస్తే దళితులను, గద్దర్, గోరటివెంకన్న, అందెశ్రీ, గిరిజనులకై జీవితం ధారబోసిన జయధీర్ తిరుమలరావులకు అవార్డులు తిరస్కరించారన్నారు. బండి సంజయ్ కేంద్రమంత్రి అయ్యాడు. ఆయన ఏ పోరాటాలూ చేయలేదని ఎవరి బతుకులు కూడా మార్చలేదని ఆయనకు ఉన్న అర్హత ఒక్క నోటి దూల మాత్రమేనని కేంద్రప్రభుత్వం వెంటనే బండి సంజయ్‌ను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జేఏసీ నేతలు గంటి చంద్రుడు, జగన్, చంద్రన్నప్రసాద్, సురేషబాబు, రాజయ్య, యాదగిరి, రాజు తదితరులు పాల్గొన్నారు. గద్దర్ లలితకళల సమగ్రస్వరూపం అని వెంకటేశ్వరయూనివర్శిటీ పూర్వ వీసీ ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. త్యాగరాయగానసభ ఆధ్వర్యంలో ఎందరో మహానుభావుల మధురస్మృతుల పరంపరలో భాగంగా ప్రజా గాయకుడు గద్దర్ జయంతి సభ జరిగింది. ఈ సందర్భంగా ఆచార్య ఇనాక్ మాట్లాడుతూ గద్దర్ పాట రాసి నాట్యం చేస్తూ పాడే తీరు శిల్పంలా ఉంటుందన్నారు. మానవీయ సంబంధాలకు ప్రాధాన్యం ఇచ్చిన ప్రేమతత్వం ఆయనలో ఉందన్నారు. తాను అనంతపురంలో కళాశాలలో ఉపన్యాసకుడిగా ఉన్న సమయంలో గద్దర్ రచనలను పాఠ్యాంశాలుగా బోధించానని గుర్తుచేశారు. అధ్యక్షత వహించిన జనార్దనమూర్తి మాట్లాడుతూ గద్దర్ గానసభకు పలుమార్లు వచ్చారని ఆయన పాటలో ఉత్తేజం పాటలో ఆప్యాయత వ్యక్తం అవుతాయన్నారు. కాంగ్రెస్ నేత ఉప్పల శ్రీనివాసగుప్తా మాట్లాడుతూ హృదయాన్ని తాకేలా గద్దర్ పాటరాస్తారని పాడుతారన్నారు. సంఘసేవకులు భవానిశ్రీనివాస్, సుధాకర్, ప్రభాకర్, వెంకటేష్, రామ్‌రెడ్డి మాట్లాడుతూ గద్దర్‌కు పద్మ అవార్డ్ ఇవ్వబోమని ప్రకటిండాన్ని ఖండిస్తూ మాట్లాడారు.

### జీబ్రాల జాతి
# అంతరించిపోతున్నదా !

**(31 జనవరి "అంతర్జాతీయ జీబ్రాల దినం" సందర్భంగా)**

జీవజాతుల్లో ప్రతి జీవికి ఒక ప్రాధాన్యం ఉంటుంది. జీవ వైవిధ్య పరిరక్షణలో అన్ని జీవులు తమ తమ పాత్రను నిర్వహిస్తాయి. భూగోళంపై 8 మిలియన్లకు పైగా వృక్షజంతు జీవరాసులు ఉండవచ్చని, వాటిలో దాదాపు 2 మిలియన్లను జీవరాశులను శాస్త్రజ్ఞులు గుర్తించారని తెలుస్తున్నది. జంతుశాస్త్ర జాబితాలో ఉన్న అత్యల్ప సూక్ష్మజీవుల నుంచి అతి పెద్ద బ్లూ వేల్ వరకు అన్ని జంతువులకు ఒక్కో ప్రత్యేకత ఉన్నది. మానవ తప్పిదాలతో ఈ జీవుల మనుగడకు వందల ఏండ్లు విఘాతం కలిగితే వాటి సంఖ్య క్రమంగా తగ్గుతూ చివరకు అంతరించి పోయిన జంతువుల జాబితాలోకి చేరతాయి. ఇలా ఇప్పటి వరకు అంతరించి పోయిన జీవుల సంఖ్య వేలల్లో ఉండవచ్చని, నేటికీ దాదాపు 905 జీవులు అంతరించిపోవడం జరిగిందని రుజువు చేయబడింది. మరి కొన్ని అరుదైన జీవజాతులు అంతరించడానికి ఎంతో సమయం పట్టదని కూడా హెచ్చరిస్తున్నారు. జీవజాతులు అంతరిస్తూ పోతే, జీవ వైవిధ్యం దెబ్బతిని చివరికి మనిషి మనుగడ కూడా ప్రశ్నార్థకంగా కావడంతో పాటు, మనిషి జాతి కూడా అంతరించే అవకాశాలు లేకపోలేదు. ఆఫ్రికా దేశాల్లో కనిపించే ఒక ప్రత్యేక జంతువులుగా జీబ్రాలకు పేరుంది. నేటి ఆధునిక మానవుడి అతి తెలివితో జీబ్రాల సంఖ్య కూడా క్రమంగా తగ్గుతున్నట్లు, ఒక రకమైన జీబ్రాలు అంతరించే దుస్థితికి చేరాయని జంతు ప్రేమికులు, శాస్త్రవేత్తలు హెచ్చరికలు చేస్తున్నారు.

**ఆఫ్రికా దేశాల్లో కనిపించే విలక్షణ జీబ్రాలు:**



రోడ్ల వెంట జీబ్రా క్రాసింగ్స్ ఉండడం మనం చూసాం. జీబ్రా జాతులను కాపాడుకోవడానికి చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా ప్రతి ఏట 31 జనవరి రోజున "అంతర్జాతీయ జీబ్రాల దినం" పాటించుట జరుగుతున్నది. అంతర్జాతీయ జీబ్రాల దినం–2025 ఇతివృత్తంగా "ఏ ఫ్యూచర్ విత్ స్ట్రైప్స్" (చారలతో భవిష్యత్తు) అనబడే అంశాన్ని తీసుకున్నారు. భూగోళంపై ఉన్న విలక్షణ జంతువులుగా జీబ్రాలను గుర్తించారు. నలుపు, తెలుపు చారతో ప్రత్యేకంగా కనిపించే జీబ్రాలు గడ్డిని మేస్తూ అటవీ పర్వత ప్రాంతాల్లో నివసిస్తుంటాయి. కెన్యా, నమీబియా, అంగోలా, దక్షిణ ఆఫ్రికా దేశాల్లో కనిపించే జీబ్రాల సంఖ్య మానవ తప్పిదాలతో క్రమంగా తగ్గుతున్నట్లు గమనించారు. మానవ ప్రమేయంతో జీబ్రాల నివాస ప్రాంతాలను అక్రమించడం, మాంసం/చర్మం కోసం వేట చేయడం, జంతువుల మధ్య మనుగడ పోటీ పెరగడం, జీబ్రాల సంచరించే దారులను మూసి వేయడం, కొన్ని ప్రాంతాల్లో యుద్ధ వాతావరణాలు నెలకొనడం, అవగాహన లోపం లాంటి కారణాలతో వాటి సంఖ్య తరుగుతోంది. ఇప్పటికే 'ఖ్వగ్గా' అనబడే జీబ్రా జాతి 19వ శతాబ్దంలోనే అంతరించింది. నేడు మైదాన ప్రాంత, పర్వత ప్రాంత, గ్రేవీ అనే మూడు రకాల జీబ్రా జాతులు కనిపిస్తున్నాయి. వీటిలో పెద్దగా కనిపించే గ్రేవీ జాతి జీబ్రాలు అంతరించే అంచున ఉన్నట్లు అధ్యయనాలు తెలియజేస్తున్నాయి.

**జీబ్రాల ప్రత్యేక లక్షణాలు:**

నలుపు, తెలుపు చారలు కలిగిన జీబ్రాలు విలక్షణంగా కనిపిస్తూ తమ ప్రత్యేకతలను ప్రదర్శిస్తాయి. ఒక్కో జీబ్రా చారలు ఒక్కో రకంగా మానవ హస్త రేఖల వలె ఉండడం విశేషం. ఈ చారల సహాయంతోనే అడవిల్లో తమ వెంటపడే సింహాలు, హైనాలు లాంటి మాంసాహార జంతువులకు కనబడకుండా తప్పించుకోగలుగుతున్నాయి. జీబ్రాలు గంటకు 65 కిమీ దూరం ప్రయాణించగలవు. ఇవి అటవీ ప్రాంతాల్లో గుంపులుగా జీవిస్తూ, గడ్డిని తింటూ విత్తనాలను ఇతర ప్రాంతాలకు వెదజల్లుతూ జీవ వ్యవస్థ ఆరోగ్యానికి దోహదపడుతున్నాయి.

అంతర్జాతీయ జీబ్రాల దినం వేదికగా జీబ్రాల సంరక్షణ చర్యలు, వాటి ప్రాధాన్యం, జీవ వైవిధ్య అవసరాన్ని వివరించడం, జీబ్రా చారలు కలిగిన వస్త్రాలు ధరించడం, వేటల నిషేధ చట్టాలను పటిష్టంగా అమలు పరచడం, విద్యాలయాల్లో పోటీల నిర్వహణ, సామాజిక మాధ్యమాల్లో ప్రచారాలు లాంటి కార్యక్రమాలు నిర్వహించడం సముచితంగా ఉంటుంది. జీబ్రా జాతుల మనుగడ కొనసాగే విధంగా ప్రపంచ మానవాళి కృషి చేయాలని కోరుకుందాం.

# ఏఐ స్టార్టప్ డీప్‌సీక్ దూకుడు

### ఇంటర్నెట్‌కు అనుసంధానిస్తున్నట్లు అనుమానం ఇజ్రాయిల్ సైబర్ సెక్యూరిటీ సంస్థ విజ్ వెల్లడి

**న్యూఢిల్లీ, నినాదం:**

చైనాకు చెందిన ఏఐ స్టార్టప్ డీప్‌సీక్ దూకుడు కొనసాగుతోంది. చాట్‌జిపిటి ని మించి దూకుడు కనిపిస్తోంది. దీంతో ప్రపంచం షేక్ అవుతోంది. చైనా టెక్నాలజీకి ప్రపంచ టెక్కీలంతా ఆశ్చర్యపోతున్నారు. అభినందిస్తున్నారు. ఈ క్రమంలో ఆర్1 మోడల్ విడుదలతో మొత్తం ఇండస్ట్రీనే షేక్ చేస్తోంది. ఈనేపథ్యంలోనే ఆ సంస్థకు సంబంధించిన కీలక విషయాలను ఇజ్రాయెల్ కు చెందిన సైబర్ సెక్యూరిటీ సంస్థ విజ్ పేర్కొంది. డీప్‌సీక్ చాలా సున్నితమైన డేటాను ఓపెన్ ఇంటర్నెట్‌కు చేరుస్తున్నట్లు గుర్తించామని విజ్ తెలిపింది. 'దాదాపు ఒక మిలియన్‌కు పైగా లైన్ల డేటాను డీప్‌సీక్ సురక్షితంగా స్టోర్ చేయకపోవడంతో ఆ సమాచారం బయటకు వచ్చింది. వాటిలో డిజిటల్ సాఫ్ట్‌వేర్ కీస్, యూజర్ల చాట్ లాగ్స్ సైతం ఉన్నాయి. ఆ సంస్థ నుంచి చాలా సున్నితమైన డేటా ఓపెన్ ఇంటర్నెట్‌కు చేరిన విషయాన్ని గుర్తించాం' అని విజ్ బుధవారం తన బ్లాగ్ పోస్టులో పేర్కొంది. ఈ విషయంపై తన సంస్థ వారిని అప్రమత్తం చేసిన గంటలోనే డీప్‌సీక్ డేటాను భద్రపరిచిందని విజ్ సహ వ్యవస్థాపకులు అమీ లుత్వాక్ తెలిపారు. అంతేకాక.. ఇది కనుగొనడం చాలా సులభతరమన్నారు. ఇక, విజ్ సంస్థ పేర్కొన్న విషయాలపై డీప్‌సీక్ ఇప్పటివరకు స్పందించలేదు. చైనాలోని హాంగ్జౌకు చెందిన ఏఐ రీసెర్చ్ సంస్థ డీప్‌సీక్. చైనాలోని ప్రముఖ యూనివర్సిటీల నుంచి గ్రాడ్యుయేట్లతో ఓ బృందాన్ని ఏర్పాటుచేసుకున్న ఈ సంస్థ.. తాజాగా ఆర్1 పేరిట ఏఐ మోడల్‌ను ఆవిష్కరించింది. ఇది పూర్తిగా ఉచితం. పూర్తి అడ్వాన్స్ ఏఐ మోడల్‌ను ఇలా పూర్తిగా ఉచితంగా అందిస్తుండడం విశేషం. దీన్ని వాడినవారు ఇతర ఏఐ మోడళ్లను కంపేర్ చేస్తూ.. మెరుగైన పనితీరు కనబరుస్తోందంటూ సోషల్‌మీడియాలో పోస్ట్ చేయడంతో డీప్‌సీక్ ఒక్కసారిగా ప్రాచుర్యంలోకి వచ్చింది. యాపిల్ యాప్ స్టోర్‌లో ఇప్పటికే అగ్రస్థానంలోకి చేరిన ఈ యాప్.. గూగుల్ ప్లేస్టోర్‌లోనూ నంబర్.1 స్థానంలో నిలిచింది. అమెరికాలోనే కాకుండా దాదాపు 51 దేశాల్లో డీప్‌సీక్ ప్లే స్టోర్‌లో అగ్రస్థానంలో ఉందని యాప్‌ఫిగర్స్ సంస్థ చెబుతోంది.

# విద్యార్థి వీసాలపై ట్రంప్ దృష్టి

### గడువు ముగిసిన వారి జాబితా సిద్ధం 7వేలమంది భారతీయ విద్యార్థులు ఉన్నట్లు గుర్తింపు

వాషింగ్టన్ :

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఏ రోజు ఎవరిని టార్గెట్ చేస్తాడో తెలియడం లేదు. ఒక్కో నిర్ణయంతో బాధితులు వణుకుతున్నారు. తాజాగా విద్యార్థి వీసాల గడువు ముగిసినా అమెరికాలోనే అక్రమంగా ఉంటున్నవారిపై ఇప్పుడా దేశం దృష్టిపెట్టింది. తాజాగా అమెరికాలో వలస చట్టాల అమలును పునరుద్ధరించడంపై హౌస్ కమిటీ విచారణ చేపట్టింది. ఈసందర్భంగా చట్టసభ సభ్యులు పలు సూచనలు చేశారు. 2023లో వీసా గడువు ముగిసినా.. 7,000 మంది భారతీయ విద్యార్థులు, ఎక్స్ఛేంజ్ విజిటర్లు చాలాకాలం అమెరికాలోనే ఉండిపోయారని సెంటర్ ఫర్ ఇమిగ్రేషన్ స్టడీస్‌కు చెందిన జెస్సీకా ఎం.వాఘన్ కమిటీ దృష్టికి తీసుకొచ్చారు. కనీసం 32 దేశాలకు చెందిన విద్యార్థులు, స్టూడెంట్ ఎక్స్ఛేంజి విజిటర్లలో 20శాతానికి పైగా వీసా గడువు దాటినా అమెరికాలోనే ఉంటున్నారని పేర్కొన్నారు. ఎఫ్, ఎం కేటగిరీల్లో వీసాలు పొందినవారే అత్యధికంగా ఈ ఉల్లంఘనలకు పాల్పడుతున్నట్లు పేర్కొన్నారు. అమెరికా స్కూల్స్, కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో పూర్తిస్థాయి విద్యార్థిలా చదువుకొనేందుకు ఎఫ్–1 వీసాలు జారీ చేస్తారు. దీంతోపాటు సెమినార్లు, భాషపై శిక్షణలకు కూడా వాడతారు. ఇక ఎం–1 వీసాలను వృత్తివిద్యా కోర్సులు, నాన్ అకడమిక్ అవసరాలకు, లాంగ్వేజ్ ట్రైనింగ్‌లకు వాడుతుంటారు. 'బ్రెజిల్, చైనా, కొలంబియా, ఇండియాల్లో ఒక్కో దానికి చెందిన 2,000 మందికి పైగా విద్యార్థులు వీసా గడువు ముగిసినా ఇంకా అమెరికాలోనే ఉన్నారు. వీరిలో అత్యధికంగా భారతీయుల సంఖ్య 7,000. వీసా పాలసీల్లో మార్పులు అవసరం. మారుమూల ప్రాంతాల్లో కూడా అక్రమ వలసదారులను గుర్తించి వెనక్కి పంపేలా ఇంటీరియర్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విధానాన్ని బలోపేతం చేయాలి. చట్టంలో కాంగ్రెస్ పలు సవరణలు చేయాలి. ద్వంద్వ ఉద్దేశాలను విద్యార్థి వీసాలకు వర్తింపజేయకూడదు. దీంతోపాటు ప్రతి స్టూడెంట్ చదువు పూర్తయిన తర్వాత స్వదేశానికి వెళ్లటానికి సిద్ధంగా ఉండాలి' అని జెస్సీకా ఎం.వాఘన్ పేర్కొన్నారు. ఇక హెచ్–1బీ వీసాలకు రెండేళ్ల గడువు మాత్రమే ఉండాలని జెస్సీకా పేర్కొన్నారు. వీటిని అవసరాన్ని బట్టి నాలుగేళ్లకు పొడిగించుకొనేలా అవకాశం ఇవ్వాలన్నారు. గ్రీన్‌కార్డు పిటిషన్ల ఆధారంగా ఆటోమేటిక్‌గా పొడిగింపులు లభించకూడదని కమిటీకి సూచించారు. ' రీసెర్చ్, నాన్ ప్రాఫిట్ సహా వీసాల సంఖ్య 75,000లోపే ఉండాలి. ప్రస్తుతం అపరిమితంగా ఉంది. ఒకవేళ వీసా సబ్‌స్క్రిప్షన్లు ఎక్కువగా ఉంటే.. అత్యధికంగా వేతనాలు చెల్లించే సంస్థకు కేటాయించారు. ఇలా చేయడం వల్ల ఎక్కువ ప్రతిభ ఉన్నవారికి అవకాశం లభిస్తుంది. ప్రభుత్వ సంస్థల్లో ఉద్యోగులుగా చాలా పరిమిత సంఖ్యలో.. ప్రత్యేక పరిస్థితుల్లో మాత్రమే వీసాలు కేటాయించాలని ఆమె సూచించారు. అమెరికాలో ఉద్యోగులకు కొదవ లేదని జెస్సీకా పేర్కొన్నారు. ఒక్క స్టెమ్ డిగ్రీలు పూర్తి చేసి.. ఆయా రంగల్లో పనిచేయకుండా.. లేదా ఉద్యోగాలకు దూరంగా ఉన్నవారి సంఖ్యే 20 లక్షలు ఉందని గుర్తుచేశారు.

## ఏపీలో వాట్సాప్ సేవలను ప్రారంభించిన మంత్రి నారా లోకేశ్

- వాట్సప్ గవర్నెన్స్ కోసం నెంబర్ 9552300009ను సంప్రదించాలని సూచన



**అమరావతి, జనవరి30 (నినాదం న్యూస్) :** ఆంధ్రప్రదేశ్‌లో వాట్సప్ సేవలను మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. ఇక నుంచి ప్రభుత్వ ధృవ పత్రాలన్నీ వాట్సప్ ద్వారానే ప్రజలకు అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సందర్భంగా వాట్సప్ సేవల కోసం నెంబర్‌ను విడుదల చేశారు మంత్రి లోకేష్. వాట్సప్ గవర్నెన్స్ కోసం నెంబర్ 9552300009ను అనౌన్స్ చేశారాయన. దేశంలోనే తొలిసారి వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవలు అందించనుంది ఏపీ సర్కార్. మొదటి విడతలో 161 సేవలను వాట్సప్ ద్వారా అందించనున్నారు. ఈ తొలి విడతలో దేవాదాయ, విద్యుత్ శాఖ, ఆర్టీసీ, రెవెన్యూ, అన్నా క్యాంటీన్, సీఎంఆర్ఎఫ్, మున్సిపల్ శాఖలలోని సేవలు అందిస్తారు. సర్టిఫికెట్ల కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే విధానానికి స్వస్తి పలకాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. పౌరుల సమాచారం సైబర్ నేరగాళ్లకు చిక్కకుండా ఫోరెన్సిక్, సైబర్ సెక్యూరిటీ ఇవ్వాలని సీఎం ఆదేశించారు. వాట్సప్ ద్వారా పౌరసేవలు అందించేందుకు 2024 అక్టోబరు 22న మెటా సంస్థతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం మేరకు ఇప్పుడు వాట్సప్ గవర్నెన్స్ తీసుకువస్తోంది రాష్ట్ర ప్రభుత్వం. వేగంగా పౌరసేవలు అందించటం, పారదర్శకత, జవాబుదారీతనంలో భాగంగా వాట్సప్ గవర్నెన్స్ అందుబాటులోకి తీసుకువచ్చారు. సమాచార గోప్యత, వేగంగా సేవలందించేందుకు జనరేటివ్ ఆర్టీఫీషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా వాట్సప్ గవర్నెన్స్ పని చేస్తుంది. దేవాదాయ శాఖలోని ప్రముఖ దేవాలయాల్లో దర్శనాల టికెట్లు, గదుల బుకింగ్, డోనేషన్ల సేవల్ని అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రెవెన్యూ శాఖలో దరఖాస్తుల స్టేట్స్ ల్యాండ్ రికార్డులు, ఇతర ముఖ్యమైన సర్టిఫికెట్లను జారీ చేయనున్నారు. మున్సిపల్ శాఖలో ఆస్తిపన్ను చెల్లింపులు, జనన మరణ ధృవీకరణ పత్రాలు, ట్రేడ్ లైసెన్సులు జారీకి నిర్ణయించారు. ఇతర శాఖల్లో యుటిలిటీ బిల్లులు, ఎలక్ట్రిసిటీ బిల్లులు తదితర సేవల్ని వాట్సప్ పేమెంట్ వ్యవస్థ ద్వారా చెల్లింపులు చేసేందుకు అవకాశం కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చిన వాట్సప్ గవర్నెన్స్ ద్వారా సేవలు పొందాలనుకునే వారి కోసం ప్రభుత్వం ఒక నెంబర్ అనౌన్స్ చేసింది. 9552300009 ద్వారా వాట్సప్‌లో ప్రభుత్వ సేవలను పొందవచ్చునని మంత్రి లోకేష్ తెలిపారు.

## విశాఖకు చేరుకున్న కేంద్ర మంత్రులు

**- ఘన స్వాగతం పలికిన కూటమి నేతలు**

**అమరావతి, జనవరి30(నినాదం న్యూస్) :** విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం రూ.11,440 కోట్ల ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని ప్రకటించిన తర్వాత తొలిసారిగా కేంద్ర ఉక్కు శాఖామంత్రి కుమార స్వామి, కేంద్ర ఉక్కు సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ విశాఖకు వచ్చారు. ఈ సందర్భంగా విశాఖ ఎయిర్‌పోర్టులో వీరికి కూటమి నేతలు ఘనస్వాగతం పలికారు. అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, విశాఖపట్నం ఎంపీ శ్రీ భరత్, విజయనగరం ఎంపీ అప్పలనాయుడు, కూటమి నేతలు, కార్యకర్తలు అందరూ కూడా విమానాశ్రయానికి చేరుకున్న కేంద్రమంత్రులకు ఘనంగా స్వాగతం పలికారు. ఎయిర్‌పోర్టులో కేంద్ర మంత్రులకు కూటమి మహిళ నేతలు, కార్యకర్తలు పూల వర్షం కురిపించారు. అనంతరం అక్కడి నుంచి స్టీల్ ప్లాంట్‌కు బయలుదేరారు. మార్గ మధ్యలో కూడా కేంద్రమంత్రులకు కూటమి పార్టీ నేతలు గజమాలలు వేసి స్వాగతం తెలిపారు. షీలా నగర్ వద్ద కేంద్ర మంత్రులు కుమార స్వామి, శ్రీనివాస వర్మలకు గజమాలతో సగౌరవంగా స్వాగతించారు. కాసేపట్లో స్టీల్ ప్లాంట్‌కు కేంద్రమంత్రులు చేరుకోనున్నారు. స్టీల్‌ప్లాంట్ పరిపాలన భవనం వద్దకు చేరుకోనున్న కేంద్రమంత్రులు అక్కడ అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు. స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు ఎటువంటి చర్యలు తీసుకుంటామనే దానిపై కేంద్రమంత్రులు స్పష్టమైన ప్రకటన చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ తర్వాత తొలిసారి కేంద్రమంత్రులు పర్యటిస్తున్న నేపథ్యంలో అధిక ప్రాధాన్యత సంతరించుకుంది. కేంద్ర మంత్రుల పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. మరోవైపు స్టీల్ ప్లాంట్‌కు సంబంధించి స్పష్టమైన ప్రకటన చేయాలని ఉక్కు కార్మిక సంఘాలు కోరుతున్నారు. స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయమని ప్రకటన చేయాలని, సెయిల్‌లో విలీనం చేయాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయొద్దంటూ గత1449 రోజుల నుంచి విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నేతలు దీక్షలు చేస్తున్న విషయం తెలిసిందే. స్టీల్ ప్లాంటును ప్రభుత్వ రంగంలోనే కొనసాగిస్తామని కేంద్రం మంత్రులు ప్రకటన చేయాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.

## ఎపిలో పెరిగిన రిజిస్ట్రేషన్ ఛార్జీలు

**- రిజిస్టార్ కార్యాలయాల వద్ద రద్దీ**

**అమరావతి, జనవరి30(నినాదం న్యూస్) :** రిజిస్ట్రేషన్ విలువల సవరణ జరగడంతో, ఏపీలో ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరుగనున్నాయి. దీంతో. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ విలువల సవరణ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఏపీలోని రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద రద్దీ నెలకొంది. గుంటూరులో రాత్రయినా రిజిస్ట్రేషన్ల పక్రియ కొనసాగుతోంది.మార్కెట్ విలువకు అనుగుణంగా రిజిస్ట్రేషన్ విలువలు సవరించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి సవరించిన విలువలు అమల్లోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ కమిషనర్‌ను ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా ఆదేశించారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో కొన్ని చోట్ల రిజిస్ట్రేషన్ విలువల పెంపు, తగ్గింపు చేసే అవకాశం ఉంది. పట్టణ ప్రాంతాల్లో ప్రతి ఏడాది ఆగస్టు 1న, గ్రామీణ ప్రాంతాల్లో రెండేళ్లకు ఒకసారి రిజిస్ట్రేషన్ విలువలు, స్ట్రక్చర్ విలువలను సవరించాలి. కానీ వైకాపా ప్రభుత్వం ప్రత్యేక రివిజన్ పేరుతో విలువలను పెంచి ప్రజలపై ఆర్థిక భారాన్ని మోపింది. వీటిపై సమీక్షించిన కూటమి ప్రభుత్వం రిజిస్ట్రేషన్ విలువలను సవరించాలని నిర్ణయించింది.


## పంజాబ్ సీఎం నివాసం వద్ద పోలీసుల మోహరింపు

**- ఢిల్లీ సీఎం ఆతిశీ 'ఎక్స్' వేదికగా వెల్లడి**

**న్యూఢిల్లీ, జనవరి30(నినాదం న్యూస్) :** దేశ రాజధాని ఢిల్లీలోని పంజాబ్ (ముఖ్యమంత్రి భగవంత్‌మాన్ సింగ్ నివాసం వద్ద పోలీసు బలగాలు మోహరించారని ఆమ్ ఆద్మీ పార్టీ పేర్కొంది. ఆయన ఇంట్లో సోదాలు నిర్వహించేందుకు వచ్చారంటూ ఆరోపించింది. ఈ మేరకు ఢిల్లీ సీఎం ఆతిశీ 'ఎక్స్' (ట్విటర్) వేదికగా వెల్లడించారు. ' ముఖ్య మంత్రి నివాసంలో పోలీసులు సోదాలు నిర్వహించేందుకు వచ్చారు. కానీ, భాజపా చేసిన తప్పులను, ఆ నేతలను మాత్రం పట్టించుకోవడం లేదు. పట్టపగలే ఆ భాజపా నేతలు డబ్బు, పాదరక్షలు ఇలా వస్తువులను ప్రజలకు పంచేందుకు వెళుతున్నారు. అయినప్పటికీ ప్రజలు ఎన్నుకున్న నాయకుడి ఇంటి పైకి రైడ్ చేసేందుకు వచ్చారు' అని ఆతిశీ ఆరోపించారు. పోలీసుల మోహరింపులపై స్పందించిన ఆప్ నేతలు.. భాజపాపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. మరోవైపు.. ఈ ఆరోపణలపై ఢిల్లీ పోలీసులు స్పందించారు. తాము సీఎం నివాసంలో ఎలాంటి సోదాలు నిర్వహించలేదన్నారు. సి-విజిల్ పోర్టల్‌లో వచ్చిన ఫిర్యాదుపై దర్యాప్తు కోసం రిటర్నింగ్ ఆఫీసర్ నేతృత్వంలోని పోలీసు బృందం పంజాబ్ సీఎం నివాసానికి రావాల్సి వచ్చిందని పోలీసు ఒకరు స్పష్టం చేశారు.

# ఏపీ సీఎం చంద్రబాబు ప్రత్యేక సమావేశం

- ప్రధానంగా 15 ప్రాజెక్టుకు ఆమోదం తెలుపుతూ నిర్ణయం



**అమరావతి, జనవరి30 (నినాదం న్యూస్) :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గురువారం అమరావతిలో స్టేట్ ఇన్వెస్టిమెంట్ ప్రమోషన్ బోర్డ్ 3వ సమావేశం జరుగుతోంది. ఈ భేటీలో ప్రధానంగా 15 ప్రాజెక్టులకు సంబందించి పెట్టుబడులకు ఆమోదం తెలుపుతూ నిర్ణయం తీసుకోనున్నారు. రూ. 44,776 కోట్ల పెట్టుబడులకు సంబంధించి ఈ సమావేశంలో ఆమోదం తెలుపనున్నారు. ఈ పెట్టుబడుల ద్వారా దాదాపు 20 వేల మందికి ఉద్యోగాలు వచ్చే అవకావముంది. గత రెండు సమావేశాల్లో ఆమోదం పొందిన ప్రాజెక్టుల స్థితిగతులపైనా ఈ రోజు చర్చ జరుగుతోంది. ఒప్పందాలపై పరిశ్రమల యాజమాన్యాలతో నిరంతర చర్చల ద్వారా సాధ్యమైనంత త్వరగా ప్రాజెక్టులు గ్రౌండ్ అయ్యేలా చూడాలని సిఎం సిఎం చంద్రబాబు సూచించారు. అధికారులు, మంత్రులు పెట్టుబడులను ట్రాక్ చేయడం ద్వారా త్వరితగతిన ఫలితాలు చూపించాలన్నారు. తీవ్రమైన పోటీ నెలకొన్న నేటి పరిస్థితుల్లో ఫలితాలు రావాలంటే స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అమలు చేసి చూపాలని మంత్రులకు చంద్రబాబు సూచించారు. రాష్ట్ర స్థాయిలో అనుమతులు, క్షేత్ర స్థాయిలో పనులపై కలెక్టర్లతో సమీక్ష చేయాలని ప్రధాన కార్యదర్శికి ముఖ్యమంత్రి ఆదేశించారు. పెట్టుబడులపై దిగ్గజ సంస్థల నుంచి, జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామిక వేత్తల నుంచి వస్తున్న స్పందన సంతృప్తి కరంగా ఉందని చంద్రబాబు అభిప్రాయ పడ్డారు. ప్రతి అవకాశాన్ని రాష్ట్రానికి పెట్టుబడులు సాధించేందుకు ఉపయోగించుకోవాలని సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. కాగా కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు శుభవార్త అందించింది. వాట్సాప్ గవర్నెన్స్‌కు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఏపీలో గురువారం నుంచి వాట్సాప్ గవర్నెన్స్ అందుబాటులోకి రానుంది. దీనిద్వారా మొదటి విడతగా 161 సేవలను ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అందించనుంది. రెండో విడతలో మరిన్ని సేవలు అందుబాటులోకి తెస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. వాట్సాప్ గవర్నెన్స్‌పై సీఎం చంద్రబాబు సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించడానికి, పౌరులకు అవసరమైన సమాచారం అందించడం, ధ్రువపత్రాల జారీ లాంటి పలు సేవలు ప్రజలకు వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందుబాటులోకి రానున్నాయి. వాట్సాప్ ద్వారా సేవలు అందించేందుకు గతేడాది అక్టోబర్ 22న మెటాతో ఏపీ ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. తొలి విడతగా పౌరులకు 161 సేవలను కూటమి ప్రభుత్వం అందించనుంది. ఈ మేరకు సీఎం చంద్రబాబుకు అధికారులు సచివాలయంలో సమీక్షలో ప్రజంటేషన్ ఇచ్చారు. వాట్సాప్ ద్వారా సేవలను ఏ విధంగా పొందవచ్చో దానిపై సీఎం చంద్రబాబుకు అధికారులు వివరించారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా మొదటి విడతలో ఏపీఎస్ ఆర్టీసీ, రెవెన్యూ, దేవాదాయ, ఎనర్జీ, సీఎంఆర్ఎఫ్, అన్నక్యాంటీన్, మున్సిపల్ వంటి పలు శాఖల్లో సుమారు 161 సేవలను పౌరులకు అందుబాటులోకి తెచ్చింది.

# ఏపీ అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణ



**అమరావతి, జనవరి30(నినాదం న్యూస్) :** ఆంధ్రప్రదేశ్‌లో అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి సర్కార్ విధివిధానాలు ఖరారు చేసింది. ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం 2025 పేరిట ఆక్రమించుకున్న భూముల క్రమబద్ధీకరణకు సంబంధించిన మార్గదర్శకాలు జారీ చేసింది. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి నిబంధనలు జారీ చేసింది. ఆక్రమిత స్థలాల క్రమబద్ధీకరణకు సంబంధించి గతంలో జారీ చేసిన ఉత్తర్వులన్నింటిని పక్కన పెడుతూ జీవో నెంబర్ 30ని జారీ చేసింది. 2019 అక్టోబర్ 15 తేదీని కట్ ఆఫ్ డేట్‌గా ప్రకటిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ తేదీ కంటే ముందు ఆక్రమిత స్థలాల్లో నివాసం ఉంటేనే క్రమబద్ధీకరణ దరఖాస్తు చేసేందుకు అవకాశం కల్పించింది. మాస్టర్ ప్లాన్, జోనల్ ప్లాన్‌లో నిర్దేశిత స్థలాలు, లే అవుట్ స్థలాలు, కాలువలు, నదీ ప్రవాహ గట్లు, ఇతర జలవనరులకు సంబంధించిన స్థలాల్లో క్రమబద్ధీకరణ సాధ్యం కాదని స్పష్టం చేసింది. ఖాళీ స్థలాలు, వాటిలో తాత్కాలిక ఇళ్లు కట్టుకున్నా క్రమబద్ధీకరణకు అనర్హులని పేర్కొంటూ మార్గదర్శకాలు జారీ చేసింది. 150 గజాల వరకూ ఉచితంగానే క్రమబద్ధీకరణ చేయనున్నట్టు వెల్లడించింది. 301 గజాల కంటే ఎక్కువ భూమి ఆక్రమణలో ఉంటే సాధారణ రిజిస్ట్రేషన్ విలువతోనే క్రమబద్ధీకరణ చేసేందుకు అవకాశం కల్పిస్తూ.. ఈ మేరకు రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పి సిసోడియా ఉత్తర్వులు జారీ చేశారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేదలు (బీపీఎల్) ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకొని ఇళ్లు, గుడిసెలు వేసుకొని ఉంటే అందులో 150 గజాల వరకు ఉచితంగా క్రమబద్ధీకరిస్తారు. పేదలు కాని వారు ఉన్నా 150 గజాల వరకు ఉచితంగా క్రమబద్ధీకరిస్తారు. దీనికోసం ఈ ఏడాది డి సెంబరు 31 వరకు గ్రామ,వార్డు సచివాలయాల్లో దరఖాస్తులు సమర్పించాలి. వీటిపై గ్రామ వీఆర్వో, వార్డు అధికారులు విచారణ జరిపి ఆయా ప్రాంతాలను బట్టి తహసిల్దార్, ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్లకు నివేదికలు ఇస్తారు. వాటిని సబ్ డివిజనల్ కమిటీలో చర్చించి ఆమోదిస్తారు. ఆ తర్వాత లబ్ధిదారుల ఎంపికపై ఆదేశాలు ఇస్తారు. వాటి ఆధారంగా తహసిల్దార్ కన్వేయెన్స్ డీడ్‌ల రూపంలో క్రమబద్ధీకరణ ఉత్తర్వులు ఇస్తారు. రెండేళ్ల తర్వాత లబ్ధిదారులకు ఆ భూములపై శాశ్వత హక్కులు ఇస్తారు. ఇదిలాఉండగా, గతంలో జగన్ సర్కారు వద్ద దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నవారు,అసలు దరఖాస్తు చేసుకోనివారు కూడా ఇప్పుడు తాజాగా దరఖాస్తు చేసుకోవచ్చునని రె వెన్యూశాఖ మార్గదర్శకాల్లో పేర్కొంది. ఇంటిస్థలాల క్రమబద్ధీకరణకు ఎంపికైన వారు ప్రభుత్వం నిర్దేశించిన ఫీజులను రెండు వాయిదాల్లో చెల్లించేలా వెసులుబాటు కల్పించారు. సీఎఫ్ఎంఎస్‌లో ఫీజులు చెల్లింపు ఉంటుందని రెవెన్యూశాఖ తెలిపింది. భూముల బేసిక్ విలువను జిల్లా కలెక్టర్ ఖరారు చేస్తారని పేర్కొంది.

# మాఘమాసం వచ్చేసింది : మంచి ముహూర్తాలు వచ్చేశాయ్

**విజయవాడ, జనవరి30(నినాదం న్యూస్) :** తెలుగు రాష్ట్రాల్లో పెళ్లిసందడి మొదలయ్యింది. మాఘం ప్రవేశించడంతో పాటు, మంచి ముహూర్తాలు రావడంతో పెళ్లి బాజాలు మోగనున్నాయి. అలాగే గృహప్రవేశాలకు కూడా ముహూర్తాలు ఉన్నాయని పండితులు చెబుతున్నారు. ప్రధానంగా వసంతపంచమి ఆదివారం కావడంతో భారీగా పెళ్లిళ్లు, గృహప్రవేశాలు జరుగనున్నాయి. గురువారం నుంచి మార్చి 16వ తేదీ వరకు పెళ్లిళ్లకు , నూతన గృహ ప్రవేశాలకు మంచి ముహూర్తాలుగా భావిస్తున్నారు. మాఘ, ఫాల్గుణ, చైత్ర, వైశాఖ, జ్యేష్ట మాసాల్లో వివాహాది శుభకార్యాల ముహూర్తాలకు చాలా ప్రాధాన్యం ఉంటుంది. ఫాల్గుణ మాసంలో (మార్చి 18వ తేదీ నుంచి 28 వరకు) శుక్ర మౌఢ్యమి రావడంతో ముహూర్తాలు ఉండవు. శ్రీరామనవమి తరువాత మళ్లీ పెళ్లిళ్ల సందడి మొదలవుతుంది.మూడు ముళ్లతో ఒక్కటయ్యేందుకు నిశ్చితార్థం జరిగిన జంటలు ఎదురుచూస్తున్న మాఘమాసం వచ్చేసింది. ముఖ్యంగా నిశ్చితార్థం జరిగిన ఇళ్లలో పెళ్లి సందడి నెలకొంది. కల్యాణానికి ముహూర్తాలు నిర్ణయించుకొని ఫంక్షన్ హాళ్ల బుకింగ్, డెకరేషన్, కేటరింగ్ తదితర ఏర్పాట్లలో పెద్దలు మునిగిపోయారు. జనవరి 31న గృహప్రవేశాలకు మంచి ముహూర్తం ఉండగా.. ఫిబ్రవరి 2 వ తేదీ నుంచి మార్చి 26 వరకు పెళ్లిళ్లు జరుపుకునేందుకు శుభ ఘడియలున్నట్లు వేద పండితులు చెబుతున్నారు. ప్రత్యేకించి ఫిబ్రవరి 16, మార్చి 16 తేదీలు మంచి ముహూర్తాలని.. ఈ రెండ్రోజులు ఎక్కువ పెళ్లిళ్లు జరిగే అవకాశం ఉందని చెప్పారు. ఈ ఏడాది జూలై వరకు కొన్ని ముహూర్తాలున్నాయని, నాలుగేళ్ల తర్వాత వరుస నెలల్లో శుభకార్యాలు జరుపుకునే అవకాశం ఈసారే వచ్చిందని వివరించారు. వేడుకల సమయం కావడంతో పురోహితులు, ఫంక్షన్ హాళ్లు, డెకరేషన్, కేటరింగ్, నిర్వాహకులు, పూల వ్యాపారులకు డిమాండ్ పెరగనుంది.ఈ క్రమంలో ఈ ఏడాది కూడా అధిక సంఖ్యలో వివాహాలు జరుగనున్నాయి. వచ్చే రెండునెలల్లో చాలా వరకు వివాహాలకు కల్యాణ మండపాలు ముందస్తుగానే బుక్ చేసుకున్నారు. పురోహితులు, ఈవెంట్ ఆర్గనైజర్లు, క్యాటరింగ్, వస్త్ర వ్యాపారులు, బంగారం, వెండి వ్యాపారాలు, అలంకరణ, రవాణా వాహన యజమానులు, మేళతాళాల ట్రూప్‌లు, డీజేలు, టెంట్‌హౌస్‌లకు ప్రస్తుత పెళ్లిళ్ల సీజన్‌లో డిమాండ్ బాగా ఉంటుంది.

# అమెరికాలో ఘోర విమాన ప్రమాదం

- ల్యాండ్ అయ్యే సమయంలో ఢీకొన్న హెలికాప్టర్
- నదిలో కుప్పకూలిన విమానం, హెలికాప్టర్
- ఎటిసి సమాచారం ఇచ్చి 30 సెకన్లలోనే ప్రమాదం
- 18మంది మృతదేహాలను వెలికి తీసిన సహాయక బృందాలు

**వాషింగ్టన్, జనవరి30 (నినాదం న్యూస్) :** అమెరికాలోని వాషింగ్టన్‌లో ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. 64 మందితో వెళ్తున్న ఓ ప్రయాణికుల విమానం.. మరో హెలికాప్టర్ పరస్పరం ఢీకొన్నాయి. ఎయిర్‌పోర్టులో ల్యాండ్ అవుతుండగా ఈ ప్రమాదం జరిగింది. దీంతో ఆ రెండూ పక్కనే ఉన్న పోటోమాక్ నదిలో కూలిపోయాయి. ఘటనాస్థలంలో అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. అమెరికా కాలమానం ప్రకారం బుధవారం రాత్రి 8.30 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది.సమాచారం అందుకున్న అధికారులు వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. గజ ఈతగాళ్లు, డ్రైవర్ల సాయంతో నదిలో గాలిస్తున్నారు. ఇప్పటివరకు 18 మంది మృతదేహాలను వెలికితీసినట్లు తెలుస్తోంది. పీఎస్ఏ ఎయిర్‌లైన్స్ ప్రయాణికుల విమానం కాన్సాస్‌లోని విషిటా నుంచి బయల్దేరింది. వాషింగ్టన్ సమీపంలోని రోనాల్డ్ రీగన్ నేషనల్ ఎయిర్‌పోర్టు రన్‌వేపై దిగేందుకు సిద్ధమవుతుండగా.. రక్షణ శాఖకు చెందిన సికోర్స్కీ హెచ్-60 బ్లాక్‌హాక్ హెలికాప్టర్‌ను ఢీకొట్టింది. గగనతలంలో చోటుచేసుకున్న ఈ ప్రమాదంతో భారీ శబ్దం వినిపించింది. అమెరికన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఈ విమానాన్ని.. స్థానికంగా పీఎస్ఏ ఎయిర్‌లైన్స్ నిర్వహిస్తోంది. ఘటన సమయంలో విమానంలో 60 మంది ప్రయాణికులు, నలుగురు సిబ్బంది ఉన్నట్లు అమెరికన్ ఎయిర్‌లైన్స్ వెల్లడించింది. ఇక, హెలికాప్టర్‌లో ముగ్గురు సైనికులు ఉన్నారని, వీఐపీలు ఎవరూ లేరని రక్షణ శాఖ అధకారులు తెలిపారు. ప్రమాద సమాచారం అందుకున్న అధికారులు, రెస్క్యూ సిబ్బంది వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రయాణికుల కోసం నదిలో గాలింపు కొనసాగుతోంది. ఇప్పటివరకు ప్రాణ నష్టానికి సంబంధించిన వివరాలు తెలియరాలేదు. ఘటనపై అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ 'ఎక్స్'లో స్పందించారు. ప్రమాదం నుంచి ప్రయాణికులంతా సురక్షితంగా బయటపడాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. అమెరికన్ ఎయిర్‌లైన్స్ విమానం కాన్సాస్‌లోని విచిటా నుండి బయలుదేరింది. విమానం నదిలో కూలిపోయిన తర్వాత ప్రయాణికుల కోసం శోధిస్తున్నారు. ప్రమాదానికి కారణం అస్పష్టంగా ఉంది. ప్రమాదం కారణంగా రోనాల్డ్ రీగన్ విమానాశ్రయం నుండి విమాన సేవలు నిలిపివేసారు. ఈ ప్రమాదం ఎలా జరిగిందన్న దానిపై స్పష్టమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. అయితే, కేవలం 30 సెకన్లలోనే అంతా జరిగిపోయినట్లు సమాచారం.కాన్సాన్ నుంచి వచ్చిన ప్రయాణికుల విమానాన్ని ల్యాండింగ్‌కు కొన్ని నిమిషాల ముందు ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్స్ సంప్రదించారు. రీగన్ ఎయిర్‌పోర్టులో కొత్తగా ఏర్పాటుచేసిన రన్‌వే 33పై ల్యాండ్ చేయగలరా అని అడిగారు. అందుకు పైలట్లు సమ్మతి తెలిపారు. దీంతో కొత్త రన్‌వేపై ప్రయాణికుల విమానం ల్యాండింగ్‌కు ఏటీసీ క్లియరెన్స్ ఇచ్చింది.

సరిగ్గా అదే సమయానికి ఓ మిలిటరీ హెలికాప్టర్ ఆ మార్గంలోకి వచ్చింది. దీంతో అప్రమత్తమైన ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్.. హెలికాప్టర్‌కు సమాచారమిచ్చారు. 'మీ ముందు విమానం వస్తోంది కన్పిస్తుందా?' అని అడిగారు. కొన్ని క్షణాల్లోనే మరో రేడియో కాల్‌ను పంపించారు. ఆ తర్వాత కేవలం 30 సెకన్లలోపే ఆ రెండూ ఢీకొన్నట్లు శబ్దం వినిపించింది. రన్‌వేకు 2400 అడుగుల దూరంలో ప్రయాణికుల విమానం నుంచి రేడియో ట్రాన్స్‌పాండర్ డేటా ఆగిపోయింది. విమానం సరిగ్గా నది మధ్యలో ఉన్నప్పుడే సిగ్నల్స్ ఆగిపోయాయని తెలిసింది.ప్రమాదం కారణంగా విమానం ముక్కలై నదిలో పడిపోయింది. హెలికాప్టర్ కూడా తలకిందులుగా కూలింది. ఘటన సమయంలో విమానంలో 64 మంది, హెలికాప్టర్‌లో ముగ్గురు సైనికులు ఉన్నారు. ఈ ప్రమాదంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్పందించారు. అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నట్లు తెలిపారు. సహాయక చర్యలు వేగవంతం చేస్తున్నామన్నారు. ఘటన జరిగిన గగనతలం ప్రపంచంలోనే అత్యంత నియంత్రణతో, నిరంతరం పర్యవేక్షణలో ఉండే ప్రాంతం. అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్, క్యాపిటల్‌కు దక్షిణాన కేవలం మూడు మైళ్ల దూరంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.

## గన్‌మెన్ లేకుండా జనంలోకి వెళ్లిన ఎమ్మెల్యే

**అమరావతి, జనవరి30(నినాదం న్యూస్) :** ఎమ్మెల్యే అంటేనే ఆయన చుట్టూ గన్‌మెన్‌లు, వ్యక్తిగత సిబ్బంది, కార్యకర్తలు ఉంటారు. ఎక్కడికి వెళ్లిన ఆయన వెంట భద్రతా సిబ్బంది ఖచ్చితంగా ఉంటారు. ఎమ్మెల్యే ఎలాంటి అభివృద్ధి పనులు చేసినా, ప్రజలను కలిసినా మీడియాలో వచ్చేస్తుంది. కానీ ఇప్పుడు మనం చెప్పుకోబోయే ఎమ్మెల్యే మాత్రం అందుకు భిన్నంగా ప్రవర్తించారు. ఎలాంటి సెక్యూరిటీ లేకుండా ప్రజల వద్దకు వెళ్లారు ఎమ్మెల్యే. బైక్‌పై వీధుల్లో తిరుగూతూ ప్రజలతో ముచ్చటించారు. ద్విచక్రవాహనంపై తిరుగుతున్న ఎమ్మెల్యేను వీడియో తీసిన కొందరు వాహనదారులు దాన్ని సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో అది కాస్తా వైరల్‌గా మారింది. ఇంతకీ ఎవరా ఎమ్మెల్యే.. బైక్‌పై తిరుగుతూ ఆయన చేసిన పనులేంటో ఇప్పుడు చూద్దాం. గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. "ప్రజలారా ప్రశ్నించండి... మీరు ఎన్నుకున్న ఈ ప్రజా ప్రభుత్వం మీకోసమే పనిచేస్తుందంటూ" ద్విచక్ర వాహనంపై గుడివాడ వీధుల్లో తిరిగారు ఎమ్మెల్యే. గన్ మ్యాన్, వ్యక్తిగత సిబ్బంది లేకుండానే రాము పర్యటించారు. రోడ్ల వెంబడి చిరు వ్యాపారులు, దుకాణదారులు, టీ స్టాల్స్, హోటళ్లకు వెళుతూ ప్రజలతో మాట్లాడారు. రాము వెంట ఆఖరికి మీడియాను గాని అధికారులను కానీ ఎవరిని రానివ్వకుండా ప్రత్యక్షంగా ప్రజల వద్దకు వెళ్లి వాళ్లతో ముచ్చటించారు.. " నన్ను ఎన్నుకున్న మీకు నాకు మధ్య.. మధ్యవర్తులు ఉండరు" అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజలతో నేరుగా మాట్లాడేందుకే వెళుతున్నా అంటూ మీడియాకు తెలియజేశారు. తాను అడిగిన ప్రశ్నలకు ప్రజలు సంతృప్తికరమైన సమాధానాలు ఇస్తున్నారన్నారు. గుడివాడలో కొన్ని వర్గాల నుంచి టీడీపీకి చెందినవారు డబ్బులు వసూలు చేస్తున్నారనే ప్రచారంపై ప్రజలను నేరుగా ప్రశ్నించినట్లు తెలిపారు. అనేక ప్రాంతాల్లో తిరిగిన తనకు అలాంటిదేం లేదని ప్రజలు నేరుగా చెప్పారని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలిపారు. తమ తమ ప్రాంతంలో అధికారులు కానీ, రాజకీయపక్షాలు కానీ ఎక్కడైనా అవినీతికి అక్రమాలకు పాల్పడితే తక్షణమే సమాచారం ఇవ్వాలని కలిసిన ప్రజలకు ఎమ్మెల్యే సూచించారు. ఎమ్మెల్యే రాము పర్యటనకు సంబంధించి వీడియోలను వాహనదారులు సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో అవి కాస్తా వైరల్‌గా మారాయి. ప్రధాన రహదారులతో పాటు రైతు బజార్లోనూ రాము తిరిగారు. విషయం తెలుసుకున్న వెంటనే మీడియా ప్రతినిధులు రైతు బజార్‌కు చేరుకున్నారు. "గుడివాడ అభివృద్ధికి మీకేం కావాలి నేనేం చేయాలి నేరుగా నాతో చెప్పండనీ ప్రజలతో అన్నారు ఎమ్మెల్యే. నేరుగా మీ సమస్యలు ఇబ్బందులు నాకు తెలియచేయండి. మీ ప్రాంతంలోని అపరిస్కృత సమస్యలను తెలియజేసి వెంటనే వాటి పరిష్కారానికి నాంది పలకాలి" అని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కోరారు.

## రాష్ట్రంలో అదుపులో శాంతి భద్రతలు

**- డీజీపీ ద్వారక తిరుమల రావు**

**అమరావతి, జనవరి30 (నినాదం న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయని ఏపీ డీజీపీ ద్వారక తిరుమల రావు తెలిపారు. ఏడు నెలలుగా ఏపీ డీజీపీగా పని చేస్తున్నానని.. 35 ఏళ్లుగా పోలీస్ సేవలు సంతృప్తికరంగా అందించాను అనే తృప్తి తనకు ఉందని చెప్పారు. గురువారం డీజీపీ కార్యాలయంలో ద్వారక తిరుమలరావు మీడియా సమావేశం నిర్వహించారు. తాను రిటైర్ అవుతున్న సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. తాను సంతృప్తికరంగా సర్వీసును ముగిస్తున్నానని అన్నారు. సైబర్ క్రైమ్ తప్ప మిగతా వాటిలో నిందితులను గుర్తిస్తున్నామని అన్నారు సైబర్ క్రైమ్ తప్ప అన్నీ కంట్రోల్‌లో ఉన్నాయని చెప్పారు. వరదల సమయంలో కూడా పోలీసులు మెరుగైన సేవలు అందించారని గుర్తుచేశారు. టెక్నాలజీని అందిపుచ్చుకుని ముందుకు వెళుతున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల నేరాల రేటు తగ్గిందని చెప్పారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు 9.5 శాతం తగ్గాయన్నారు. రోడ్డు సేఫ్టీపై ప్రత్యేక దృష్టి పెట్టడంతో రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం పట్టాయన్నారు. సీసీ కెమెరాలను ప్రజల భాగస్వామ్యంతో కలిసి ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ఇప్పటి వరకు 25 వేల కెమెరాలు ఏర్పాటు చేశామని చెప్పుకొచ్చారు. మార్చి 31వ తేదీ నాటికి లక్ష కెమెరాలు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. డ్రోన్స్‌ను కూడా దాతల సాయంతో అన్ని ప్రాంతాల్లో అందుబాటులోకి తెచ్చే యత్నం చేస్తున్నామని చెప్పారు. ఏపీ, తెలంగాణలో ఉన్న ఫింగర్ ప్రింట్ వ్యవస్థ ముందుందని ఏపీ డీజీపీ ద్వారక తిరుమల రావు పేర్కొన్నారు.

## విమాన ప్రమాదంలో అందరూ మృతి చెందినట్లే

**- ఇప్పటికే 28 మృతదేహాలు వెలికితీత**

**- ప్రాణాలతో మిగిలే ఛాన్స్ లేదన్న అధికారులు**

**వాషింగ్టన్, జనవరి30(నినాదం న్యూస్) :** వాషింగ్టన్ సమీపంలో ప్రయాణికుల విమానం, సైనిక హెలికాప్టర్ ఢీ కొన్న ఘటనలో విమానంలో ఉన్న మొత్తం 64 మంది ప్రాణాలు కోల్పోయి ఉండొచ్చని అక్కడి అగ్నిమాపక శాఖ చీఫ్ వెల్లడించారు. ఇప్పటి వరకు 28 మృతదేహాలను నదిలోంచి బయటకి తీసినట్లు తెలిపారు. గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. అయితే, విమానంలో ఉన్న వారెవరూ ప్రాణాలతో బయటపడే అవకాశం లేదని ఆయన స్పష్టం చేశారు. గత 24 ఏళ్లలో అమెరికాలో ఇదే అతిపెద్ద ప్రమాదమన్నారు. విమానం తలకిందులుగా నది అడుగుభాగంలో కూరుకుపోయిందని, అక్కడికి దగ్గర్లోనే హెలికాప్టర్ శకలాలను కూడా గుర్తించామని సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్న జాన్ డొన్నెలీ తెలిపారు. కాన్సాస్‌లోని విషిటా నుంచి బయల్దేరిన పీఎస్ఏ ఎయిర్‌లైన్స్ ప్రయాణికుల విమానం వాషింగ్టన్ సమీపంలోని రోనాల్డ్ రీగన్ నేషనల్ ఎయిర్‌పోర్టు రన్‌వేపై దిగేందుకు సిద్ధమవుతుండగా.. రక్షణ శాఖకు చెందిన సికోర్స్కీ హెచ్-60 బ్లాక్‌హాక్ హెలికాప్టర్‌ను ఢీ కొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. అమెరికా కాలమానం ప్రకారం బుధవారం రాత్రి 8.30 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. అమెరికన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఈ విమానాన్ని.. స్థానికంగా పీఎస్ఏ ఎయిర్‌లైన్స్ నిర్వహిస్తోంది. ఘటన సమయంలో విమానంలో 60 మంది ప్రయాణికులు, నలుగురు సిబ్బంది ఉన్నారు. ఇక, హెలికాప్టర్‌లో ముగ్గురు సైనికులు ఉన్నారని, వీఐపీలు ఎవరూ లేరని రక్షణ శాఖ అధికారులు తెలిపారు. వీరి గురించి గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

## బడ్జెట్ వేళ కాంగ్రెస్ స్టేటస్ రిపోర్ట్

**- నిరుద్యోగం, ద్రవ్యోల్బణం వంటి అంశాల ప్రస్తావన**

**- మాజీ ఆర్థిక మంత్రి పి చిదంబరం విడుదల**

**న్యూఢిల్లీ, జనవరి30 (నినాదం న్యూస్) :** 2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ ఫిబ్రవరి 1న కేంద్రం బడ్జెట్ ప్రవేశపెట్టనున్న వేళ కాంగ్రెస్ పార్టీ ఓ నివేదికను విడుదల చేసింది. ఆర్థిక వ్యవస్థ విషయంలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును తప్పుబడుతూ 'రియల్ స్టేట్ ఆఫ్ ది ఎకానమీ 2025' పేరిట నివేదికను పార్టీ విడుదల చేసింది. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం వంటి అంశాలను ప్రస్తావించింది. మాజీ ఎంపీ రాజీవ్ గౌడ, ఆయన బృందం రూపొందించిన ఈ నివేదికను పార్టీ కేంద్ర కార్యాలయంలో కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఆర్థిక మంత్రి పి చిదంబరం విడుదల చేశారు. ఆర్థిక వ్యవస్థ గురించి పలు కీలక వ్యాఖ్యలు చేశారు.దేశంలో యువతకు తగిన ఉద్యోగావకాశాలు లేవని, ద్రవ్యోల్బణం పెరుగుతోందని మాజీ ఆర్థికమంత్రి చిదంబరం వ్యాఖ్యానించారు. ఆదాయంలో అసమానతలు పెరుగుతున్నాయంటూ అసహనం వ్యక్తం చేశారు. 'ఆర్థిక వ్యవస్థ మందగమనంలో ఉంది. దాన్ని మనం తిరస్కరించలేం. దీన్ని మార్చేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టవచ్చు. గతేడాదితో పోలిస్తే వృద్ధి మరింత క్షీణించవచ్చు' అని ఆయన అన్నారు. ఖాళీ పోస్టులు మాత్రమే భర్తీ చేస్తున్నారని, కొత్తగా ఉద్యోగ సృష్టి జరగడం లేదని పేర్కొన్నారు. 'ఆహారం, విద్య, ఆరోగ్య సంరక్షణ ద్రవ్యోల్బణం రెండంకెల్లో ఉంది. 2- 3 ఏళ్ల నుంచి ద్రవ్యోల్బణం పెరుగుతూనే ఉంది. ఆదాయం అసమానతలు ఎక్కువగా ఉన్నాయి. ధనికులు, పేదల మధ్య అంతరం పెరుగుతోంది. దీన్ని ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ఏ చర్యలూ చేపట్టలేదు' అని చిదంబరం విమర్శించారు. దేశ వాస్తవ ఆర్థిక స్థితిని తెలియజేసే ఉద్దేశంతోనే ఈ నివేదికను రూపొంచినట్లు చిదంబరం చెప్పారు.

## ప్రయాగ్ రాజ్‌లో అర్వింద్, ధన్ పాల్ ఫ్లెక్సీలకు జలాభిషేకం




నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 30 (నినాదం న్యూస్) : ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ లోని త్రివేణి సంగమంలో నిజామాబాద్ జిల్లా ఎంపీ ధర్మపురి అరవింద్, అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సర్యనారాయణ గుప్త ఫ్లెక్సీలకు 27వ డివిజన్ బీజేవైఎం నాయకులు సుంకరి రాజశేఖర్ ఆధ్వర్యంలో యువకులు జలాభిషేకం చేశారు. ఇందూరు రైతులకు పసుపు బోర్డు హామీ నిలబెట్టుకున్న ఎంపీ అర్వింద్, నిజామాబాద్ నగర అభివృద్ధికి కృషి చేస్తున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారా యణ గుప్త, పసుపు బోర్డు చైర్మన్ గా నియామకమైన పల్లె గంగారెడ్డిలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుంకరి రంజిత్, కార్తీక్, దిలీప్, సుధాకర్ లు పాల్గొన్నారు.

## మైలారం పాఠశాలలో గాంధీజీ వర్ధంతి వేడుకలు



ఆళ్లపల్లి జనవరి 30 నినాదం న్యూస్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక మైలారం పాఠశాలలో మహాత్మ గాంధీజీ వర్ధంతిని పురస్కరించుకొని పాఠశాల ఆవరణంలో గాంధీజి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. పిల్లలకు గాంధీ చేసిన మంచి పనులు గురించి సత్యం, అహింస అనే ఆయుధలతో స్వాతంత్రయం స్వగ్రామం ముందుకు నడిపిన మహాత్మాగాంధీజి అని అనేక ఉద్యమాలు చేసి, ఎన్నో గొప్ప పోరాటాలు చేసి భారత దేశానికి జాతి ఫిథా అయ్యాడని చెప్పారు. రెండు నిముషాలు మౌనం పాటించి శర్ధాంజలి ఘటించారి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయులు జి.కుమార్ రాజా విద్యార్థులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీజీ మీరైనా ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పండి

- బిఆర్ఎస్ నాయకుల వినూత్న నిరస
- ముఖ్యమంత్రికి బుద్ధి చెప్పి 420 హామీలను అమలు చేయాలని వినతి
- మోసపూరిత హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసింది
- గ్రామ ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు
- మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు



దమ్మపేట, జనవరి 30 (నినాదం న్యూస్): తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సూచనలతో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసి 420 రోజులైనా హామీలు అమలు చేయకపోవడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలను అమలు చేసే బుద్ధి ఇవ్వాలని స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి అశ్వరావుపేట నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, హామీల అమలు పక్కనపెట్టి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారన్నారు. కెసిఆర్ హయాంలో 6,47,479 నూతన రేషన్ కార్డులు మంజూరు చేసామని, కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలు ఇచ్చి రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని, రాష్ట్ర ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు జిల్లా మాజీ అధ్యక్షులు రావు జోగేశ్వరరావు, నియోజకవర్గ నాయకులు ధారాయుగందర్, మండల ప్రధాన కార్యదర్శి దొడ్డ రమేష్, మాజీ సర్పంచ్ ఉయ్యాల చిన్న వెంకటేశ్వర్లు, అబ్దుల్ జిన్నా, యువజన విభాగ ప్రధాన కార్యదర్శి యార్లగడ్డ శ్రీను, ఆళ్ల జంగం, రూప రాంబాబు తదితరులు పాల్గొన్నారు.


## విద్యార్థులకు చదువుతో పాటు క్రీడల్లో భాగస్వామ్యం కావాలి

- జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్
- నిర్మల హృదయ పాఠశాలలో అట్టహాసంగా 64వ క్రీడ వార్షికోత్సవం



నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 30 (నినాదం న్యూస్ ) : విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని జిల్లా కలెక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నిర్మల హృదయ హైస్కూల్లో గురువారం 64వ క్రీడ వార్షికోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ప్రెసిడెంట్ సెయింట్ ఆన్స్ రెవరెండ్ సిస్టర్ జపమాల వట్టి, ప్రత్యేక ఆహ్వానితులు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఉమెన్ సేఫ్టీ వింగ్ లావణ్య నాయక్,సెయింట్ ఆన్స్ ఫార్మర్ సుపీరియర్ జనరల్ సింగారెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి పి అశోక్, నిర్మల హృదయ పాఠశాల కరస్పాండెంట్ రెవరెండ్ సిస్టర్ నిర్మల, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ సరిత, సిస్టర్ సురేఖ లు హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు క్రీడలు చదువుతోపాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని ఆయన అన్నారు. విద్యార్థులకు జీవితంలో చదువుతోపాటు క్రీడలు భాగస్వామ్యంగా ఎంచుకునేటట్లు తమ తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహించాలని ఆయన సూచించారు. ఎన్నో ఉపయోగాలు క్రీడల వలన ఎన్నో ఉపయోగాలు ఉంటాయని మానసిక ఉల్లాసంతో పాటు శరీర దారుణ్యాన్ని పెంపొందిస్తాయని క్రీడలు జీవితంలో భాగస్వామ్యం కావాలని అన్నారు. నిజామాబాద్ జిల్లా క్రీడాకారులు గ్రామీణ స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయికి జిల్లా పేరు ప్రఖ్యాతలను ప్రపంచ స్థాయిలో నిలబెట్టారని ఆయన కొనియాడారు. మనకెంతో గత 25 సంవత్సరాల క్రితము ఇదే పాఠశాలలో చదువుకొని ఉన్నత స్థాయి పదవిలో కొనసాగుతూ ఈ వార్షికోత్సవానికి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరు కావడం గర్వకారమని అన్నారు. ఆమెను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**




పాఠశాలలో క్రీడా వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అతిథులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పాఠశాల సిబ్బందికి ఉపాధ్యాయులు సిబ్బందిని కరస్పాండెంట్ నిర్మల అభినందించారు. అనంతరము క్రీడలలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు సెయింట్ ఆన్స్ చర్చ్ ఫాదర్ మాదాను జోసఫ్ చేతుల మీదుగా అవార్డులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎడ్యుకేషన్ అధికారి ఆర్పిఎం గౌడ్, బార్ కౌన్సిల్ అధ్యక్షులు రాజేందర్ రెడ్డి, ప్రభుత్వ కళాశాల ప్రొఫెసర్ ఫరీదా, ఇండిగో ఎయిర్లైన్స్ పైలట్ కుష్బూ సాబో, ఫిదా ఫిదా సినిమా లటి శరణ్య ప్రదీప్, రిటైర్డ్ జిల్లా క్రీడల అధికారి ప్రసాద్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అన్ని రంగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- సీఎం రేవంత్ రెడ్డి అబద్ధాలతో కాలం వెళ్లదీస్తున్నారు
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 30 (నినాదం న్యూస్) : అన్ని రంగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, అబద్ధాలతో సీఎం రేవంత్ రెడ్డి కాలం వెళ్లదీస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. గురువారం నిజామాబాద్ జిల్లాలో ఎమ్మెల్సీ కవిత విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనతో రాష్ట్రంలో భయంకరమైన రోజులు వచ్చాయని , కాంగ్రెస్ పార్టీ దుష్పరిపాలన వల్ల తెలంగాణ వందేళ్లు వెనక్కివెళ్లి పరిస్థితి తలెత్తిందని అన్నారు.అబద్ధం అద్దం ముందు నలబడితే రేవంత్ రెడ్డి బొమ్మ కనబడుతుందని ఎద్దేవా చేశారు. ప్రజలను మభ్యపెట్టి ఎక్కువకాలం పరిపాలించలేరని స్పష్టం చేశారు. అలవిగాని హామీలిచ్చి ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని విమర్శించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలిసీ తెలియక హామీలిచ్చామని స్వయంగా అసెంబ్లీ స్పీకర్ గుర్తు చేశారు అన్నారు. 130 ఏళ్ల చరిత్ర ఉన్నదని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ ప్రజలను ఎలా మోసం చేస్తుందని ప్రశ్నించారు. చేతిలో ఎర్రబుక్కు పట్టికొని దేశమంతా తిరిగే రాహుల్ గాంధీ తెలంగాణ పరిస్థితులపై ఎందుకు మాట్లాడడం లేదని నిలదీశారు. ఇటీవల గ్రామ సభల్లో ప్రజలు ప్రభుత్వంపై తిరుగుబాటు చేశారని చెప్పారు. రైతు భరోసా, రేషన్ కార్డులు ఎవరికి ఇస్తున్నారో అర్థంకాని పరిస్థితి ఏర్పడిందని, సచివాలయంలో ఏసీ గదుల్లో కూర్చొని తయారు చేసిన లబ్ధిదారుల జాబితాను గ్రామాల్లోకి తీసుకొచ్చి చదువుతున్నారని వివరించారు. ప్రజలు, బీఆర్ఎస్ కార్యకర్తలు అధికారులను నిలదీస్తే అది తుది జాబితా కాదని మాటమారుస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ తమ కార్యకర్తలకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, రేషన్ కార్డులు ఇచ్చే ఆలోచనతో ఉందని అనుమానం వ్యక్తం చేశారు.నిజామాబాద్ జిల్లాకు నీళ్లిచ్చే కాళేశ్వరం ప్యాకేజీ 21 పనులు పూర్తి చేయని చేతగాని ప్రభుత్వం అని ధ్వజమెత్తారు. 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలను స్కూటీలు ఏమైయ్యాయని అడిగారు అన్నారు.ఎల్లారెడ్డి పాఠశాలలో విషాహారం తిని విద్యార్థులు అస్వస్థతకు గురికావడం బాధాకరమన్నారు. పసుపు పంట మార్కెట్ కు వస్తున్న నేపథ్యంలో కనీస మద్దతు ధర ప్రకటించడానికి కేంద్రంలోని బీజేపీ సర్కార్ తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ చొరువ తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విలేఖరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బాజీరెడ్డి గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో ఘనంగా గాంధీజీ వర్ధంతి సభలు




మణుగూరు జనవరి30 (నినాదం న్యూస్) : మహాత్మా గాంధీజీ వర్ధంతి సభలను మణుగూరులో గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు క్యాంప్ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆయన ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శాంతి దూత బాపూజీ మహాత్మా గాంధీజీ సేవలు ఈ దేశం ఎన్నటికీ మర్చిపోదని స్థిర స్థాయిగా నిలిచిపోతుందని ఆయన అన్నారు. శాంతికి అహింసకి మారుపేరుగా నిలిచిన మహాత్ముడి ఆశయాలు అడుగుజాడలను నేటి యువత అనుసరించాలని అని పేర్కొన్నారు. దేశంలో శాంతి నేలకొల్పాలని బ్రిటిష్ పాలకుల అరాచకాలకు వ్యతిరేకంగా పోరాడిన మహాత్ముడిని అత్యంత దారుణంగా గాడ్సే అనే సైనికుడు కలిసి చంపడం యావత్ దేశం దుర్భంతికి గురైందని ఆయన అన్నారు. బ్రిటిష్ పాలకుల అరాచకాలను ఎదిరిస్తూ శాంతియుతంగా అహింసా పద్ధతిలో నిరసన వ్యక్తం చేసిన మహాత్ముడిని బ్రిటిష్ పాలకులు దారుణంగా చంపడం దేశంలో తిరుగుబాటు మొదలైనట్లు ఆయన పేర్కొన్నారు. దేశంలో ప్రజల్లో వచ్చిన తిరుగుబాటుతో మరింత ఒత్తిడికి గురైన బ్రిటిష్ పాలకులు ఈ దేశాన్ని వదిలి మన రాజ్యాధికారాన్ని మనకి అప్పజెప్పి వెళ్ళిపోవడం జరిగిందని అన్నారు. 1948 జనవరి 30న మహాత్ముడు ని గాడ్సేనే సైనికుడు కాల్చి చంపడాన్ని తిరుగుబాటును ప్రకటించారు. దీంతో మన దేశాన్ని వదిలి బ్రిటిష్ పాలకులు వెళ్లిపోవడం జరిగిందని అన్నారు. గాంధీజీ మరణం భూమి ఆకాశమున్నంతసేపు మానవుల మధ్య మహాత్ముడి సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని అని పేర్కొన్నారు. మహిళా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గాంధీజీ వర్ధంతి సభలు..... రేణుక చౌదరి మహిళా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాత్మా గాంధీజీ వర్ధంతి సభలు ఘనంగా నిర్వహించారు. మహిళా కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మహిళా కాంగ్రెస్ పార్టీ నేతలు సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గాంధీజీ సేవలు ఈ దేశం ఉన్నంతవరకు ప్రజల మధ్య నిరంతరం ఆయన సేవలు నిలిచిపోతాయని వారు పేర్కొన్నారు. బ్రిటిష్ వారి అరాచక పాలన నుంచి ఈ దేశానికి విముక్తి కలిగించిన మహాత్మా గాంధీ సేవలు ముందు తరాలకు కూడా ఉపయోగపడాలని వాళ్ళ ఆకాంక్షించారు. ఆయన చూపిన శాంతి మార్గాలు ఆయన అహింస శాంతి నేటి యువతకు కూడా గొప్ప ఆయుధంగా మిగిలిన ఉన్నదని వారుపేర్కొన్నారు. స్వతంత్రానికి ముందు బ్రిటిష్ పాలకుల సాగిస్తున్న రాజధానికి ఎంతోమంది యువకులు మహిళలు మేధావులు తుపాకు తూటాలకు బలైపోయారని వారు పేర్కొన్నారు. అయినా బ్రిటిష్ పాలకులకు మహాత్మా గాంధీజీ బాపూజీ శాంతి మార్గాన్ని ఎంచుకొని అహింస మార్గాన్ని విడిచిపెట్టి ఎదురుండి పోరాడారని వారు పేర్కొన్నారు. బ్రిటిష్ పాలకుల రాక్షస పాలనకు గాంధీజీ ని అనేకసార్లు జైలు పాలు చేసి హింసించిన గాంధీజీ శాంతి మార్గాన్ని విడిచిపెట్టలేదని వారు పేర్కొన్నారు. ఇంతటి మహోన్నత వ్యక్తి యావత్ భారతదేశం భూమి ఆకాశం ఉన్నంతసేపు గాంధీజీ పేరుని మరవరని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ నూరుద్దీన్ మిర్యాల భాస్కర్ మాధవరెడ్డి సత్యనారాయణ మహిళా కాంగ్రెస్ నేతలు సరోజిని షబానా రేణుక సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మర్కోడు టు రేగళ్ల అటవీ మార్గానికి రోడ్డు నిర్మాణం చేపట్టాలి

- అటవీ అనుమతుల పేరుతో రోడ్డు ఆపడం సరికాదు
- గిరిజన ఆదివాసి ప్రజలు ఇబ్బందులు
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్



ఆళ్లపల్లి, జనవరి30 (నినాదం న్యూస్) : మర్కోడు నుంచి కరకగూడెం వరకు రహదారి నిర్మించి ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, గురువారం మండల పరిధిలోని మర్కోడులో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ... అటవీ అనుమతుల పేరుతో రోడ్డు నిర్మాణం ఆపడం వల్ల నిత్యం అటువైపు తిరిగే ప్రయాణికులు, గిరిజన ప్రజలు రవాణా సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు, ప్రభుత్వం మైనింగ్ కార్యకలాపాల కోసం అభయారణ్యంలో ఉన్న వందల ఎకరాలు అటవీ భూములను ఇస్తున్నారని అన్నారు, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి మాత్రం అటవీ అనుమతుల పేరుతో రోడ్డు నిర్మాణం అడ్డుకోవడం సరికాదని అన్నారు, ఏజెన్సీ జిల్లాల్లో అనేక చోట్ల రోడ్డు నిర్మాణాలు ఆగిపోయాయని విమర్శించారు,గతంలో ఖమ్మం నుంచి కరకగూడెం వరకు బస్సు సౌకర్యం ఉండేదని అన్నారు, ప్రభుత్వం వెంటనే స్పందించి అటవీ హక్కుల చట్టం 2006 ప్రకారం గిరిజనుల ఉమ్మడి హక్కులు కల్పించి రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు, తదనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... నూతనంగా ఏర్పాటైన ఆళ్లపల్లి మండలంలో గిరిజన,గిరిజనేతర ప్రజలు పోడు భూములు సాగు చేసుకుంటూ జీవిస్తున్నారని ఆ భూములకు కరెంట్ సౌకర్యం, సాగునీటి బోర్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు, గిరిజనేతరులకు అటవీ హక్కుల చట్టం ప్రకారం హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు, అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఒకేసారి మంజూరు చేయాలని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు కనకయ్య,ఎజె రమేష్,రేపాకుల శ్రీనివాస్,అన్నవరపు సత్యనారాయణ,లిక్కి బాలరాజు,మండల నాయకులు బొమ్మల కనకరాజు,ముసలి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అబద్ధాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసింది

- అటకెక్కిన ఆరు గ్యారెం టీలు
- భరోసా లేని రైతు భరోసా
- నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల



నిజామాబాద్ ప్రతినిధి, జనవరి30 (నినాదం న్యూస్) : రాహుల్ గాంధీ తెలంగాణ యువతకు హామీ ఇచ్చి 420 రోజులు గడిచిన సందర్భంగా గురువారం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని మహాత్మా గాంధీ విగ్రహాలకు నివాళులర్పించి వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు గణేష్ బిగాల గాంధీ చౌక్ లోని గాంధీ విగ్రహానికి నివాళులర్పించి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ ఎన్నో అలవిగాని హామీలను ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసిందన్నారు. డిక్లరేషన్ల పేరుతో ,హామీల పేరుతో,గ్యారంటీల పేరుతో 420 బూటకపు హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందన్నారు. వంద రోజుల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని చెప్పి 420 రోజులైనా హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. 6 గ్యారెంటీ ల పేరుతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను ముప్పతిప్పలు పెడుతున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి తో పాటు కాంగ్రెస్ నేతలంతా అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదంటూ అబద్ధాలు చెబుతున్నారు. తెలంగాణ యువతకు రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి రాహుల్ గాంధీ మోహం చాటేసారని, ఇక్కడున్న రేవంత్ ప్రభుత్వం మాత్రం ఉద్యోగాలు ఇవ్వండని అడిగిన నిరుద్యోగులను తీవ్రంగా కొట్టి జైల్లో వేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొచ్చి 420 రోజులు దాటుతున్న నాలుగో వంతు ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని, మా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 2 లక్షలకు పైగా ఉద్యోగాలు ఇచ్చామన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో ఇచ్చిన నోటిఫికేషన్స్ ని,కోట్ల ప్రజా ధనంతో సభలు పెట్టి తామే ఇచ్చినట్టు అబద్ధాలు పలికి ఇప్పటి వరకు వారికీ జాయినింగ్ ఆర్డర్స్ కూడా ఇవ్వలేదన్నారు. కెసిఆర్ ప్రభుత్వం కళ్యాణ్ లక్ష్మి రూ. లక్ష 116 రూపాయలు ఇస్తే . కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలనే ఉద్దేశంతో వాటితో పాటు తులం బంగారం ఇస్తానని చెప్పి సంవత్సరం గడిచిన ఇప్పటివరకు ఒక్క కళ్యాణ లక్ష్మి కూడా ఇవ్వలేదన్నారు. ఈ కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం చిన్న భిన్నం అవుతుంది. ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ నగర మేయర్ దండు నీతు కిరణ్,మాజీ నుడా చైర్మన్ చామకూర ప్రభాకర్ రెడ్డి,నగర అధ్యక్షులు సర్ప రాజు,సత్యప్రకాశ్,దండు శేఖర్,నవీద్ ఇక్బాల్,మాజీ కార్పొరేటర్లు,నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## అనాథ శవానికి అంత్యక్రియలు చేసిన అన్నం ఫౌండేషన్



ఖమ్మం, జనవరి30 (నినాదం న్యూస్) : అనాథ శవానికి అన్నం ఫౌండేషన్ సభ్యులు గురువారం అంత్యక్రియలు నిర్వహించారు. ఖమ్మం నగరంలోని ప్రభుత్వ వైద్యశాల లో ఇటీవల 40 సంవత్సరాల మగ వ్యక్తి దీర్ఘకాల చికిత్స పొందుతూ మృతి చెందగా మార్చురీ లో భద్రపరిచిన వైద్య సిబ్బంది వైద్యశాల సిబ్బంది ఓపి పోలీసుల సమాచారం మేరకు అన్నం ఫౌండేషన్ ఓపి పోలీసులు వైద్యశాల సిబ్బంది సమక్షంలో మృతదేహాన్ని మార్చురీ నుండి స్వాధీనం చేసుకొని తెల్ల వస్త్రము పూలదండలతో గౌరవించి నగరంలోని బల్లేపల్లి వైకుంఠ ధామానికి తరలించి దహన సంస్కారం చేసిన అన్నం ఫౌండేషన్ ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు తో పాటు సిబ్బంది పాల్గొన్నారు


## వారసత్వ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్న రైస్ మిల్లర్స్ నేత

- ప్రశ్నించినందుకు తనపై దాడికి పాల్పడిన దయానంద్ గుప్తా పై చర్యలు తీసుకోవాలి
- విలేకరుల సమావేశంలో బాధితురాలు తులసి ఆరోపణ




నిజామాబాద్ ప్రతినిధి, జనవరి30 (నినాదం న్యూస్) : వారసత్వంగా వస్తున్న తమ భూమిని అక్రమంగా కబ్జా చేయడమే కాకుండా ప్రశ్నించిన తమపై దౌర్జన్యంగా దాడి చేసి గాయపరిచిన రైస్ మిల్లర్స్ నేత దయానంద్ గుప్తా పై చర్య తీసుకోవాలని బాధితురాలు గోపు తులసి ఆరోపించారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. తమకు వంశపారంపర్యమైన అత్తమామల ఆస్తి భూమి సర్వే నెం 3191/అ అందులో 32 గుంటల వ్యవసాయ భూమికి తాము సంపూర్ణ హక్కు దారులం అన్నారు. ఎంతో కాలం నుండి తమ భూమిని తామే సాగు చేసుకుంటూ జీవిస్తున్నామని కానీ న్యూ హౌసింగ్ బోర్డ్ గౌతమ్ నగర్ కు చెందిన దయానంద్ గుప్తా అనే వ్యక్తి తమ యొక్క వ్యవసాయ భూమిని అక్రమంగా ఆక్రమించుకొనుటకు ప్రయత్నం చేస్తున్నారని ఆమె ఆరోపించారు. కబ్జా చేస్తున్న విషయం తెలుసుకొని తాము అక్కడికి వెళ్లి అతన్ని ప్రశ్నించగా, అతని అనుచరులతో తమ పైన దౌర్జన్యంగా దాడి చేసి గాయపరిచారని, వారు చేసిన దాడి వల్ల తనకు తీవ్ర గాయాలయ్యాయన్నారు. దీనిపై ఫిర్యాదు చేసేందుకు సంబంధిత మూడవటౌన్ పోలీస్ స్టేషన్ కు వెళితే తమ ఫిర్యాదును స్వీకరించకుండా దయానంద్ గుప్తా తన అధికారాన్ని ఉపయోగించారని ఆమె విమర్శించారు. దీంతో త్రీ టౌన్ పోలీసులు తమ ఫిర్యాదును స్వీకరించలేదన్నారు. పోలీసుల నిర్లక్ష్య వైఖరి నిరసిస్తూ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామనడంతో చివరకు ఎస్సై స్పందించి గురువారం తమ ఫిర్యాదును స్వీకరించడం జరిగిందన్నారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, పోలీస్ ఉన్నతాధికారులు స్పందించి తమపై దౌర్జన్యంగా దాడి చేసిన దయానంద్ గుప్తా అతని అనుచరుల పై చర్య తీసుకోనీ తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో విజేత మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు విజయలక్ష్మి, అనిత సుజాత పూజ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాలలో ఘనంగా 'మాస్టర్ చెఫ్' వేడుకలు



నిజామాబాద్ ప్రతినిధి, జనవరి30 (నినాదం న్యూస్) : ఆర్మూర్ పట్టణంలోని నారాయణ పాఠశాలలో మాస్టర్ చెఫ్ వేడుకలని ఘనంగా జరుపుకున్నామని పాఠశాల ప్రిన్సిపల్ రజని కుమారి తెలిపారు. ఈ వేడుకలో పిల్లలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. రుచికరమైన, ఆరోగ్యకరమైన పదార్థాలను తయారుచేశారు. పిల్లలు వారు తయారుచేసిన పదార్థాలను ఎలా తయారు చేశారో చక్కగా వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర నారాయణ విద్యాసంస్థల జీఎం గోపాల్ రెడ్డి, డీజీఎం వెంకట రమణ రెడ్డి, ఏజీఎం శివాజీ, జోనల్ కో- ఆర్డినేటర్స్, వైస్ ప్రిన్సిపల్స్, డీన్, ఏవో, పాఠశాల ఉపాధ్యాయక బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కుష్టు నిర్మూలనపై అవగాహన ర్యాలీ

### -డాక్టర్ గుగులోత్ రవి



**డోర్నకల్ /మరిపెడ జనవరి 30(నినాదం న్యూస్):**మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ వర్ధతి సందర్భంగా జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలనా పక్షోత్సవాలలో భాగంగా జాతీయ రహదారి పై ర్యాలీ మరియు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ రోజు నుండి ఫిబ్రవరి 13వరకు జరిగే కుష్టు వ్యాధి సర్వే గురించి అవగాహనా సదస్సు మరియు అదేవిధంగా కుష్టు వ్యాధి గ్రస్తులపై వివక్ష చూపబోమని ప్రతిజ్ఞ చేయడం జరిగింది.వైద్యాధికారి డాక్టర్ రవి మాట్లాడుతూ కుష్టు వ్యాధి గాలి ద్వారా మరియు సన్నిహిత సాన్నిధ్య వల్ల ఒకరి నుండి ఒకరికి మైక్రో బాక్టీరియా లేప్రే మరియు మైక్రో బాక్టీరియా లేపరోమాటుస్ అనే బాక్టీరియా వలన వ్యాపిస్తుందని, వ్యాధి ప్రారంభ దశలో,ఎటువంటి అంటు వ్యాధులు లక్షణాలను చేపించకుండా 5 నుండి 20ఏళ్ళు ఉంటుంది.వ్యాధి లక్షణాలు చర్మం మీద కందిన లేదా రంగు మారిన మచ్చలు,స్పర్శ లేకపోవడం,చర్మం పై బొడిపెలు, పొడిబారిన మరియు గట్టిబడిన చర్మం,కనురెప్ప వెంట్రుకలు మరియు కనుబొమ్మలు పూర్తిగా లేదా పాక్షికంగా దెబ్బ తినడం,చేతి వేళ్ళు, కాలివేళ్ళు చిన్నగా అవడం,కండరాల బలహీనత, నరాల,శ్వాసనాళ క్షీణత ఉంటాయని,వ్యాధి ని త్వరగా గుర్తించి 6నుండి 12 నెలల వరకు చికిత్స తీసుకుంటే త్వరగా కోలుకోవచ్చని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో డాక్టర్ స్వామి,హెల్త్ సూపెర్వైసోర్స్ కృష్ణ, సుదర్శన్, ఆచార్యులు, లక్ష్మి,పల్లె దవాఖాన సిబ్బంది సాయి శ్రీ, సిరి, సతీష్, ఉపేంద్ర, సరిత, అఖిల, తరణి,ఎ ఎన్ ఏం హెల్త్ అసిస్టెంట్ వీరయ్య, ప్రవీణ్,ఆశ ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## వ్యాధుల నియంత్రణపై కళాజాత



**మహాముత్తారం, జనవరి 30 (నినాదం న్యూస్):**గ్రామాల్లో వ్యాధుల నియంత్రణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తెలంగాణ సాంస్కృతిక సారధి సెగ్గెం శిరీష కళాబృందం కళాజాత ద్వారా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం, జిల్లా కలెక్టర్, డిపిఆర్వో, డిఎంహెచ్ఒ ఆదేశాల మేరకు గిరిజన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గ్రామాలలో క్షయ నివారణ, కుష్టు నివారణ, మాతా శిశు సంరక్షణ, వ్యాధి నిరోధక టీకాలు, క్రిమి కీటకాల ద్వారా సంక్రమించే వ్యాధులు, రక్తహీనత, హెచ్ఐవి, ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవాలు, వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కళాబృందం కళాజాత నిర్వహించారు. ఇందులో బాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలోని కొత్త రేగులగూడెం, స్తంభంపల్లి (పీకే) గ్రామాలలో కళాబృందం కళాజాత నిర్వహించి పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు సెగ్గెం శిరీష, జాడి సుమలత, గడ్డం నాగమణి, కాస స్వాతి, పులి రాధిక, ఓనపాకల కుమార్, ఆత్మకూరి మహేందర్, కమ్మల ప్రవీణ్ కుమార్, చీకట్ల శంకర్, చిలుముల మధుబాబుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనలో అర్హులకు సంక్షేమ ఫలాలు


- పథకాల అమలుపై బీఆర్ఎస్ దుష్ప్రచారాలే
- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకన్న



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** ప్రజాపాలనలో అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమఫలాలు అందుతాయని బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకన్న, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండీ అయూబ్ ఖాన్ అన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జారీ చేసిన సందర్భంగా ముళ్లకట్ట రాంపూర్ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులచిత్రపటాలకు ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాపాలనలో గూడు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు,.గ్రామసభలో అర్హులను స్వయంగా ప్రజల సమక్షంలో ప్రజానిర్ణయం ద్వారా ఎంపిక చేసినట్లు వారు వివరించారు. పదేళ్ల తరువాత తొలిసారిగా రేషన్ కార్డులు జారీ, పథకాల లబ్ది అర్హులైన లబ్దిదారులకు చేరడంతో బీఆర్ఎస్ పార్టీ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని, నిజమైన లబ్దిదారులకు లబ్ది చేరడంతో ఆయా గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు వారు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ నాయకుల అసత్య ప్రచారాలు నమ్మకూడదని, అర్హులైన లబ్ధిదారుల ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు చేరుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ డైరక్టర్ వసంత శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల చిన్న ఎల్లయ్య, దేవులపల్లి విజయ్ కుమార్, జిల్లా యూత్ కార్యదర్శి ఎండీ గౌస్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డొంగిరి మధు, మండల నాయకులు ఉమ్మగాని రమేష్, మండల సహాయ కార్యదర్శి ఈసం జనార్ధన్,మండల ఎస్టీ సెల్ సహాయ కార్యదర్శి సోనప కిరణ్, గ్రామ కమిటీ అధ్యక్షులు కొండగొర్ల శ్రీనివాస్, తోలం అర్జున్, జాడి సత్యనారాయణ, కొండగొర్ల నరసింహులు, డొంగిరి ప్రకాష్,మాదరి రాంబాబుతో పాటు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## కాజీపేటలో బస్టాండ్ నిర్మాణానికి చొరవ చూపండి

- రైల్వే స్టేషన్ సమీపంలో ఖాళీ ఎకరం భూమిని కేటాయించండి
- డీఆర్ఎంకు ఎమ్మెల్యే నాయిని, ఎంపీ కావ్య వినతి
- సానుకూలంగా స్పందించిన సికింద్రాబాద్ డివిజనల్ రైల్వే మేనేజర్



**వరంగల్ బ్యూరో, (నినాదం న్యూస్):** కాజీపేట ఆవరణలో నూతన బస్టాండ్ ఏర్పాటుకు అధికారులతో కలిసి ఇటీవల స్థల పరిశీలన చేశామని, కాజీపేట రైల్వే స్టేషన్ సమీపంలోని ఖాళీగా ఉన్న 1 ఎకరం రైల్వే భూమిని ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణానికి కేటాయించాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ ఎంపీ కడియం కావ్య కోరారు. ఈమేరకు సికింద్రాబాద్ రైల్ నిలయంలో దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ భరతేష్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. కాజీపేటలో నూతన బస్టాండ్ ఏర్పాటు చేస్తే వ్యాపారవేత్తలు, ఉద్యోగులు, విద్యార్థులు, చిన్న తరహా పరిశ్రమల వారి రోజువారీ ప్రయాణానికి చాలా ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేసారు. ఇటీవల ఏడీఆర్ఎం , జిల్లా కలెక్టర్, మున్సిపల్, ఆర్టీసీ రీజనల్ మేనేజర్‌తో కలిసి కాజీపేట రైల్వేస్టేషన్ సమీపంలో ఖాళీగా ఉన్న రైల్వే భూమిని గుర్తించామని పేర్కొన్నారు. కాజీపేటలో బస్ స్టేషన్ నిర్మాణానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా రైల్వే సికింద్రాబాద్ డివిజనల్ రైల్వే మేనేజర్ సానుకూలంగా స్పందిస్తూ రైల్వే బోర్డుకి ప్రతిపాదనలను పంపుతున్నామని తెలిపారు.

## కుష్టువ్యాధి నివారణపై అవగాహన



**మహాముత్తారం, (నినాదం న్యూస్):**జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం దొబ్బలపాడ్‌లోని తెలంగాణ ప్రభుత్వ మోడల్ స్కూల్, కళాశాలలో జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని స్పర్శ్ లెప్రసీపై అవగాహన సదస్సు నిర్వహించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అవగాహన సదస్సుల్లో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.మండల ఆరోగ్య కేంద్రం డాక్టర్‌లు సందీప్, దీప్తి, మమత, విద్యాసాగర్, సీహెచ్ఓ మంజుల, ప్రిన్సిపాల్ రవి పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో జర్నలిస్టుల పాత్ర గొప్పది

- ఐజేయూ డైరీని ఆవిష్కరించిన ఎమ్మెల్యే సత్యనారాయణ రావు



**భూపాలపల్లి, జనవరి 30 (నినాదం న్యూస్):**నిత్యం ప్రజా సమస్యలను వెలికితీస్తూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిల గొప్ప పాత్రను జర్నలిస్టులు పోషిస్తున్నారని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ...ప్రజాస్వామ్యంలో పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారిదిగా పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా జర్నలిస్టు మిత్రులు పనిచేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జర్నలిస్టు మిత్రులను కోరారు.దేశంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం పోరాడే అతిపెద్ద యూనియన్ ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ అని అలాంటి జర్నలిస్టులను కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా కాపాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా అధ్యక్షులు క్యాతం సతీష్ కుమార్, కార్యదర్శి సామంతుల శ్యాం, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ విజయ్, రాష్ట్ర హెల్త్ కమిటీ మెంబర్ సామల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో పాటు జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ కిరణ్ కారే లు యూనియన్ డైరీని ఆవిష్కరించారు. భూపాలపల్లి నియోజకవర్గంలో పనిచేస్తున్న జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలు కేటాయించాలని, భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణాన్ని చేపట్టాలని ఎమ్మెల్యే గారికి జిల్లా యూనియన్ నాయకులు వినతి పత్రాన్ని అందించడం జరిగిందని జిల్లా అధ్యక్షు,కార్యదర్శి లు క్యాతం సతీష్ కుమార్,శ్యామ్ తెలిపారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అతి త్వరలో భూపాలపల్లి ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయించడం జరుగుతుందని, ప్రెస్ క్లబ్ నిర్మాణం కోసం 35 లక్షల రూపాయలని కేటాయించడం జరిగిందని, భూపాలపల్లి నియోజకవర్గంలో ఇల్ల స్థలాలు రాణి జర్నలిస్టులకు అతి త్వరలో ఇండ్ల స్థలాలను కేటాయించడం జరుగుతుందని, తెలియజేయడం చాలా సంతోషము కరమైన విషయమని భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్,జిల్లా కార్యదర్శి సామంతుల శామ్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కుమార్ యాదవ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ విజయ్,రాష్ట్ర హెల్త్ కమిటీ మెంబర్ సామల శ్రీనివాస్ స జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్, చిట్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రాము, టెమ్జ్ అధ్యక్షులు సాంబయ్య, పూర్ణచందర్,రవి, సీనియర్ రిపోర్టర్ డాక్టర్ సమ్మయ్య గౌడ్, సర్వేశ్వరావు, చిరంజీవి, ఐలయ్య, రజినీకాంత్, మల్లేషమ్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ వినతి



**నర్సంపేట, జనవరి 30(నినాదం )**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నర్సంపేట మాజీ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం మహాత్మా గాంధీకి గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ నల్లా మనోహర్ రెడ్డి అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో అన్ని హామీలు అమలు పూర్తి చేస్తామని చెప్పి నేటికీ 420 రోజులు పూర్తయిన ఇచ్చిన 420 హామీలు అమలు కాలేదన్నారు.గాంధీ అడుగుజాడల్లో స్వరాష్ట్రాన్ని సాధించి, గాంధీ ఆశయాలే స్ఫూర్తిగా బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణను ప్రగతిపథంలో , సబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ఎన్నో మహత్మక కార్యక్రమాలు కేసీఆర్ నాయకత్వంలో చేపట్టారన్నారు.అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సరిగ్గా జనవరి 30న నేటికి 420 రోజులు పూర్తిచేసుకుంటోందన్నారు.మోసపూరిత వాగ్దానాలతో ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి ప్రతినిత్యం ప్రజలను వంచిస్తూనే ఉన్నారనిఆరోపించారు.ఎన్నికల్లో పంచిన గ్యారెంటీ కార్డుకు, ఇచ్చిన 420 హామీలకు పాతరేసి అటెన్షన్ డైవర్షన్ డ్రామాలతో కాలం వెళ్లదీస్తున్నారని పేర్కొన్నారు .ఇప్పటికైనా హామీలన్నీ హామలు చేయాలని మనోహర్ రెడ్డి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్టీయు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, పట్టణ కార్యదర్శి వేణుముద్దల శ్రీధర్ రెడ్డి, బండి రమేష్, మాజీ కౌన్సిలర్లు ఎండి పాషా, మండల శ్రీనివాస్, దేవోజు సదానందం, నాగిశెట్టి ప్రసాద్, రామసాయం సుధాకర్ రెడ్డి, బాణాల రాంబాబు, యువజన సంఘం పట్టణ కార్యదర్శి నాయని వేణు చందు, పైసా ప్రవీణ్,ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు కొమ్ముల కరుణాకర్, బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు పుల్లూరి స్వామి, వార్డు అధ్యక్షులు బీరం నాగిరెడ్డి, రాయరాకుల సారంగం, పెండ్యాల యాదగిరి, సంపంగి సాలయ్య, మద్దెల సాంబయ్య, రచ్చ రఘు, చుక్క అనిల్, మంద ప్రసాద్, పెండెం వెంకటేశ్వర్లు, విద్యార్థి విభాగము అధ్యక్షుడు దేవోజు హేమంత్ నల్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీకి మోకు దెబ్బ రమేష్ గౌడ్ నివాళులు



**నర్సంపేట, జనవరి 30(నినాదం ):** భారత స్వాతంత్ర సంగ్రామంలో అహింస, సత్యాగ్రహం అనే ఆయుధంతో భారత జాతిని ముందుండి నడిపించిన మహనీయుడు మహాత్మా గాంధీ అని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ అన్నారు. నల్లబెల్లి మండలం శనిగరం గ్రామంలో మహాత్మా గాంధీ 77 వ వర్ధంతి సందర్భంగా గాంధీ విగ్రహనికి మోకుదెబ్బ రమేష్ గౌడ్ గురువారం పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం రమేష్ గౌడ్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం అహింస అనే నూతన ఒరవడిని గాంధీ అవలంభించాడన్నారు. భారత దేశానికి స్వాతంత్రం రావాలంటే సత్యం, అహింస ఏకైక మార్గమని నిరూపించాడన్నారు. తన ప్రాణం పోయేంతవరకు అహింస మార్గాన్ని అనుసరించిన మహనీయుడని పేర్కొన్నారు. జాతిపిత అడుగు జాడల్లో ప్రతి ఒక్కరు నడిచి దేశాభివృద్ధికి పాటుపడాలని రమేష్ గౌడ్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో నాయకులు డా. పోగాకు రాజు కుమార్ గౌడ్,జనగాం మల్లయ్య గౌడ్, సుధాకర్ గౌడ్, రాజేందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

## బీసీ విద్యార్థి సమర శంఖారావం సభకు బయలుదేరిన విద్యార్థి శ్రేణులు



**నర్సంపేట, జనవరి 30(నినాదం న్యూస్ ):**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు రియేంబర్స్ మెంట్ స్కాలర్షిప్ లు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్ లో జరిగే బీసీ విద్యార్థి సమర శంఖారావం సభకు నర్సంపేట నుండి విద్యార్థులు గురువారం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి డేగల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రైవేటు యూనివర్సిటీలో సామాజిక రిజర్వేషన్లు అమలు చేయాలనే ప్రధాన డిమాండ్లు పరిష్కరించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ధర్నా చౌక్ ఇందిరా పార్కు వద్ద జరిగే బీసీ విద్యార్థుల సమర శంఖారావం సభకు విద్యార్థులు వెళుతున్నారన్నారు.నర్సంపేట నియోజకవర్గం నుండి వివిధ జూనియర్, డిగ్రీ ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులు, బీసీ సంక్షేమ సంఘం నాయకులు,బస్సు, నాలుగు వాహనాలలో బయలుదేరి వెళ్లడం జరిగిందని డ్యాగల శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ జిల్లా కార్యదర్శులు గాదెగోని బిక్షపతి గౌడ్, చెన్నూరి రవి ముదిరాజ్, నియోజకవర్గ నాయకులు మరుపల వీరస్వామి కురుమ, తిమ్మంపేట మండల నాయకులు కొలిపాక సుధాకర్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, పట్టణ కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్, యూత్ నాయకులు గోపగాని నాగరాజు, శీరంశెట్టి రాజేందర్, వేముల రాజేష్, మారపాక రమేష్, సారంగం విద్యార్థులు కాసోజు వంశీ, రావులర్ శివసాయి, కొత్తపల్లి లోకేష్,వడ్లాల శివదీక్షిత్, బైరి తేజస్వీ, వరకోటి సాయిచరణ్, తండ తరుణ్ కుమార్, పోగుల సిద్ధార్థ, సిలువేరు అభినవ్, మేడిగ సిద్ధార్థ సాయి పాల్గొన్నారు.

# విఓఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

- బీఆర్టీయు జిల్లా అధ్యక్షుడు యువరాజు


**విఓఏ లకు ఉద్యోగ భద్రత కల్పించాలి**

- బీఆర్టీయు జిల్లా అధ్యక్షుడు యువరాజు



**నర్సంపేట, జనవరి 30(నినాదం న్యూస్):**ఇంద్ర క్రాంతి పథకంలో పనిచేస్తున్న విఓఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలని,కనీస వేతన చట్టం ప్రకారం 26 వేలు వేతనాలు ఇవ్వాలని బీఆర్టీయు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు.విఓఏల ఖానాపురం మండల స్థాయి సమావేశం యూనియన్ అధ్యక్షురాలు కరుణ అధ్యక్షతన గురువారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బి ఆర్టియు జిల్లా అధ్యక్షుడు గోనే యువరాజు, యూనియన్ జిల్లా అధ్యక్షుడు పోలదాసరి రమేష్ హాజరై మాట్లాడుతూ వివో ఏ లను ప్రతి మూడు నెలలకు రెన్యువల్ చేసే పద్ధతిని తీసివేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు.పని ఒత్తిడి కారణంగా అనారోగ్యాలకు గురవుతున్నారని,అందుకు ప్రభుత్వం నుండి హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం మరియు ప్రమాద బీమా లాంటి కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. వీరికి ఇచ్చే వేతనాలు నేరుగా వివోఏల ఖాతాకే జమ చేయాలని డిమాండ్ చేశారు. ఆన్లైన్ డాటా ఎంటర్ చేయడానికి ప్రభుత్వమే ల్యాప్ టాప్ లు సరఫరా చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్టియు మండల అధ్యక్షుడు ఎస్కే అల్లావుద్దీన్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సరోజన కోశాధికారి శ్రీదేవి, నాయకులు నీరజ, మంజుల, రేణుక, రాధిక పాల్గొన్నారు.

# సాగు రైతులకే పట్టాలు ఇవ్వాలే...



**మహాముత్తారం, జనవరి 30(నినాదం):**జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం పెగడపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని 108, 109 సర్వే నంబర్‌లలో భూమిలో సాగు చేస్తున్న రైతులకే పట్టాలు ఇవ్వాలని పలు సంఘాల నాయకులు తహశీల్దార్ శ్రీనివాస్‌కు విన్నవించారు. సదరు సర్వే నంబర్‌లో ఉన్న భూముల్లో పెగడపల్లి, ప్రేమనగర్ గ్రామాలకు చెందిన వారు వ్యవసాయం చేసుకుంటున్న రైతుల భూములకు పట్టాలు ఇవ్వకుండా సాగులో లేని వారికీ పట్టాలు ఇచ్చారని తెలిపారు. ఈ విషయంపై గతంలో తహశీల్దార్, ఆర్డీఓ, కలెక్టర్‌లకు వినతిపత్రాలు అందజేసినా ఫలితం లేదని, సదరు వ్యక్తులు గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కీలక నాయకులు కావడంతో పాటు వారికే పట్టాలు ఉండటంతో అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఒక్కో నాయకుడు 20నుంచి 30 ఎకరాల భూములను తమ పేరున, తమ బినామీల పేరుతో పాటు ఇతర ప్రాంతాలకు చెందిన వారి పేరున పట్టాలు చేయించారని వారు తెలిపారు. గత ప్రభుత్వ హాయాంలో అధికార పార్టీ పేరు చెప్పి బెదిరించడం జరిగిందని, ప్రస్తుత ప్రభుత్వంలో 108, 109 సర్వేనంబర్ భూములపై విచారణ చేసి సాగులో ఉన్న రైతులకు పట్టాలు ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

## మహాత్మ గాంధీకి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**నర్సంపేట, జనవరి 30(నినాదం న్యూస్):**జాతిపిత మహాత్మా గాంధీ 77వ వర్ధంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కలపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి యావత్తు భారత జాతికి స్వేచ్ఛ స్వాతంత్రాలు అందించిన మహాత్ముడు ప్రపంచానికి సత్యం అహింస దారి చూపిన జాతిపిత గాంధీ మహాత్ముడు. గాంధీ అహింసా వాదంతో ఎంతటి కఠిన లక్ష్యానైనా చేదించవచ్చని నిరూపించి వలసవాదుల చెరనుండి అఖండ భారతావనికి విముక్తికలిగించాడన్నారు.ప్రపంచానికి నూతన పోరాట ఒరవడిని నేర్పిన జాతిపిత మహాత్ముడు కాంగ్రెస్ పార్టీకి చెందినందుకు ఎంతో గర్వకారణమన్నారు.అహింసా మార్గంలో ప్రపంచాన్ని కదిలించవచ్చని నిరూపించిన మహనీయుడు మహాత్మా గాంధీ అడుగుజాడల్లో ప్రతి నడవాలని రవీందర్ రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి మాదాసి రవి,మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్,మాజీ వార్డ్ మెంబర్లు గాజుల రమేష్ ,పేరం బాబురావు,పట్టణ అధికార ప్రతినిధి గుంటి వీరప్రకాష్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు మెరుగు సాంబయ్య, ఇస్లావత్ పద్మాబాయి, ఆడెపు రమాదేవి ,పట్టణ కార్యదర్శులు మోటం రవికుమార్, నాడెం నాగేశ్వర్ ,పట్టణ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్ ,1వ డివిజన్ ఇన్చార్జ్ లకార్స్ రమేష్, 16వ వార్డు ఇంచార్జ్ బాణాల శ్రీనివాస్, 23వ డివిజన్ అధ్యక్షుడు పెద్దపెల్లి శ్రీనివాస్,పట్టణ యూత్ కార్యదర్శి దేశి సాయి పటేల్,బైరి కృష్ణ,కొల్లూరి రాజు,నాగెల్లి సారంగం,ధోని చేరాలు, కొప్పు గాంధీ,వరంగంటి విక్రమ్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీకి ఘన నివాళి



**మహాదేవపూర్, జనవరి 30 ( నినాదం న్యూస్ ):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని పాఠశాలల ఆవరణలో ఉన్న మహాత్మాగాంధీ విగ్రహం వద్ద ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ఘన నివాళులు అర్పించారు. మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ప్రకాష్ బాబు, జిల్లా పరిషత్ బాలుర, బాలికల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి, సరిత, ఉపాధ్యాయులు కళ్యాణి, తిరుపతి రెడ్డి, మడక మధు, మనోజ్ తో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 420 హామీల అమలెప్పుడు ?

- మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్
- గాంధీ విగ్రహాలకు బీఆర్ఎస్ వినతులు



**వరంగల్ బ్యూరో, (నినాదం న్యూస్):** కాంగ్రెస్ 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి 420 రోజులు పూర్తయ్యాయని, మరి హామీలు ఎప్పుడు అమలు చేస్తారని మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ అన్నారు. జాతిపిత గాంధీజీ వర్ధంతి సందర్భంగా హనుమకొండ పెట్రోల్ పంపు వద్ద ఉన్న గాంధీజీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ 420 హామీలు ఇచ్చి నెరవేర్చక 420 రోజులు అవుతున్న సందర్భంగా గాంధీజీ విగ్రహానికి వినతిపత్రాన్ని అందించామ న్నారు. కాంగ్రెస్ ఏడాది పాలన కోతల, ఎగవేతల, ఎదురుచూ పుల పాలన అని ఎద్దేవ చేశారు. రైతు కూలీలకు రూ. 12 వేలు ఎప్పుడిస్తారనీ ప్రశ్నించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ ఎన్నో అలవిగాని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు.

వర్ధన్నపేట నియోజకవర్గం 14వ డివిజన్ ఏనుమాముల గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు భారత రాష్ట్ర సమితి పార్టీలో గురువారం చేరారు. వారికి మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ బాలసముద్రంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, నన్నపునేని నరేందర్ సమక్షంలో చేరికల కార్యక్రమాన్ని నిర్వహించారు.

వరంగల్ రైల్వే స్టేషన్ సమీపంలోని గాంధీజీ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో నివాళులు అర్పించి కాంగ్రెస్ పాలనపై వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. అనంతరం నరేందర్ మాట్లాడుతూ.. వంద రోజుల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని చెప్పి 420 రోజులైనా హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు.

## చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

**ములుగు ప్రతినిధి, (నినాదం):**విద్యార్థులు ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ అన్నారు. గురువారం ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చైల్డ్ ఫ్రెండ్లి లీగల్ సర్వీసెస్ ఫర్ చిల్డ్రన్స్ స్కీంలో బాగంగా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.

## ఆరు గ్యారంటీ పథకాలు వెంటనే అమలు చేయాలి

- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, జనవరి 30 ( నినాదం న్యూస్) :** భారత జాతిపిత శ్రీ మహాత్మ గాంధీ 77 వ వర్ధంతి సందర్భంగా అల్వాల్ సర్కిల్ పరిధిలోని మచ్చబోల్లారం మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని గాంధీ పార్కుల్లోని మహాత్ముడి విగ్రహాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, అనంతరం ప్రభుత్వం ప్రకటించిన ఆరు గారెంటీలను వెంటనే అమలుపరచాలని ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం నిష్పక్షపాతంగా రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ పనితీరు ఉండే విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి సద్బుద్ధిని ప్రసాదించాలని మహాత్ముడికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ యం.బి.సి. డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్, కార్పొరేటర్లుశాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్ మేకల సునీతా యాదవ్ సీనియర్ నాయకులు బద్దం పరశు రామ్ రెడ్డి ,కరంచంద్, రావుల అంజయ్య,జగదీష్ గౌడ్, జె ఎ సి వెంకన్న, జీ.కే హనుమంతరావు, అనిల్, డోలి రమేష్, ఢిల్లీ పరమేశ్, శోభన్ బాబు రాము యాదవ్ ఉన్నారు.

## మహాత్ముడి మార్గం అనేక సమస్యలకు పరిష్కారం

- జాతిపిత గాంధీజీ వర్ధంతి సందర్బంగా రాచకొండ కమిషనరేట్‌లో సీపీ సుదీర్ బాబు ఘనంగా నివాళులు



**మేడ్చల్ ప్రతినిధి, జనవరి30 (నినాదం న్యూస్):** భారత స్వాతంత్ర్య ఉద్యమ నాయకులు జాతి పిత మహాత్మా గాంధీజీ వర్ధంతి సందర్భంగా రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు నేరేడ్మెట్ లోని రాచకొండ కమిషనర్ కార్యాలయంలో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమిషనరేట్ కార్యాలయ సిబ్బంది తో పాటు రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ శాంతియుత మార్గంలో ఎన్నో పోరాటాలు జరిపి దేశంలోని అన్ని వర్గాల ప్రజలను ఏకతాటిపై నడిపి స్వాతంత్రం సాధించిన మహనీయుడు మహాత్మా గాంధీజీ. అని పేర్కొన్నారు. గాంధీజీ స్ఫూర్తితోనే దేశంలోని ఎన్నో భాషలు, ఎన్నో వర్గాల ప్రజలు ఐకమత్యంతో శాంతియుత వాతావరణంలో జీవిస్తున్నారని పేర్కొన్నారు. మహాత్ముడి ఆలోచనలకు అనుగుణంగా వారి శాంతియుత జీవన విధానాన్ని, వారి నిరాడంబర జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని అందరూ ఐకమత్యంగా శాంతియుతంగా జీవించడమే మహాత్ముడికి ఘన నివాళి అని కమిషనర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీపీ క్రైమ్ అరవింద్ బాబు, అడ్మిన్ డిసిపి ఇందిర ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## వేంకటేశ్వర స్వామి హుండీ లెక్కింపు




**అల్వాల్, జనవరి 30 (నినాదం న్యూస్) :** శ్రీబాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పరకామణి హుండీ లెక్కింపు జరిగింది. హుండీ లెక్కింపు చేయగా 7,78,338 రూపాయలుగ ఆదాయము వచ్చింది ఈ కార్యక్రమంలో ఆలయ వంశపారంపర్య చైర్మన్ రాజా సంజయ్ గోపాల్ సైచర్, కార్యనిర్వహణాధికారి మఠం వీరేశం, దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ మోహన్ రెడ్డి, సంఘ సేవకులు వెంకట్రామిరెడ్డి, శివరామకృష్ణ ,సురేందర్ రెడ్డి, రాము, రామారావు ,ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారుమిటీ అధ్యక్షులు కుంట సిద్ధి రాములు,జనరల్ సెక్రెటరీ తోకల నగేష్ రెడ్డి, ఆచార్యులు, బాలప్ప, బేక్ శ్రీనివాస్, బుచ్చిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అంజయ్య, పుల్లంరాజు గార్లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ ఆలయానికి సిమెంట్ బస్తాల వితతరణ



**మహేశ్వరం, జనవరి30 (నినాదం న్యూస్) :** కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలంలోని గానుగుమర్ల తండా గ్రామపంచాయతీ పరిధిలోని కానుగుబాయి తండాలో హనుమాన్ దేవాలయానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 50 బస్తాలు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ వెంకటేష్ 50 బస్తాలు, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ 50 బస్తాలు సిమెంట్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, జర్పుల దశరథ్ నాయక్ మాట్లాడుతూ..కడ్తాల్ మండలంలో నీ రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని బడుగు బలహీన వర్గాలను ఆదుకోవడంతోపాటు నలుగురికి ఉపయోగపడే గుడులు బడులకు కూడా తమ ట్రస్టు ద్వారా తోచిన సాయం అందిస్తున్నామని తెలిపారు. తమకు తోడుగా మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ కూడా చేదోడువాదోడుగా తన వంతు సాయాన్ని చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎంపీపీ సువాలి పంతు మాజీ ఎంపిటిసి గోపాల్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ నాయకులు పాండు శంకర్ రాజు భీమన్ మహేష్ కుమార్ నవీన్ లక్ష్మణ్ టీక్ లాల్ చందర్ మహేందర్ బాలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పలుఅభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన తిరుపతి రెడ్డి



**కొడంగల్ నినాదం :** కొడంగల్ ప్రాంత అభివృద్ధి కి సంబంధించి ముఖ్యమంత్రి సోదరుడు తిరుపతి రెడ్డి శంకుస్థాపన చేశారు. కొడంగల్ లో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం,అంబేద్కర్ కూడలి విస్తరణకు, బాలికల ఉన్నత పాఠశాల అదనపు భవనం నిర్మాణం,గాంధినగర్ పాఠశాల భవన నిర్మాణం లకు శంకుస్థాపనలు చేశారు. ఈకార్యక్రమంలో కడ అధికారి వెంకట్ రెడ్డి,ప్రభుత్వ అధికారులు,జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ అంబయ్య గౌడ్,కాంగ్రెస్ నాయకులు నందారం ప్రశాంత్,శంకర్ నాయక్,ఉషారాణి, నయ్యుం, జయకృష్ణ, వెంకట్రాములు గౌడ్,తదితరులు పాల్గొన్నారు

## శ్రీ గీతజ్ఞాన గురుభక్త మండలి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

- పాల్గొన్న నవీన ఆదర్శ పాఠశాల దంపతులు



**కొడంగల్ నినాదం :** శ్రీగీతాజ్ఞాన గురుభక్త మండలి హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ జగద్గురు రాములు జన్మదిన వేడుకలు చిల్ములమైలారం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ పాఠశాల దంపతులు డివి నరేష్ రాజ్ సంతోష లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూడురోజుల పాటు జరిగే ఈఉత్సవాల్లో గురువారం శాంతి యజ్ఞము, గీతజ్ఞాన యజ్ఞము, లు ప్రారంభించారు. శనివారం రోజు శ్రీకృష్ణ భగవాన్ ఆలయ నిర్మాణం ప్రారంభోత్సవం జరగనున్నట్లు సద్గురు రామాబ్రహ్మానంద స్వామి తెలిపారు.

# మహాత్మా ఈ కాంగ్రెస్ పాలకులకు సద్బుద్ధిని ప్రసాదించు

- ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ






**కుత్బుల్లాపూర్, జనవరి 30 (నినాదం న్యూస్) :** తెలంగాణలోని అమాయక ప్రజలను 420 బూటకపు హామీలతో మోసం చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నేటికి 420 రోజులు పూర్తయినందున ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేలా ఈ పాలకులకు సద్బుద్ధిని ప్రసాదించు మహాత్మ అంటూ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు తమ ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు బిఆర్ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో జీడిమెట్ల గ్రామ చౌరస్తా వద్ద నిర్వహించిన మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేత కార్యక్రమానికి ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, నాయకులు, కార్యకర్తలతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారమే లక్ష్యంగా, ప్రజలు ఏమైపోతే మాకేంటి అనే రీతిలో అమలుకు సాధ్యం కానీ హామీలతో తెలంగాణ ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. అభయహస్తం అంటూ అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే తెలంగాణ ప్రజల పాలిట బస్మాసుర హస్తంగా కాంగ్రెస్ పాలన తయారయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

మూసీ ప్రక్షాళన అంటూ పేద ప్రజలు ఎంతో ఇష్టంగా కట్టుకున్న ఇండ్లను కూల్చివేస్తూనే అభివృద్ధి పేరుతో తెలంగాణ ప్రజలను సంక్షోభంలోకి నెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు అదే మూసీలో కలపడం ఖాయం అన్నారు. గురుకులాలలో పౌష్టికాహారాన్ని అందిస్తూ ఉన్నత చదువులు అభ్యసించాలన్న నిరుపేద విద్యార్థుల కలను నెరవేర్చిన ఘనత మా అధినేత కేసిఆర్ అయితే, పురుగులన్నంతో 55 మంది విద్యార్థులను పొట్టన పెట్టుకున్న ఘనకీర్తి ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతే దేశానికి వెన్నుముక అని నమ్మి గత పాలకుల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అధికారమే లక్ష్యంగా మేము అధికారంలోకి వస్తే రైతు భరోసా కు 15 వేలు, రైతు కూలీలకు 12 వేలు ఇస్తామని రైతులను నమ్మించి గొంతు కోసింది. ఇప్పుడు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పేరుతో మరో కొత్త నాటకానికి తెర లేపుతూ ఇదొక చారిత్రాత్మక కార్యక్రమం అంటూ ప్రజలను మభ్య పెట్టడం అమానుష చర్య అన్నారు. సంక్షేమ పథకాల విషయంలో మంత్రుల మాట ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా పాలన చేతకాక బిఆర్ఎస్ పార్టీపై నిందలు వేయడం సరికాదన్నారు. సర్కారుకు 420 హామీలు అమలు చేసే విధంగా ఆ మహాత్ముడు మంచి బుద్ధిని ప్రసాదించాలని కోరుకుంటున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, రుద్ర అశోక్ , పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, బిఆర్ఎస్వి ప్రెసిడెంట్ దండుగుల అఖిల్, ఉపాధ్యక్షులు కొర్ర ప్రవీణ్ నాయక్, మహేష్, రతన్, రవి కిరణ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొంపల్లి మున్సిపాలిటీలో సుడిగాలి పర్యటన చేసిన కూన శ్రీశైలం గౌడ్

- బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యమే నేటి సమస్యలకు నిదర్శనం
- కూన శ్రీశైలం గౌడ్





**కుత్బుల్లాపూర్, జనవరి30 నినాదం న్యూస్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ దుల్లపల్లి రోడ్డు వయా నూజివీడు సీడ్స్ నుండి ఒక కిలోమీటర్ మేర కొంపల్లి శివాలయం వరకు ప్రజా సమస్యలపై పాదయాత్ర నిర్వహించారు. బాబ్రా విల్లాస్, ఆదిత్య రాయల్ పార్క్, అపర్ణ పామ్ గ్రూప్స్, సిల్వర్ లీఫ్ విల్లాస్, గ్రీన్ కౌటి, అపర్ణ పేస్-3లో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ సుమారు మూడు సంవత్సరాల నుండి ఆగిపోయిన దుల్లపల్లి వయా నూజివీడు సీడ్స్ నుండి కొంపల్లి శివాలయం వరకు రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బాబ్రా విల్లాస్, రాయల్ పార్క్, ఆదిత్య, అపర్ణ పామ్ గ్రోవ్ , సిల్వర్ లీఫ్ విల్లాస్, గ్రీన్ కౌటి, అపర్ణ పేస్ 3, అవేని విల్లాస్ లో దాదాపు 1000 కుటుంబాలకు అవసరమైన డ్రైనేజీ, రోడ్డు సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లి నిధులు మంజూరు చేసే బాధ్యత తీసుకుంటానన్నారు. కాంట్రాక్టర్లను, అధికారులను పరుగులు పెట్టించి.పని పూర్తి చేపిస్తానని కాలనీవాసులకు ఆయన మాట ఇచ్చారు. అనంతరం కొంపల్లి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ తో మాట్లాడి అతి త్వరగా రోడ్డు, డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. డ్రైనేజీ, రోడ్డు ఏర్పాటు కోసం అధిక మొత్తంలో నిధులు మంజూరు చేపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపల్ అధ్యక్షులు ప్రశాంత్ గౌడ్, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్, మాజీ కౌన్సిలర్ శివకుమార్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ గోపాల్ రెడ్డి, జై బేరి గోపాల్, ఆదిరెడ్డి మోహన్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, బుచ్చిరెడ్డి, ఏ శ్రీనివాస్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, పూర్ణచందర్ రావు, ఆంజనేయులు, రామ్ గౌడ్,కృష్ణ, నాగేందర్, చందు నాయక్, కాలనీ అధ్యక్షులు, అసోసియేషన్ అధ్యక్షులు, వివిధ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీకి వినతిపత్రం అందజేసిన బీఆర్ఎస్ నాయకులు



**శేరిలింగంపల్లి, నినాదం :** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ 420 రోజులు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఇచ్చిన 420 హామీలు పూర్తి చేయనందుకు నిరసనగా మహాత్మా గాంధీకి ఆయన వర్ధంతి రోజునే మియాపూర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు బివిఎస్ కిరణ్ యాదవ్ మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం వినతి పత్రంను సమర్పించటం జరిగినది. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ అధ్యక్షులు కిరణ్ తో పాటు రోజా కలిదిండి, గోపరాజు శ్రీనివాసరావు, శ్రీధర్, చిన్న, రమేష్, సంతోష్, నరసింగరావు, జహంగీర్, సురేష్ గౌడ్ నర్సింగ్, రాజు, ముజీబ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైంది


- తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్





**శేరిలింగంపల్లి జోన్ ప్రతినిధి, నినాదం :** విద్యార్థులకు విద్యబోధన తో పాటు విద్యార్థులను తీర్చిదిద్ద వలసిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుందని వారి వృత్తి ఎంతో పవిత్రమైందని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు గురువారం నాడు శేరిలింగంపల్లి నియోజకవర్గ గచ్చిబౌలి డివిజన్ ఖాజా గూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత 34 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తి సేవలందించి ఉద్యోగ విరమణ చేస్తున్న కోకిల విరమణ సభలో మాజీ కార్పొరేటర్ సాయిబాబా తో కలిసి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి చాలా గౌరవపదమైందని ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్ది నేడు ఉద్యోగ విరమణ చేస్తున్న కోకిల గారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని ఆయన తెలిపారుఈ కార్యక్రమంలో పాఠశాలప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి ప్రైమరీ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు శ్యామల ,సురేష్ గౌడ్, ఎ ఎ పి సి చైర్మన్ వీణమ్మ, రంగారెడ్డి జిల్లా పిఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, పి ఆర్ టి యు ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, శేర్లింగంపల్లి మండల అధ్యక్షులు హనుమంత్, ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి ఉపాధ్యాయ నాయకులు గాలి నరహరి, శివరాజ్, శ్రీనివాస్ రెడ్డి, ప్రమోద్ రెడ్డి, పూర్వ విద్యార్థులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

## వాడ వాడల మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు



అల్వాల్, జనవరి 30 (నినాదం న్యూస్) : మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా, మన మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జి శ్రీ మైనంపల్లి హన్మంత్ రావు ఆదేశాల మేరకు, ఆల్వాల్ సర్కిల్ 133,134 ,135 డివిజన్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు అందరు కలిసి మచ్చ బొల్లారం, మహాత్మా గాంధీ నగర్ లొ గల మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లొ బ్లాక్ అధ్యక్షులు అశోక్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, ఆఫ్సార్ భాయ్, సర్వేష్ యాదవ్, సంజు కుమార్, లడ్డు, నరహరి, ఉదయ్, శివ, నాగేశ్వర్ రావు, నల్ల బలవంత్ రెడ్డి, రాజానర్సింహా రెడ్డి, సంపత్ యాదవ్, స్వామి దిడ్ల, విష్ణు, దేవా, వెంకటేష్, నవీన్, కొండయ్య, శేకర్, సుదర్శన్, నర్సింగ్ రావు, నాజిర్, సందీప్ రెడ్డి, మధు, శశాంక్ రెడ్డి, మధువన్, మరియు శకుంతల నాయుడు, మేరీ, లక్ష్మి, భాగ్య లక్ష్మి,కాలనీ వాసులు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

- కలెక్టర్ ప్రతీక్ జైన్




**కొడంగల్ నినాదం :** కొడంగల్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల గృహ పరిసరాలను, వంటగది, వాష్ రూం గదులను, స్టోర్ రూంలోని బియ్యం నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థినిల సంఖ్యకు అనుకూలంగా సదుపాయాలు, లైట్లు , ఫ్యాన్లు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సరఫరా చేసిన బియ్యంలో నాణ్యత లోపిస్తే తహసిల్దార్ దృష్టికి తీసుకెళ్లి బియ్యాన్ని మార్చుకోవాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థుల అవసరాలపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో కలెక్టర్ తో పాటు తహసిల్దార్ విజయ్ కుమార్, ప్రత్యేక అధికారి స్రవంతి ఉన్నారు.

## ముత్యాలమ్మ దేవి నాల్గవ వార్షికోత్సవ వేడుకల్లో కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, జనవరి 30 (నినాదం న్యూస్) :** కుత్బులాపూర్ నియోజకవర్గం సుచిత్ర,హెచ్.ఎ.ఎల్,రాఘవేంద్ర కాలనీలో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శ్రీ ముత్యాలమ్మ దేవి నాల్గవ వార్షికోత్సవ వేడుకలలో పాల్గొని అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన ముత్యాలమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి సన్నిధిలో వేద పండితుల ఆశీస్సులు తీసుకున్నారు. ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని స్వయంగా భక్తులకు ఆహార పదార్థాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కుంట సిద్ధి రాములు,జనరల్ సెక్రెటరీ తోకల నగేష్ రెడ్డి, ఆచార్యులు, బాలప్ప, బేక్ శ్రీనివాస్, బుచ్చిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అంజయ్య, పుల్లంరాజు గార్లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న సబ్ ఇన్స్పెక్టర్



**అల్వాల్, జనవరి30 (నినాదం న్యూస్) :** శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి నీఅల్వాల్ సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ కుమారుడు శ్రేయాన్స్ పుట్టినరోజు సందర్భంగా బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు బాబును ఆశీర్వదించి ఆశీర్వచనాలు దీవెనలు అందించారు. తీర్థ ప్రసాదాలు అందజేశారు

## ప్రజలకు తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు

- కార్పొరేటర్ రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్, జనవరి 30 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజుల రామరం డివిజన్ ఉషోదయ కాలనీ పార్కులో నూతనంగా చేపట్టిన బోరు పనులను బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రానున్న వేసవిలో నీటి ఎద్దడి ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు కార్పొరేటర్ వివరించారు. పేరారెడ్డి, రవికాంత్, ఉషోదయ కాలనీవాసులు నాయకులు పాల్గొన్నారు.

## వాసవీ వనిత క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు



**జమ్మికుంట, జనవరి 30 (నినాదం న్యూస్):** జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలను వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు అఖిలాండం ఆధ్వర్యంలో ఘనం గా నిర్వహించారు. జమ్మికుంట పట్టణంలోని వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ 77వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు అఖిలాండం ప్రధాన కార్యదర్శి నూక సంధ్యారాణి కోశాధికారి దోమ కుంట్ల జ్యోతి, గాంధీజీ విగ్రహాన్ని పాలతో అభిషేకించి పూలమాల సమర్పించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వాసవి వనిత క్లబ్ సభ్యులు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం రావడానికి గాంధీజీ చేసిన కృషిని కొనియాడారు. గాంధీజీ ఆశయాలను కొనసాగిస్తూ ముందుకు సాగాలని భావి భారత పౌరులు గాంధీజీ కలలు కన్న స్వరాజ్యం కోసం ప్రతి ఒక్కరు శ్రమించి కష్టపడి ముందుకు కొనసాగాలని పిలుపునిచ్చారు. అనంతరం వాసవి టెంపుల్ లో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు

- ఆయన ఆశయాలను కొనసాగిద్దాం
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కుమార్



**జమ్మికుంట, జనవరి 30 (నినాదం న్యూస్) :** జాతి పితా మహాత్మా గాంధీ వర్ధంతి, సందర్భంగా ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో ఆ మహనీయునికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ స్వాతంత్ర్యోద్యమంలో అహింసా, సత్యం, సమానత్వ మార్గాలను పాటించి దేశానికి స్వాతంత్ర్యం రావడానికి కీలక భూమిక పోషించారని అన్నారు. అహింసా, సత్యం, సహనమే సమాజాన్ని ముందుకు తీసుకెళ్లగలవని ఆయన నిరూపించారని ఈ సందర్భంగా తెలిపారు. నేటి సమాజంలో ప్రతీ ఒక్కరూ ఆయన జీవితాన్ని అధ్యయనం చేసి వారి స్ఫూర్తితో ఆ మహనీయుడు చెప్పిన మార్గాలలో నడువాలి. అహింసా సిద్ధాంతం, సేవాభావం అందరూ ఆచరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బ్రిటిష్ సామ్రాజ్యాన్ని తరిమికొట్టిన ఉద్యమ నేత మహాత్మా గాంధీ

- గాంధీని చంపిన గాడ్సేను పూజించేవారు తమ భావజాలాన్ని ప్రజలపై రుద్దుతున్నారు
- సుడా ఛైర్మన్ కోమిటి రెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్, జనవరి 30(నినాదం న్యూస్ ):** జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా నేడు కరీంనగర్ నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కరీంనగర్ సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ,ఆనాడు ఉప్పు సత్యాగ్రహంతో అహింసా మార్గంలో ఈ దేశ స్వాతంత్ర ఉద్యమానికి నాందిపలికిన మహా నాయకులు మహాత్మా గాంధీ , ఈ దేశాన్ని ఆక్రమించిన బ్రిటిష్ సామ్రాజ్యాన్ని తరిమికొట్టడానికి కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకులు ఏవో హ్యూమ్ తో గారితో కలిసి ఉద్యమాన్ని నడిపి ఈ దేశ ప్రజలకు స్వేచ్ఛ వాయువులను అందించిన మహాత్మా గాంధీ అని, ఆ మహానేతను చంపిన కాటిసీను పూజిస్తూ నేడు ఈ దేశంలో కొంత మంది దుర్మార్గులు వారి భావజాలాన్ని దేశ ప్రజలపై చూపించే ప్రయత్నం చేస్తున్నారని, ప్రజాస్వామ్య వాదులంతా ఏకమై మహాత్మా గాంధీ చూపిన బాటలో నడవాలని వారి ఆశ సాధనకు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గుండటి శ్రీనివాస్ రెడ్డి, మామిడి సత్యనారాయణ రెడ్డి, వాడ వెంకట్ రెడ్డి,తాజుద్దీన్, శ్రవణ్ నాయక్,తమ్మడి ఎజ్రా,దన్న సింగ్,దండి రవీందర్,మసుమ్, ఖలీల్, భారీ, బషీర్,కుర్ర పోచయ,అస్తపురం రమేష్,చెర్ల పద్మ, అస్తపురం తిరుమల, మహాలక్ష్మి,ఊరడి లత, జ్యోతి రెడ్డి, అజయ్, రాజకుమార్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్య పరిరక్షణలో పారిశుద్ధ కార్మికుల సేవ అనిర్వచనీయం

**-నగర మాజీ డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపరాణి- హరి శంకర్**




**కరీంనగర్, జనవరి 30(నినాదం న్యూస్ ):** ప్రజల ఆరోగ్య పరిరక్షణలో పారిశుద్ధ కార్మికుల సేవ అనిర్వచనీయమన్నారు నగర మాజీ డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపరాణి- హరి శంకర్. నగరములోని 37 వ డివిజన్ మీకోసం కార్యాలయంలో డివిజన్లో పనిచేసే మున్సిపల్ పారిశుద్ధ కార్మికులను వారుఘనంగా సన్మానించారు.శాలువా కప్పి బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణి హరిశంకర్ మాట్లాడుతూ.. పారిశుద్ధ కార్మికులు డివిజన్లో ఒకరోజు సేవలను నిలిపివేస్తే ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటారని.. ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ ప్రజలకు సేవచేయటం లో పారిశుద్ధ కార్మికుల ముందు ఉంటారని వారన్నారు.అదే విధంగా డివిజన్ ప్రజలు కట్టే పనులతోనే మున్సిపల్ కార్మికుల జీతభత్యాలు చెల్లించబడతాయని కార్మికులకు తెలిపారు. డివిజన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుటలో ఎల్లప్పుడు ముందుండాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ దంపతుల తో పాటు మున్సిపల్ పారిశుద్ధ కార్మికులు, జవాన్ సాయి సంజీవ్, ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పారమిత పాఠశాల విద్యార్థుల క్షేత్రపర్యటన



**కరీంనగర్, జనవరి 30(నినాదం న్యూస్ ) :** స్థానిక నగరంలోని పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన సుమారు 150 మంది 1 వ తరగతి నుండి 3 వ తరగతి చదువుతున్న విద్యార్థులు జగిత్యాల జిల్లా కొండగట్టు లోని బృందావనానికి క్షేత్ర పర్యటన కు వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా విద్యార్థులు ప్రకృతి తో మమేకమై, ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు. నిత్యం చదువుతో నిమగ్నమై ఉండే విద్యార్థులకు ఒత్తిడిని తగ్గించి, మానసికోల్లాసం నింపడానికి ప్రతీ సంవత్సరం క్షేత్ర పర్యటనలకు పంపిస్తామని, ఇటువంటి పర్యటనల వల్ల విద్యార్థులలో నూతనోత్తేజం పెరిగి చదువు పై మరింత ఆసక్తి కనబరుస్తారని విద్యాసంస్థల చైర్మన్ డా ఇ.ప్రసాద్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కర్తలు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటాం

- కాంగ్రెస్ నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం
- దళిత బంధు సాధన సమితి కమిటీ ఇంచార్జి కోలుగూరి సురేష్,నరేష్
- ఎలాంటి షరతులు లేకుండా రెండో విడత నిధులు విడుదల చేయాలి
- పభుత్వాన్ని కోరిన దళిత సంఘాలు..



**జమ్మికుంట, జనవరి 30 (నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం బుధవారం రెండో విడత దళిత బంధు పథకం ద్వారా ఎంపికై వారి వారి ఎకౌంట్లో ఉన్నటువంటి డబ్బులను తక్షణమే ఫ్రీజింగ్ ఎత్తివేయాలని జారీ చేసిన ఉత్తర్వులను దళిత బంధు సాధన సమితి హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జి కోలుగూరి సురేష్ ప్రకటనను స్వాగతిస్తున్నట్లు తెలిపారు.గత సంవత్సర కాలంగా ఎన్నో శాంతియుత మార్గాల ద్వారా దళిత బంధు సాధన సమితి ఆధ్వర్యంలో హుజూరాబాద్ లో రెండో విడత దళిత బంధు నిధులు ఏదైతే లబ్దిదారుల ఖాతాల్లో ఉన్నాయో ఫ్రీజింగ్ ఎత్తివేసినట్లు ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ రాష్ట్ర మంత్రివర్గానికి అలాగే ప్రభుత్వానికి దళిత బంధు లబ్దిదారులకు మధ్య వ్యవహరించిన హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్ బాబు రాష్ట్ర మంత్రి మండలికి అలాగే ఉద్యమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. దళితబంధు నిధులు మంజూరు చేయాలనీ ఉత్తర్వులు జారీ చేశారో అదేవిధంగా ఖాతాలో ఎలాంటి షరతులు లేకుండా తక్షణమే నిధులు విడుదల చేయాలని కోరారు. ఎన్నికల కోడ్ తో సంబంధం లేకుండా చివరి దళిత బంధు లబ్దిదారుడికి న్యాయం జరిగే వరకూ పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వమే తీసుకోవాలని కోలుగూరి సురేష్ అన్నారు. గురువారం హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నేతల చిత్రపటాలకు వారు పాలాభిషేకం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన మాట కచ్చితంగా అమలు చేయాలని లేకపోతే ఉద్యమం ఆపేది లేదని ఖచ్చితంగా లబ్దిదారులకు మంజూరైన డబ్బులను జిల్లా కలెక్టర్ వారికి పూర్తిగా అందించేలా న్యాయం జరిగే విధంగా చూడాలని తెలిపారు. ఇప్పుడు గ్రౌండింగ్ చేసి తక్షణమే ప్రారంభించి ప్రతి చివరి లబ్దిదారునికి మంజూరు చేసే వరకు సాధన సమితి బాధ్యత తీసుకుంటుందని తెలిపారు. దళితుల జీవితాల్లో వెలుగు నింపిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వనికి సాధన సమితి తో పాటు నియోజకవర్గం లో ఉన్న ప్రతి ఒక్క లబ్దిదారుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కి కట్టుబడి ఉంటామని అతి త్వరలో దళితబందు విజయోత్సవ సభ ఏర్పాటు చేసుకొని నాయకులను సన్మానించు కుంటామని తెలిపారు దళితబందు సాధన సమితికి మద్దతుగా నిలిచినా ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలియజేస్తున్నాం . ఈ కార్యక్రమంలో దళితబందు సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కొగిలా మహేష్ దర్శనాలు శ్రీనివాస్, హుజురాబాద్ దళిత బంధు సాధన సమితి నాయకులు కోలుగూరి నరేష్ ఆకాష్ బిక్షపతి ఉదయ్ రమేష్ రీటా సరిత అరుణ సౌజన్య విజయ్ శ్రీకాంత్ రాజేష్ సందీప్ ప్రశాంత్ జ్యోతి లబ్ధిదారులు పాల్గొన్నారు

## పత్తి కొనుగోళ్ళను పరిశీలించిన మార్కెట్ కమిటీ చైర్మన్





- మహాత్మ గాంధీ ఆశయాలను కొనసాగిద్దాం
- గాంధీ చిత్రపటానికి ఘన నివాళులు
- మార్కెట్ లో సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురండి
- మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం

**జమ్మికుంట, జనవరి 30 (నినాదం న్యూస్) :** జమ్మికుంట చైర్ పర్సన్ గా బాధ్యతలు స్వీకరించిన పుల్లూరి స్వప్న సదానందం జమ్మికుంట మార్కెట్లో జరుగుతున్న క్రయవిక్రయాలను గురువారం మార్కెట్ కార్యదర్శి మల్లేశం తో కలిసి పరిశీలించారు.ఉత్తర తెలంగాణలోనే రెండో అతిపెద్ద మార్కెట్ గా ప్రసిద్ధి చెందిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ గా పుల్లూరి స్వప్న సదానందం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన తదుపరి రోజు తమ వంతు బాధ్యతగా మార్కెట్లో జరుగుతున్న పత్తి క్రయవిక్రయాలను పరిశీలించడంతోపాటు వేలంపాట జరుగుతున్న విధానాన్ని పరిశీలించి తగు సూచనలను ఇచ్చారు. ఈ సందర్భంగా పుల్లూరి స్వప్న మాట్లాడుతూ జమ్మికుంట మార్కెట్ కు వచ్చే రైతులకు అందుబాటులో ఉంటూ మద్దతు ధర లభించేలా తమ పాలకవర్గం పనిచేస్తుందని రైతులను ఇబ్బంది పెట్టే విధంగా ప్రవర్తించినట్టయితే చర్యలు తీసుకుంటామని ఆమె పేర్కొన్నారు. అనంతరం మార్కెట్ ఆవరణంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అనంతరం వారు మాట్లాడుతూ, అహింస మార్గంలో భారతదేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన మహోన్నతమైన వ్యక్తి మహాత్మ గాంధీ అని వారు కొనియాడారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ మనము ముందుకు వెళ్లాలని నేటి యువత మహాత్మా గాంధీని ఆదర్శంగా తీసుకోవాలని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి పలువురు వ్యాపారులు అర్థిదారుల తో పాటు డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ వర్ధంతి వేడుకలు

- మహాత్ముడు చూపిన దారిలో ప్రతి ఒక్కరూ నడవాలి
- ప్రభుత్వ హాస్పిటల్లో పండ్లు స్వీట్లు పంపిణీ
  వాసవీ క్లబ్ అధ్యక్షుడు అయితు రమేష్




**జమ్మికుంట, జనవరి 30 (నినాదం న్యూస్):** మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని గాంధీ చౌరస్తాలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేసి ఘన నివాళులు అర్పించిన వాసవి క్లబ్ సభ్యులు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు అయితు రమేష్ గుడివాడ వెంకట సతీష్ లు మాట్లాడుతూ, అహింస మార్గాన భారతదేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన మహానుభావుడు మహాత్మ గాంధీ అని వారు కొనియాడారు, హింసకు తావు లేకుండా అహింసతో ఏదైనా సాధించవచ్చును అని నిరూపించిన గొప్ప నాయకుడు మహోన్నతమైన వ్యక్తి మహాత్మా గాంధీ అని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. అలాంటి మహాత్మ గాంధీ చూపిన దారిలో ప్రతి ఒక్కరూ నడవాలని భవిష్యత్తులో ఆయన చూపిన మార్గంలో ముందుకు వెళ్లాలని వారు తెలిపారు. అనంతరం వాసవి క్లబ్ సభ్యులు పట్టణంలోని ప్రభుత్వ హాస్పటల్ కు వెళ్లి అక్కడ ఉన్న రోగులకు పండ్లు పాలు మిఠాయిలు అందించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు అయితు రమేష్ ,ప్రధాన కార్యదర్శి గుడివాడ వెంకట సతీష్ కోశాధికారి రేణికుంట రాజు జిల్లా బాధ్యులు వ్యాంసాని రమేష్ గందే ప్రవీణ్ రావికంటి నీలకంఠం అయిత సుధాకర్ వాసవి క్లబ్ సభ్యులు ఎలిమెల్ల రాజేంద్రప్రసాద్ అవోప అధ్యక్షుడు నర్సయ్య శ్యామ్ కిషోర్ భూపతి సంతోష్ కాస%శీ% నగేష్ చిదురాల శ్రీనివాస్ తదితర వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## మహాత్మ గాంధీ ప్రభుత్వానికి మంచి బుద్ధి ప్రసాదించాలి

- చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి వినతి



**కరీంనగర్, జనవరి 30(నినాదం న్యూస్ ):** బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మాజీ మంత్రి కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ ఆదేశాను సారంకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 420 రోజులు గడిచినా ఇచ్చిన 420 హామీలను నెరవేర్చలేదంటూ కరీంనగర్ లో బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో కోతి రాంపూర్ లోని గాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు జివి. రామకృష్ణారావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరిపించాలంటూ కోతిరాంపూర్ లోని గాంధీజీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. కాంగ్రెస్ 420 అనే లెటర్స్ ప్రదర్శిస్తూ వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఇచ్చిన హామీలు అమలు చేసేలా మహాత్మ గాంధీ కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి బుద్ధి ప్రసాదించాలని వేడుకున్నారు. తమది గాంధీల పార్టీ అని చెప్పుకునే రేవంత్ రెడ్డికి గాంధీజీ మంచి మార్గనిర్దేశనం చేయాలని కోరారు. బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతే కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి కుంటుపడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలు నెరవేర్చడం చేతకాక ఇప్పుడు డైవర్షన్ డ్రామాలతో కాలం వెలదీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశానికి వెన్నుముకైనా రైతన్నకు వెన్నుపోటు పొడిచిన ఘనత రేవంత్ సర్కార్ కు దక్కుతుందని విమర్శించారు. కాంగ్రెస్ పాలకుల తీరుతో రైతులు మరోసారి ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలు తెలంగాణలో కనిపిస్తు న్నాయన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పాలకులు స్పందించి ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేనిచో బిఆర్ఎస్ ప్రజాక్షేత్రంలో ఉద్యమాలు చేపట్టి... కాంగ్రెస్ పాలకుల మెడలు వంచి ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు పోరాటాలు చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్లు, కో ఆప్షన్ మెంబర్లు, బిఆర్ఎస్ పార్టీ నగర మైనార్టీ అధ్యక్షులు షౌకత్ గారుకరీంనగర్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ కుమార్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ రూరల్ మండల అధ్యక్షులు పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ వివిధ డివిజన్ల ఇన్చార్జులు బీఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## వోడితల ప్రణవ్ కృషితోనే దళిత బంధు నిధుల విడుదల



**జమ్మికుంట, జనవరి 30(నినాదం న్యూస్):** తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం హుజురాబాద్ నియోజకవర్గ ఇంఛార్జి రాచపల్లి సాగర్ ఆధ్వర్యంలో స్థానిక జమ్మికుంట లోని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ నియోజకవర్గ ఇన్చార్జి వోడితల ప్రణవ్ బాబు కి పాలాభిషేకం చేసిన తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండో విడత నిధుల విషయంలో ప్రత్యేక చొరవ చూపి నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. హుజురాబాద్ లో దళిత బంధు ప్రారంభం నుండి పలు శాఖల మంత్రులకు కలసి వినతి పత్రాలు ఇస్తూ రెండో విడత వచ్చేంతవరకు తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం ముందు వరుసలో ఉండి సాధించుకోవడం జరిగిందని వారు అన్నారు.అలాగే రెండో విడత మంజూరు విషయంలో ప్రత్యేక చొరవ చూపిన హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి స్థానిక మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కి తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల జేఏసీ మైస సాంబయ్య జిల్లా ఉపాధ్యక్షులు పులాల నరేష్ ప్రధాన కార్యదర్శి రాచపల్లి వంశీ జిల్లా ఉపాధ్యక్షులు పోడేటి వేణు జిల్లా కార్యదర్శి సలిగంటి సతీష్ నియోజకవర్గ ఇన్చార్జ్ రాచపల్లి సాగర్ ఇల్లంతకుంట మండల అధ్యక్షులు మడిపల్లి చక్రపాణి సీనియర్ నాయకులు పాతకాల సంపత్ మొలుగూరి రాజేందర్ కొడపాక రక్షిత్ కవ్వంపల్లి నవీన్ మోరే వెంకటేష్ మొలుగూరి సురేందర్ ఆరెపల్లి శీను రాచపల్లి రాజు రాచపల్లి గణేష్ రాచపల్లి రజిని కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ వర్ధంతి



**మల్యాల, జనవరి 30( నినాదం న్యూస్):** జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి మల్యాల మండల కేంద్రం బ్లాక్ చౌరస్తాలో సోనియా గాంధీ గుడి ముందు గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు .ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు దొంగ ఆనందరెడ్డి ,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శనిగరపు తిరుపతి ,నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, దారం ఆదిరెడ్డి ,మేక లక్ష్మణ్, వీరభత్తిని ప్రసాద్, మొత్కుల నరసయ్య, అల్లూరి రాజశేఖర్ రెడ్డి తాళ్ల హరినాథ్ ఎండి ఇమామ్, పృథ్వీరా, జాఫర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్, జనవరి 30(నినాదం న్యూస్ )** నిత్యం విధుల్లో నిమగ్నమయ్యే ఉద్యోగులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు.ఇటీవల పంచాయతీరాజ్ ఈఈ చంద్రశేఖర్ మృతి చెందగా.. గురువారం సంతాప సభను జెడ్పీ కార్యాలయంలో నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ప్రఫుల్ దేశాయ్ చంద్రశేఖర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మౌనం పాటించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఈ ఈతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకొని భావోద్వేగానికి లోనయ్యారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## యువతకు స్థానికంగానే ఉద్యోగ అవకాశాలు

- దావోస్‌లో అనేక సాఫ్ట్ వేర్ కంపెనీలతో ఒప్పందం చేసుకొన్నాం
- రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**కరీంనగర్, జనవరి 30(నినాదం న్యూస్):** కరీంనగర్ జిల్లా యువత ఉపాధి అవకాశాల కోసం బయటకు వెళ్ళకుండా ఇక్కడికే కంపెనీలు తెచ్చి అభివృద్ధి చేస్తున్నామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.స్థానిక కొండా సత్య లక్ష్మి గార్డెన్స్ లో నూతన సాఫ్ట్వేర్ కంపెనీ నీ గురువారం రోజున మంత్రి ,శ్రీధర్ బాబుతో కలిసి ప్రారంభించిన పొన్నం. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ,చదువుకున్న యువత విదేశాలకు ఉద్యోగం కొరకు వెళ్లకుండా ఇక్కడే ఉద్యోగ అవకాశాలు ప్రభుత్వం సృష్టించున్నది.ప్రభుత్వం యువకుల ఉద్యోగ కల్పన కొరకు అనేక విదేశీ సాఫ్ట్ వేరు కంపెనీలతో ఒప్పందం చేసుకొన్నది.అందులో భాగంగా నే ముఖ్యమంత్రి ,జిల్లా మంత్రి శ్రీధర్ బాబు దావోస్ వెళ్లి వేల కోట్ల పెట్టుబడులు తెచ్చారని, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న ప్రభుత్వం ను బాధనం చేస్తూ,దానిని కూడా విమర్శిస్తూ కొంత మంది నీచ పరిస్థితికి దిగజ రుతున్నారని హెద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ , మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ ,సూడా చైర్మన్ కోమిటి రెడ్డి నరేందర్ రెడ్డి తదితర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## కొడుకుపై తండ్రి గొడ్డలితో దాడి

**జమ్మికుంట, జనవరి 30(నినాదం న్యూస్):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని గణేష్ నగర్ కు చెందిన పరకాల మల్లయ్య అనే వ్యక్తి తన చిన్న కొడుకు అయిన ఆరకాల లోకేష్ డబ్బులు ఇవ్వాలని బెదిరించడంతో పాటు చంపుతానని అనడంతో తండ్రి గురువారం తెల్లవారుజామున గొడ్డలితో దాడి చేశాడు. దాడిలో లోకేష్ కు తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ హాస్పిటలకు తరలించారు. బాధితుడు తల్లి బుచ్చమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ వరగంటి రవి ఒక ప్రకటనలో తెలిపారు.



# గుప్పెడు నువ్వులను రోజూ తినండి

### ఎన్నో అద్భుతాలు జరుగుతాయి..!

అవని


పిండి వంటకాలు అంటే అందరికీ సహజంగానే ఇష్టం ఉంటుంది. ఈ క్రమంలోనే మనకు తినేందుకు అనేక రకాల పిండి వంటలు అందుబాటులో ఉన్నాయి. అయితే బయట మార్కెట్‌లోనూ మనకు స్వగృహ ఫుడ్స్‌లో రకరకాల పిండి వంటలను తయారు చేసి విక్రయిస్తుంటారు. ఇక ఎవరి ఇష్టానికి తగినట్లు స్వీట్ లేదా కారం ఆహారాలను కొని తింటుంటారు. అయితే ఏ వంటకం అయినా సరే వాటిల్లో చాలా వరకు నువ్వులను వాడుతారు. తీపి లేదా కారం వంటకాలు ఏవి అయినా నువ్వులు పడితే టేస్ట్ అదిరిపోతుంది. ఈ క్రమంలోనే నువ్వులతో చేసిన పలు వంటకాలను కూడా చాలా మంది ఇష్టంగా తింటుంటారు. అయితే వాస్తవంగా చెప్పాలంటే నువ్వులు మనకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. రోజూ గుప్పెడు నువ్వులను నేరుగా అలాగే తినవచ్చు. దీంతో అనేక లాభాలను పొందవచ్చు.

**భారతీయులు నువ్వులను ఎంతోకాలం నుంచి పలు వంటల్లో ఉపయోగిస్తున్నారు. నువ్వుల నుంచి తీసిన నూనెతో అనేక వంటకాలు చేసుకోవచ్చు. అలాగే నువ్వులను పలు సాంప్రదాయ ఔషధాల తయారీలోనూ ఉపయోగిస్తున్నారు. సైజులో చిన్నగా కనిపించే నువ్వుల్లో మన శరీరానికి మేలు చేసే విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ప్రపంచంలో అత్యంత ఆరోగ్యకరమైన ఆహారాల్లో నువ్వులు ఒకటిగా ఉన్నది. ఈ క్రమంలో నిత్యం గుప్పెడు నువ్వులు తింటే మనకు ఎలాంటి లాభాలు కలుగుతాయో తెలుసుకుందాం.**

**పోషకాలు అధికం..**

నువ్వుల్లో అనేక పోషకాలు ఉంటాయి. వీటిల్లో ప్రోటీన్లు, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. అలాగే క్యాల్షియం, పలు రకాల బి విటమిన్లు, విటమిన్ ఇ, యాంటీ ఆక్సిడెంట్లు నువ్వుల్లో సమృద్ధిగా ఉంటాయి. ఇవన్నీ మనకు పోషణను, శక్తిని అందిస్తాయి. 100 గ్రాముల నువ్వులను తినడం వల్ల మనకు సుమారుగా 500 క్యాలరీల మేర శక్తి లభిస్తుంది. 100 గ్రాముల నువ్వుల ద్వారా 23.4 గ్రాముల పిండి పదార్థాలు, 11.8 గ్రాముల ఫైబర్, 17.7 గ్రాముల ప్రోటీన్లు, 975 మిల్లీగ్రాముల క్యాల్షియం, 14.6 మిల్లీగ్రాముల ఐరన్, 629 మిల్లీగ్రాముల ఫాస్ఫరస్, 468 మిల్లీగ్రాముల పొటాషియం, 351 మిల్లీగ్రాముల మెగ్నిషియం లభిస్తాయి. కనుక నువ్వులను పోషకాలకు గనిగా చెప్పవచ్చు.

**గుండెకు మంచిది..**



నువ్వులలో క్యాల్షియం, మెగ్నిషియం సమృద్ధిగా ఉంటాయి. ఇవి బీపీని తగ్గిస్తాయి. గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. దీంతో హార్ట్ ఎటాక్ రాకుండా ఉంటుంది. నువ్వుల్లో మోనో అన్‌శాచురేటెడ్, పాలీ అన్‌శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. ఇవి ఆరోగ్యకరమైన కొవ్వుల జాబితాకు చెందుతాయి. కనుక గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. అమెరికన్ హార్ట్ అసోసియేషన్ చెబుతున్న ప్రకారం మోనో అన్‌శాచురేటెడ్, పాలీ అన్‌శాచురేటెడ్ కొవ్వులను తీసుకుంటే గుండె జబ్బులు వచ్చే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయట. కనుక నువ్వులను తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలి. వీటిని తింటే యాంటీ ఆక్సిడెంట్లు సైతం పుష్కలంగా లభిస్తాయి. ముఖ్యంగా లిగ్నన్స్ వీటిలో అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్ గుణాలను కలిగి ఉంటాయి. అందువల్ల అల్జీమర్స్, క్యాన్సర్, గుండె జబ్బులు రాకుండా ఉంటాయి.



**జీర్ణ సమస్యలకు చెక్..**

నువ్వుల్లో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది లూబ్రికెంట్ మాదిరిగా పనిచేస్తుంది. అందువల్ల నువ్వులను రోజూ తింటే సుఖ విరేచనం అవుతుంది. మలబద్దకం నుంచి బయట పడవచ్చు. వీటిల్లో ఉండే జింక్ రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. నువ్వుల్లో ఉండే కాపర్, మెగ్నిషియం కండరాల వాపులు, నొప్పులను తగ్గించడంత పాటు అలర్జీల నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. నువ్వుల్లో క్యాల్షియం సమృద్ధిగా ఉంటుంది.
ఇది ఎముకలను త్వరగా అతుక్కునేలా చేస్తుంది. ఎముకలను బలంగా, ఆరోగ్యంగా ఉంచుతుంది. నువ్వులను తింటుంటే షుగర్ లెవల్స్‌ను సైతం కంట్రోల్ చేయవచ్చు. ఇలా నువ్వులను రోజూ గుప్పెడు తింటుంటే ఎన్నో అద్భుతమైన లాభాలను పొందవచ్చు.



## ఫ్రెంచ్ టోస్ట్

**కావలసిన పదార్థాలు..** బ్రెడ్ స్లైసెస్: నాలుగు, గుడ్లు: రెండు, పాలు: అర కప్పు, ఫ్రెష్ క్రీమ్: ఒక టేబుల్ స్పూన్, దాల్చినచెక్క పొడి: పావు టీస్పూన్, కరక్కాయ పొడి: చిటికెడు, చక్కెర: రెండు టేబుల్ స్పూన్లు, వెనిలా ఎసెన్స్: నాలుగు చుక్కలు, ఉప్పు: చిటికెడు, వెన్న: ఒక టేబుల్ స్పూన్, తేనె: రెండు టేబుల్ స్పూన్లు.

**తయారీ విధానం...** ఒక గిన్నెలో గుడ్లు, పాలు, ఫ్రెష్‌క్రీమ్, దాల్చిన చెక్క, కరక్కాయ పొడి, చక్కెర, ఉప్పు, వెనిలా ఎసెన్స్ వేసి కలగలపాలి. స్టవ్ మీద పెనం పెట్టి వేడి చెయ్యాలి. బ్రెడ్ ముక్కలను గుడ్ల మిశ్రమంలో ముంచి పెనంపై మెల్లగా తిప్పుతూ రెండు వైపులా వెన్నవేసి కాల్చుకోవాలి. పై నుంచి తేనె వేసి వడ్డించుకుంటే నోరూరించే ఫ్రెంచ్ టోస్ట్ సిద్ధం.

## పెసరట్టు పిండి ఢోక్లా.. ఫ్యూజన్ క్యుజిన్

**కావలసిన పదార్థాలు: పెసరట్టు పిండి: రెండు కప్పులు**
**అల్లం : చిన్న ముక్క పచ్చిమిరపకాయలు: అయిదారు**
**పంచదార: 1 టేబుల్ స్పూన్, ఈనో ఫ్రూట్ సాల్ట్: 1 ప్యాకెట్**
**నూనె: 1 టేబుల్ స్పూన్, నువ్వులు: అర టేబుల్ స్పూన్**
**ఆవాలు: 1 టేబుల్ స్పూన్, కరివేపాకు: నాలుగు రెబ్బలు**
**ఉప్పు: రుచికి తగినంత**

**తయారీ విధానం:**

ముందుగా అల్లాన్ని సన్నగా తురిమి పక్కకు పెట్టుకోవాలి. పచ్చిమిరపకాయల్ని పేస్ట్‌లా చేసుకోవాలి. వీటితోపాటు కొంచెం ఉప్పు, ఈనో సాల్ట్, పంచదారను పెసరట్టు పిండికి జోడించి బాగా కలపాలి. తర్వాత ఒక గిన్నెలో వేడినీళ్లు పోసుకుని ఆవిరి కుడుములు వేసినట్టు ఈ పిండితో కుడుములా వేయాలి. లేదా ఇడ్లీ ప్లేట్లకు కాస్త నెయ్యి రాసి ఈ పిండితో ఇడ్లీల్లా వేసుకోవాలి. తర్వాత వాటిని చిన్న చిన్న ముక్కలుగా కోయాలి. ఓ బాణలిలో కాస్త నూనె వేసి నువ్వులు, ఆవాలు, కరివేపాకు పోపు పెట్టి చిటపటలాడగానే అందులో ఈ ముక్కలు వేసి కలిపి పొయ్యి ఆపేయాలి. ఇంకేం, తెలుగు స్టయిల్లో గుజరాతీ వంటకం ఢోక్లా రెడీ!

మార్కెట్



## మరోసారి ఉద్యోగుల తొలగింపుకు సిద్ధమైన అమెజాన్

టెక్ ప్రపంచంలో ఎప్పుడేం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. కృత్రిమ మేధ (ఏఐ) రాక, ఆర్థిక మందగమనం, వ్యయ నియంత్రణ చర్యల పేరిట టెక్ దిగ్గజాలు మెటా, ఫేస్‌బుక్, అమెజాన్, గూగుల్ సహా పలు కంపెనీలు లేఆఫ్స్‌కు తెగబడుతున్నాయి. ఆయా సంస్థలు గత ఐదేళ్లలో వేల సంఖ్యలో ఉద్యోగులకు లేఆఫ్స్ ప్రకటించాయి. కొలువుల కోత ఎప్పుడు తమకు ఎసరు పెడుతుందనే గుబులుతో టెకీలు బిక్కుబిక్కుమంటున్నారు. ఇక కొత్త ఏడాదిలోనూ కొలువుల కోత సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నాయి. తాజాగా ఇ-కామర్స్ దిగ్గజ సంస్థ అమెజాన్ మరోసారి భారీ స్థాయిలో ఉద్యోగుల తొలగింపుకు సిద్ధమైంది. తాజారౌండ్‌లో కమ్యూనికేషన్ విభాగానికి చెందిన ఉద్యోగులను ఇంటికి పంపించేందుకు రెడీ అయ్యింది. కార్యాచరణను సమర్థవంతంగా మార్చడంతో పాటు ఖర్చులను తగ్గించడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ పేర్కొంది. అమెజాన్ కార్యకలాపాల సమర్థతను పెంచేందుకు ఉద్యోగుల తొలగింపు సహాయపడుతుందని కంపెనీ అభిప్రాయపడింది. లేఆఫ్స్‌కు గురైన ఉద్యోగులకు అవసరమైన సాయం చేస్తామని తెలిపింది. కాగా, అమెజాన్ సీఈఓగా ఆండీ జస్సీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి కంపెనీ పునరుద్ధరణ చర్యల్లో భాగంగా వరుసగా ఉద్యోగుల తొలగింపులను ప్రకటిస్తూనే ఉంది. సంస్థ వ్యయ తగ్గింపు చర్యల్లో భాగంగా 2022లో ఏకంగా 27,000 మంది ఉద్యోగులను తొలగించింది. అయితే, తాజా రౌండ్‌లో ఎంతమందిపై ప్రభావం ఉంటుందన్నది మాత్రం తెలియరాలేదు.



## లాభాల్లో ముగిసిన మార్కెట్లు

**- మూడుశాతం పెరిగిన సిప్లా..!**

దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడో సెషన్‌లో లాభాల్లో ముగిశాయి. గ్లోబల్ మార్కెట్‌లో మిశ్రమ సంకేతాలతో పాటు వడ్డీ రేట్లపై యూఎస్ రిజర్వ్ యథాతథంగా కొనసాగించిన నేపథ్యంలో మార్కెట్లు లాభాల్లో మొదలయ్యాయి. ఉదయం లాభాలతో మొదలైన మార్కెట్లు పొద్దంతా లాభాల్లోనే కొనసాగాయి. మూడో సెషన్‌లో సూచీలు స్వల్పంగా పతనం కాగా.. చివరి అరగంటలో మళ్లీ కోలుకొని లాభాల్లో ముగిశాయి. గురువారం ఉదయం సెన్సెక్స్ 76,598.84 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 76,401.13 పాయింట్ల కనిష్ఠానికి పడిపోయిన సెన్సెక్స్.. గరిష్ఠంగా 76,962.88 పాయింట్ల వరకు చేరింది. చివరకు 226.85 పెరిగి.. 76,759.81 వద్ద ముగిసింది. ఇక నిఫ్టీ 86.40 పాయింట్లు పెరిగి 23,249.50 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో దాదాపు 2,051 షేర్లు లాభాను నమోదు చేశాయి. మరో



1,734 షేర్లు నష్టపోగా.. 117 షేర్లు మారలేదు. నిఫ్టీలో భారత్ ఎలక్ట్రానిక్స్, హీరో మోటోకార్ప్, భారతీ ఎయిర్‌టెల్, సిప్లా, పవర్ గ్రిడ్ కార్ప్ లాభాలను ఆర్జించాయి. టాటా మోటార్స్, శ్రీరామ్ ఫైనాన్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, బజాజ్ ఫిన్‌సర్వ్, అదానీ పోర్ట్స్ నష్టపోయాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. ఆటో, ఐటీ, మీడియా, కన్స్యూమర్ డ్యూరబుల్స్ 0.4–2 శాతం మధ్య పతనం కాగా.. చమురు, గ్యాస్, పవర్, ఫార్మా, పీఎస్‌యూ, ఎఫ్ఎంసీజీ, రియాల్టీ 0.5శాతం నుంచి ఒకశాతం వరకు మధ్య పెరిగాయి. ఎన్ఎస్ఈలో ఫార్మాస్యూటికల్ దిగ్గజం సిప్లా మూడుశాతం లాభపడగా.. పవర్ గ్రిడ్, మహీంద్రా అండ్ మహీంద్రా రెండూ 2.76 శాతం వృద్ధి చెందాయి. బజాజ్ ఫైనాన్స్ 2.67 శాతం లాభపడింది. చమురు దిగ్గజం ఓఎన్‌జీసీ 2.45శాతం పెరిగింది.

## క్రెడిట్ స్కోర్ తక్కువగా ఉన్నా నో ప్రోబ్లమ్..



**ప్రతి ఒక్కరికీ జీవితంలో ఏదో ఒక సమయంలో రుణం తీసుకునే అవసరం వస్తుంది. అనుకోకుండా వచ్చిన ఖర్చులు, వైద్య చికిత్సలు, పిల్లలు చదువులు, స్థలం కొనుగోలు చేయడం.. ఇలా అనేక కారణాలు దీని వెనుక ఉండవచ్చు. సాధారణంగా రుణాల కోసం మొదటగా బ్యాంకులను సంప్రదిస్తాం. బ్యాంకు అధికారులు ముందుగా మన క్రెడిట్ స్కోర్ ను పరిశీలిస్తారు. అది మెరుగ్గా ఉంటేనే రుణం మంజూరు చేస్తారు. లేకపోతే మన రుణ దరఖాస్తును తిరస్కరిస్తారు. అయితే తక్కువ స్కోర్ ఉండి, రుణం పొందలేనివారు కూడా వేరే మార్గాల్లో రుణం పొందే అవకాశం ఉంది. అవి ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.**

క్రెడిట్ స్కోర్ 300 నుంచి 900 మధ్యలో ఉంటుంది. మన ఆర్థిక లావాదేవీలు అంటే గతంలో తీసుకున్న రుణాలను చెల్లించిన విధానం, వాయిదాలు కట్టిన పద్ధతిని బట్టి స్కోర్ నిర్ణయిస్తారు. క్రెడిట్ స్కోర్ 750 కంటే ఎక్కువగా ఉంటే చాలా మంచిదిగా లెక్కిస్తారు. 600 కంటే తక్కువ ఉండే చెత్త స్కోర్ అని అర్థం. అయితే అత్యవసర సమయంలో తక్కువ క్రెడిట్ స్కోర్ ఉన్నవారు కూడా ఈ కింద తెలిపిన విధానాలను పాటిస్తే ప్రయోజనం కలుగుతుంది.

**క్రెడిట్ స్కోర్ ను తెలుసుకోండి...** రుణం కోసం దరఖాస్తు చేయడానికి ముందుగానే క్రెడిట్ స్కోర్ తెలుసుకోవడం చాలా ముఖ్యం. దాని వల్ల మీ ఆర్థిక స్థితిని అంచనా వేయడానికి, రుణం ఆమోదంలో సవాళ్లను అధిగమించడానికి వీలుంటుంది.

**రుణదాతలు...** దేశంలోని కొన్ని ఆర్థిక సంస్థలు పేలవమైన క్రెడిట్ చరిత్ర కలిగిన వ్యక్తులకు రుణాలు అందజేస్తాయి. అయితే వడ్డీ రేటు కొంచెం అధికంగా ఉండవచ్చు. సంప్రదాయ బ్యాంకులతో పోల్చితే క్రెడిట్ స్కోర్ విషయంలో కొంచెం ఉదారంగా ఉంటారు.

**సెక్యూర్డ్ లోన్...** క్రెడిట్ స్కోర్ తక్కువగా ఉండే సెక్యూర్డ్ లోన్ కోసం దరఖాస్తు చేసుకోండి. ఈ సందర్భంలో కారు, స్థిరాస్తి, ఫిక్స్ డ్ డిపాజిట్ వంటి వాటిని తాకట్టు పెట్టవచ్చు. అయితే రుణాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైతే, తాకట్టు పెట్టిన ఆస్తి కోల్పోయే ప్రమాదం ఉంది.

**గ్యారెంటర్, సహ దరఖాస్తుదారుడు...** మంచి క్రెడిట్ స్కోర్ ఉన్నసహ దరఖాస్తుదారుడు, లేదా గ్యారెంటర్ తో రుణం ఆమోదం పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. మీ క్రెడిట్ స్కోర్ తక్కువ ఉన్నా ఎలాంటి ఇబ్బంది ఉండదు.

**క్రెడిట్ స్కోర్ ను మెరుగుపర్చుకోవడం...** క్రెడిట్ స్కోర్ ను మెరుగుపర్చుకోవడం అత్యుత్తమ విధానాలలో ఒకటి. దాని వల్ల భవిష్యత్తులో సులువుగా రుణం పొందే అవకాశం కలుగుతుంది.

**స్థిరమైన ఆదాయ రుజువు...** లోన్ కోసం దరఖాస్తు చేసేటప్పుడు స్థిరమైన ఆదాయ రుజువులు సమర్పించాలి. మీరు రుణవాయిదాల (ఈఎంఐ)ను సక్రమంగా చెల్లిస్తారనే నమ్మకం బ్యాంకులకు వాటి వల్లే కలుగుతుంది. దాని కోసం జీతం స్లిప్పులు, బ్యాంక్ స్టేట్ మెంట్లు, ఆదాయపు పన్నురిటర్న్స్ సమర్పించాలి.

**స్వల్పకాలిక రుణాలు...** స్వల్పకాలిక రుణాలతో క్రెడిట్ స్కోర్ ను మెరుగుపర్చుకోవచ్చు. వీటి వల్ల రుణదాతలకు పెద్దగా నష్టం ఉండదు. వీటిని తీసుకుని సక్రమంగా చెల్లించడం వల్ల క్రెడిట్ స్కోర్ బాగుపడుతుంది.

## అమెరికానూ వెనక్కునెట్టేసిన చైనా ఏఐ

ప్రస్తుతం ప్రపంచాన్ని ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ ఏలుతోందనే చెప్పవచ్చు. అన్ని రంగాల్లో దీని వినియోగం విపరీతంగా పెరిగింది. మనిషి రూపొందించిన ఈ సాంకేతికత.. మానవుల కన్నా పనులను వేగవంతంగా, దోషాలు లేకుండా చేస్తోంది. ఆధునిక సమాజంలో మార్కెట్ లోకి వస్తున్న అన్ని రకాల ఎలక్ట్రానిక్స్ వస్తువుల్లోనూ ఏఐ టెక్నాలజీ తప్పనిసరిగా ఉంటుంది. ఈ నేపథ్యంలో ప్రపంచ దేశాలు కోట్లాది రూపాయలను ఖర్చు చేసి కొత్త ఏఐ టెక్నాలజీలను రూపొందిస్తున్నాయి. అయితే చైనాకు చెందిన ఓ స్టార్టప్ కంపెనీ అతి తక్కువ ఖర్చుతో డీప్ సీక్ అనే ఏఐ టెక్నాలజీని తీసుకు వచ్చింది. ప్రస్తుతం ప్రపంచంలో ఇదే హాట్ టాపిక్ గా మారింది. ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ)లో ఒకప్పుడు చాట్ జీపీటీ సంచలనం రేపింది. దీని ద్వారా ఏపని నైనా అత్యంత వేగంగా చేసుకునే వీలు కలిగింది. ఆ తర్వాత మైక్రోస్టాఫ్, గూగుల్, మెటా, అమెజాన్ తదితర సంస్థలు ఏఐ విభాగంలోని ప్రవేశించాయి. అయితే దీనిలోఎప్పుడూ అమెరికా ఆధిపత్యం.చెలాయిస్తూ వస్తోంది. ఇప్పుడు తెరపైకి వచ్చిన డీప్ సీక్ తో అమెరికా ఆధిపత్యానికి దెబ్బ తగిలింది. ముఖ్యంగా చాట్ జీపీటీకి పోటీకి నిలిచింది. చైనాకు చెందిన లియాంగ్ వెన్ ఫెంగ్ 2023 మే నెలలో డీప్ సీక్ ఏఐని తీసుకువచ్చారు. అయితే 2025లో ప్రారంభంలో ఇది చాలా పేరులోకి వచ్చింది. డీప్ సీక్ వీ3, డీప్ సీక్ ఆర్1 పేరిట విడుదల చేసిన కొత్త మోడళ్లు బాగా ప్రాచుర్యం పొందాయి. వీటిని పూర్తి ఉచితంగా అందజేయడం విశేషం. దీంతో ఈ మోడళ్లపై వినియోగదారులు ఆసక్తి చూపుతున్నారు. ఓపెన్ ఏఐ, క్లాడ్ సోనెట్ తదితర సంస్థలు తమ ఏఐని వినియోగించుకునేందుకు కొంత మొత్తాన్ని వసూలు చేస్తున్నాయి. సబ్ స్క్రిప్షన్ లేకుండా కొన్ని సంస్థలు ఏఐ మోడళ్లను అందిస్తున్నాయి. అయితే వాటికి కొన్ని పరిమితులు ఉన్నాయి. కానీ డీప్ సీక్ వాటికి భిన్నంగా ఎన్నో ప్రయోజనాలను ఉచితంగా అందిస్తోంది. డీప్ సీక్ వీ3 అనేది సాధారణ ప్రయోజన మోడల్ కాగా, డీప్ సీక్ ఆర్1 మరింత లోతుగా ఆలోచిస్తుంది. ప్రత్యర్థులతో పోల్చితే తక్కువ వనరులను ఉపయోగించుకుని ఇవి పనిచేస్తాయి. మిక్స్చర్ ఆఫ్ ఎక్స్ ఫర్ట్ (ఎంఈవో) అనే ఆర్కిటెక్చర్ వల్ల డీప్ సీక్ కు అత్యంత పేరు వస్తోంది. ప్రశ్నలు ప్రాసెస్ చేయడానికి అవసరమైన కంప్యూటింగ్ పవర్ ను తగ్గిస్తుంది. దీని వల్లే డీప్ సీక్ కు వేగ



వంతమైన పురోగతికి సాధ్యమైంది. సోషల్ మీడియాతో పాటు యాపిల్ యాప్ స్టోర్స్ లోనూ డీప్ సీక్ అత్యంగా వేగంగా దూసుకెళుతోంది. అమెరికా, యూకే, చైనాలో టాప్ ఫ్రీ అప్లికేషన్ జాబితాలో ఓపెన్‌ఏఐని దాటేసింది. అంతేకాకుండా అమెరికా టెక్ పరిశ్రమను కుదిపేసింది. డీప్ సీక్ టెక్నాలజీని వినియోగించుకోవడం చాలా సులభం. చాట్ డీప్ సీక్ వెబ్ సైట్ లోకి వెళ్లి మెయిల్ ఐడీతో లాగిన్ అవ్వాలి. అనంతరం ఈ ఏఐ చాట్ బాట్ లను ఉచితంగా వినియోగించుకోవచ్చు. లాగిన్ అయిన వెంటనే డాల్ఫిన్ లోగోతో కూడిన చాట్ పేజీ ఓపెన్ అవుతుంది. వెబ్ పేజీ, యాప్, ఏపీఐ రూపంలో అందుబాటులో ఉంటుంది.

## క్షయ వ్యాధి నిర్మూలనకు కృషి

### -జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అన్న ప్రసన్నకుమారి



**పెద్దపల్లి, జనవరి30(నినాదం న్యూస్):** మండలంలోని రాగినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల పెద్దపల్లి పట్టణ ఆరోగ్య మందిర్ తిలక్ నగర్, కమ్మరివాడ లో ప్రభుత్వం ప్రవేశపెడుతున్న నిక్షయ్ శిబిర్ కార్యక్రమాన్ని డా.ప్రసన్న కుమారి ఆదేశాల మేరకు నిర్వహించడం జరుగుతుందని,పెద్దపల్లి క్షయ వ్యాధి నిర్మూలనకు పట్టణంలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం కావాలని టి.బి. యూనిట్ సీనియర్ చికిత్స పర్యవేక్షకులు దేవ తిరుపతి అన్నారు.జిల్లా క్షయ నిర్మూలన అధికారి డాక్టర్ కె.వి సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఇట్టి వైద్య శిబిరంలో పాల్గొన్న వారికి స్క్రీనింగ్ సంతోష్ కుమార్, నిర్వహించి అనుమానిత లక్షణాలున్న వారికి పరీక్షలు నిర్వహించి వారి నుండి కఫాన్ని సేకరించి ప్రభుత్వ ఆసుపత్రికి పంపించారు.వ్యాధి నిర్ధారణయైన వారికి ప్రభుత్వం ఉచితంగా ఆరు నెలల మందులను అందిస్తుందని తెలిపారు.బాధితుల నుండి కఫాన్ని సేకరించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎల్.హెచ్.ఎస్ మమత, నోడల్ పర్సన్ లక్ష్మి, ఏ.ఎన్.ఎం సంతోష, ఆశలు శ్రీమతి మాలతి వాణి,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య అమర వీరులకు ఘన నివాళి

### -అదనపు కలెక్టర్ డి.వేణు



**పెద్దపల్లి, జనవరి30(నినాదం న్యూస్):** మన దేశ స్వాతంత్ర్య సాధన కోసం పోరాడిన సమరయోధులు,అమర వీరులకు ఘనంగా నివాళులు అర్పించారు.గురువారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అమరుల దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జనవరి 30న అమరుల దినోత్సవంగా నిర్వహిస్తున్నామని,మన దేశ స్వాతంత్ర్యం కోసం విరోచితంగా పోరాడి ప్రాణాలు అర్పించిన అనేక మంది అమర వీరులను స్మరిస్తూ 2 నిమిషాల పాటు మౌనం పాటించడం జరిగిందని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సూపరిండెంట్ బండి ప్రకాష్,ఎడి మైన్స్ శ్రీనివాస్, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ అన్న ప్రసన్న కుమారి,డివైఎస్ ఓ సురేష్ , డివిహెచ్ ఓ శంకర్,బీసీ వెల్ఫేర్ అధికారి రంగారెడ్డి,జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ పాల్స్‌లో
## ఘనంగా క్రీడా దినోత్సవ వేడుకలు...!!!



**పెద్దపల్లి, జనవరి30(నినాదం న్యూస్):** గోదావరిఖని జనవరి 31 (నినాదం న్యూస్): పెద్దపెల్లి జిల్లా గోదావరిఖని లోని స్థానిక గాంధీ నగర్ లో ఉన్న సెయింట్ పాల్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో క్రీడా దినోత్సవము ఘనముగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పాఠశాల బిషప్ జీ వర్గీస్, కర్రోస్పాండెంట్ థామస్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతూ తో పాటు ఆటలలో కూడా రాణించాలని తద్వారా మానసిక ఉల్లాసం తో పటు శారీరక దృఢత్వం అలవడుతుందని తెలిపారు. మన గోదావరిఖని నుండి చాల మంది విద్యార్థులు జాతీయ ,అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నారని మీరు కూడా అ విధముగా రాణించాలని సూచించారు అనంతరం పాఠశాల డైరెక్టర్ శిబిన్ జాన్ మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోని విద్యార్థులందరూ ఆటలపై ద్రుష్టి సారించి తద్వారా జాతీయ అంతర్జాతీయ స్థాయి లో రాణించాలని తెలిపారు. అనంతరం వివిధ క్రీడలలో విజయం సాధించిన విద్యార్థులకు మరో విశిష్ట అతిధి ఎస్వోటు జి ఎం గోపాల్ సింగ్ బహుమతులు అందించి అభినందిచారు. ఇంకా ఈ కార్యక్రమములో పాఠశాల ప్రిన్సిపాల్ వాని, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు అధిక సంఖ్యలో పోషకులు పాల్గొన్నారు.

## మందక్రిష్ణకు పద్మశ్రీ ప్రకటించడం గర్వకారణం




**పెద్దపల్లి, జనవరి30(నినాదం న్యూస్):** దేశ ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో దళితలకు ఆత్మగౌరవం పెరిగిందని ఎమ్మార్పిఎస్ నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపకులు మందక్రిష్ణకు కేంద్ర ప్రభుత్వం పద్మ శ్రీ. ప్రకటించడంతో ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం హాయం లో పద్మ శ్రీ. అవార్డుల ప్రకటనలో తెలంగాణా ప్రాంతానికి అన్యాయం జరిగిందని అన్నారు.30 యేళ్ళుగా అలుపెరుగని పోరాటం చేస్తున్న మందక్రిష్ణకు పద్మశ్రీ ప్రకటించిన భారతీయ జనతా పార్టీకి, ప్రధాని నరేంద్రమోదీకి కొత్తపల్లి గ్రామశాఖ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జోగు రాజయ్య,పల్లె విజయ్ కుమార్, ఇజ్రాయిల్,కొండయ్య,హనుమయ్య, కనుకయ్య,శివశంకర్,రాజేందర్, కనుగొన్న సదానందం,పేరుక సంతోష్, స్వామి,లక్ష్మణ్,అరవింద్,ముఖ్య అతిథి భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు పల్లె సదానందం పాల్గొన్నారు.

## హామీలు విస్మరించిన ప్రభుత్వం

### గాంధీ విగ్రహానికి వినతి



**మంచిర్యాల ప్రతినిధి, జనవరి 30 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు పేర్కొన్నారు.ప్రభుత్వం ఏర్పడి 420 రోజులు పూర్తి చేసుకుంటున్నా.. ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలు అమలు చేయని నేపథ్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ ఎన్నో హామీలను ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసిందని పేర్కొన్నారు. డిక్లరేషన్ల పేరుతో, హామీల పేరుతో, గ్యారంటీల పేరుతో 420 బూటకపు హామీలు ఇచ్చిందని పేర్కొన్నారు.వంద రోజుల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని చెప్పి.. 420 రోజులైనా హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. ఎన్నికల్లో విజయం సాధించి, అధికారంలోకి వచ్చిన రోజు నుండే హామీలపై రకరకాల సాకులతో కాలం వెళ్లదీస్తూ, కొన్ని పథకాలకు కొర్రీలు పెట్టి లబ్ధిదారులను తగ్గించే ప్రక్రియ ప్రభుత్వం ప్రారంభించిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి తో పాటు కాంగ్రెస్ నేతలంతా అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గాదె సత్యం, మరియు మాజీ కౌన్సిలర్లు అంకం నరేష్,తోట తిరుపతి, చంద్రశేఖర్ హాండే, ఎడ్ల శంకర్,పడాల శ్రీనివాస్,మరియు నాయకులు ఎర్రం తిరుపతి,వోడ్నాల రవీందర్,సాగి వెంకటేశ్వర రావు,జూపాక సుదీర్,గట్టయ్య,గొర్ల సంతోష్,కర్రు శంకర్,బల్లికొండ రమేష్,గుమ్మడి శ్రీనివాస్,అడ్లకొండ రవి గౌడ్,కటం రాజు,ప్రవీణ్, సోహెల్ గార్లు,మరియు హాజీపూర్ మండల పార్టీ అధ్యక్షులు మొగిలి శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ మందపల్లి శ్రీనివాస్, నంనూర్ మాజీ సర్పంచ్ బేర పోచయ్య, మరియు కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులందరూ పాల్గొనడం జరిగింది.

## మండల అధ్యక్షుడిగా అశోక్



**మంచిర్యాల ప్రతినిధి, జనవరి 30 (నినాదం న్యూస్):** తెలంగాణ ఎరుకల ప్రజా సమితి (టీ వై పి ఎస్),నెన్నెల మండల అధ్యక్షుడిగా ఉండాడి అశోక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు గురువారం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ఉండాడి ఎల్లయ్య, బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు ఉండాడి రవి నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు ఉండాడి అశోక్, ఉపాధ్యక్షులు ఉండాడి రాకేష్ లకు నియామక పత్రాలను అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎరుకల జాతి చైతన్యం కోసం, ఎరుకల ప్రజా సమితి, ఎరుకల మహిళ సమితి బలోపేతం కోసం, కుల ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం పోరాటాలు చేయాలని నూతన కార్యవర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జగన్నాధుల సత్యక్క, జగన్నాధుల శిరీష, జగన్నాధుల స్వప్న, ఉంద్రాల సంతోష్, జగన్నాధుల ప్రభుదేవా పాల్గొన్నారు.

# రక్తదానం చేయండి.. ప్రాణాలు కాపాడండి

- స్వచ్ఛందంగా రక్తదానం చేయడం అభినందనీయం
- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




**మంచిర్యాల ప్రతినిధి, జనవరి30(నినాదం న్యూస్):** రక్తదానం చేసి నిండు ప్రాణాలు కాపాడాలని కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదానం, కంటి పరీక్షల శిబిరానికి డి.సి.పి. భాస్కర్, జిల్లా రవాణా అధికారి సంతోష్ కుమార్, ఆసుపత్రి పర్యవేక్షకులు హరిశ్చంద్రా రెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రమాదాలు, అత్యవసర సమయాలలో రక్తం కావలసిన వారి సంక్షేమం కోసం స్వచ్ఛందంగా రక్తదానం చేయడం అభినందనీయమని అన్నారు. అన్ని దానాలలో కన్నా రక్తదానం చాలా గొప్పదని, ఒకరి ప్రాణాలు కాపాడటం ఎంతో సంతోషాన్ని ఇస్తుందని అన్నారు. 40 ఏళ్ల వయస్సు దాటిన ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని, ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చడం డ్రైవర్ల బాధ్యత అని అన్నారు. వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని, రోడ్డు ప్రమాదాల నియంత్రణలో తమ వంతు పాత్ర పోషించాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లు, ఇతర వాహనాల చోదకులు సీటు బెల్ట్ తప్పనిసరిగా పాటించాలని, కూడళ్ళ వద్ద సిగ్నల్ తప్పనిసరిగా అనుసరించాలని, నియంత్రిత వేగంతో వాహనాన్ని నడపాలని తెలిపారు. వాహనం నడిపే సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించకూడదని, మద్యం సేవించి వాహనం నడుపకూడదని, వాహనానికి సంబంధించిన ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, పొల్యూషన్, డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని తెలిపారు. ప్రభుత్వం రోడ్డు ప్రమాదాల నివారణకు అనేక చర్యలు తీసుకుంటుందని, వేగ నిరోధకాలతో పాటు వాహనదారులు అర్థమయ్యే విధంగా ప్రమాద ప్రాంతాలు, మూల మలుపు ఇతర అన్ని ప్రాంతాలలో సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. వాహన తనిఖీలలో డ్రంక్ అండ్ డ్రైవ్లో దొరికినట్లయితే జరిమానా విధించడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. 18 ఏళ్లు నిండని వారికి లైసెన్స్ లేని వారికి వాహనాలు ఇవ్వరాదని తెలిపారు. రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా రోడ్డు భద్రతా నియమ, నిబంధనలను వివరిస్తూ ప్రజలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రక్తదాన శిబిరంలో 53 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారని, అనంతరం రక్తదానం చేసిన వారికి ధృవ పత్రాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎం.వి.ఐ, రంజిత్, ఎ.ఎం.వి.ఐ. ఖాసీం, సూర్యతేజ, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు చందూరి మహేందర్, సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ వర్ధంతి వేడుకలు



**పెద్దపల్లి, జనవరి30(నినాదం న్యూస్):** జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి ని పురస్కరించుకొనిఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు ఆదేశాల మేరకు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భూషణ వేణి సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి స్థానిక కాంగ్రెస్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులుఅర్పించారు.ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భూషణ వేణి సురేష్ గౌడ్ మాట్లాడుతూ జాతిపిత మహాత్మా మహాత్మా గాంధీ 1921లో భారత జాతీయ కాంగ్రెస్ నాయకత్వం లో అంటరానితనం మహిళల చేయూత తను కలలు కన్న స్వరాజ్యం కోసం ప్రచారం చేస్తూ స్వాతంత్రం కోసం అహింసా మార్గాన్ని ఎన్నుకొని ఉప్పు సత్యాగ్రహం క్విట్ ఇండియా ఉద్యమం స్వదేశీ వస్త్రాల బహిష్కరణ వంటి ఎన్నో ఉద్యమాలు చేశాడని కొనియాడారు.అలాగే రాబోవు రోజుల్లో మహాత్మా గాంధీ ఆశయ సాధన కోసం మనందరం పాటుపడాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు తూముల సుభాష్,భూతగడ్డ సంపత్, సోనీ,శ్రీకాంత్,ఎరుకల కల్పనా రమేష్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్,బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బొడ్డుపల్లి శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ నాయకులు బండారి సునీల్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మందల సత్య నారాయణరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు ముస్తాకలి, నదీమ్ మసూద్ హాకిం,ఫసి కాంగ్రెస్ నాయకులు దేవరాజ్,గుట్టు తిర్రి రాజేందర్ సాగర్ పలువురు పాల్గొన్నారు.

## నూతన కార్యాలయం వద్ద వసతులు ఏర్పాటు చేసుకోవాలి



**పెద్దపల్లి, జనవరి30(నినాదం న్యూస్):** నూతన ఎంపిడిఓ కార్యాలయం ఏర్పాటుకు అవసరమైన వసతులు ఏర్పాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి రైల్వే స్టేషన్ రోడ్ సమీపం లోని భవనంలోకి నూతనంగా తరలించిన ఎంపీడీవో కార్యాలయాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెద్దపల్లి ఆర్టీసీ బస్సు డిపో కు ఎంపీడీవో కార్యాలయ భూమి ని అప్పగించినందున, ఎంపిడిఓ కార్యాలయాన్ని రైల్వే స్టేషన్ రోడ్డు లోని నూతన భవనంలోకి మార్చడం జరిగిందని అన్నారు. నూతన కార్యాలయం ముందు ఉన్న ఓపెన్ ప్లేస్ ను కూడా వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.నూతన కార్యాలయం వద్ద అవసరమైన వసతులు కల్పనకు ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ అధికారులకు పేర్కొన్నారు.రాబోయే స్థానిక సంస్థలు, పంచాయతీ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో ఎంపిడిఓ కార్యాలయం పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జడ్పి సీఈఓ నరేందర్,ఎంపీడీవో శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్య పరిష్కారానికి 1912 టోల్ ఫ్రీ నంబర్

- పెద్దపల్లి సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ కే మాధవరావు
- 1912 నంబర్ కు విస్తృతంగా ప్రచారం
- 24/7 వినియోగదారులకు అందుబాటులో అధికారులు
- ప్రతి ట్రాన్స్ఫార్మర్ల పై టోల్ ఫ్రీ నెంబర్ ముద్రణ



**పెద్దపల్లి, జనవరి30(నినాదం న్యూస్):** విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన, నాణ్యమైన సేవలు అందించడం లో భాగంగా ఎటువంటి విద్యుత్ సమస్య తలెత్తిన 1912 టోల్ ఫ్రీనంబర్ కు సంప్రదించాలని పెద్దపల్లి సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ కే మాధవరావు స్పష్టం చేసారు.1912 నంబర్ 24/7 వినియోగదారులకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తారని వ్యక్తం చేశారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి 1912 టోల్ ఫ్రీ నంబర్ నిలుస్తుందని అన్నారు. విద్యుత్ సరఫరాలో తలెత్తే ఇబ్బందులు,ట్రాన్స్ఫార్మర్ల ఫెయిల్యూర్లు,ఫ్యూజ్ ఆఫ్ కాల్స్, లోవోల్టేజి ,బ్రేక్ డౌన్స్, ప్రమాదభరింతగా ఉన్న స్థంబాలు, వైర్లు తదితరవి,విద్యుత్ బిల్లుల సమస్యలు పేరు మార్పు,బిల్లులలో తేడాలు, బిల్లులో ఏమైనా హెచ్చుతగ్గులు ఉన్న,విద్యుత్ మీటర్లలో సమస్యలు,ఆగిపోయిన మీటర్లు,పోయిన మీటర్లు, విద్యుత్ సర్వీసుల సమస్యలు అనగా,నూతన సర్వీసు మంజూరు మరియు సర్వీస్ క్యాన్సలేషన్,అన్ని రకాల విద్యుత్ సేవలో ఉన్నటువంటి సమస్యలు. మొదలగు అన్ని రకాల విద్యుత్ సమస్యల కొరకు టోల్ ఫ్రీ నంబర్ 1912 సంప్రదించి సేవలు పొందగలరని కోరారు. వినియోగదారుల ఫిర్యాదులు సత్వర పరిష్కారం కావడానికి టోల్ ఫ్రీ నంబర్లు ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. వినియోగదారుల అభిప్రాయం కూడా తీసుకోబడుతుందని అన్నారు.ప్రతి వినియోగదారుడు గుర్తుపెట్టుకునేలా టోల్ ఫ్రీ నంబర్ 1912 ను విస్తృతంగా ప్రచారం చేపడుతున్నామని చెప్పారు. రైతులకు అవగాహన కల్పించడం కొరకు ఈనంబర్ ను ప్రతి ట్రాన్స్ఫార్మర్ల పై ముద్రించామని తెలిపారు. సాంకేతికతను జోడించి సత్వర ఫిర్యాదుల పరిష్కారం చేస్తున్నామని చెప్పారు.కార్పొరేట్ కార్యాలయంలో 1912 కు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశామని,నిరంతరం ఉన్నత అధికారుల పర్యవేక్షణ జరుగుతుందని,1912 కు వచ్చిన ఫిర్యాదులను సమీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు.తద్వారా త్వరితగతిన సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు.

## కార్పోరేషన్ విధులను పకడ్బందీగా నిర్వహించాలి...!!

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

మార్చి చివరి నాటికి పూర్తి స్థాయిలో ఆస్తిపన్ను వసూలు చేయాలి

- నగర పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి
- రామగుండం కార్పొరేషన్ పని తీరు పై సమీక్ష




**గోదావరిఖని జనవరి 30 నినాదం న్యూస్:** గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం పురపాలక కార్యాలయంలో కార్పొరేషన్ పనితీరుపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (టి.యూ.ఎఫ్.ఐ.డి.సి) నిధుల ద్వారా చేపట్టిన నగరాభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణ, ఆస్తి పన్ను వసూలు, టౌన్ ప్లానింగ్, తదితర అంశాలను కలెక్టర్ అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ నగరంలో టి.యూ.ఎఫ్.ఐ.డి.సి ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, వరద నియంత్రణ పనులకు ప్రాధాన్యత కల్పిస్తూ వచ్చే వర్షాకాలం నాటికి పూర్తయ్యే విధంగా చూడాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్పొరేషన్ పరిధిలో నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు ఆస్తి పన్ను రాబోయే 2 నెలల కాలంలో మార్చి చివరి నాటికి వసూలు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణ కోసం నూతనంగా కొనుగోలు చేసిన ఆటోలు, ట్రాక్టర్ లు పూర్తి స్థాయిలో వినియోగించాలని, నగరంలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, చెత్త సేకరణ సంబంధించి నిర్దేశిత షెడ్యూల్ ఫాలో కావాలని , రోడ్లపై ఎక్కడ చెత్త లేకుండా చూసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కార్పొరేషన్లు టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలు లేకుండా చర్యలు తీసుకోవాలని, అనుమతి లేకుండా ఎక్కడైనా నిర్మాణాలు జరిగితే వెంటనే తొలగించాలని తెలిపారు.అనంతరం కలెక్టర్ శాంతి నగర్ లోని సెంటర్ డ్రై రీసెర్చ్ సెంటర్ , మేడిపల్లి డంప్ యార్డ్ ను పరిశీలించారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ రామలింగు, ఎస్ఈ శివానందం, ఈఈ రామణ్, ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కటికన పెల్లిలో
## రైతు భరోసా సంబరాలు



**ధర్మారం జనవరి 30 నినాదం న్యూస్:** మండలంలోని కటికనపల్లి గ్రామంలో రైతు భరోసా సంబరాలు... 1773 మంది రైతుల ఖాతాల్లో సుమారు 1కోటి 63 లక్షల రూపాయలు జమ. అయినా సందర్భాన్ని పురస్కరించుకొని సిఎం రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన రైతులు..తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టినటువంటి నాలుగు పథకాలలో ఒకటైన రైతు భరోసా పథకం కింద కటికనపల్లి గ్రామ రైతుల అకౌంట్లో డబ్బులు జమైనందున నేటి రోజున కటికనపల్లి గ్రామంలో మాజీ ఉపసర్పంచ్ రాముడుగు గంగారెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకం చే సారు. ఇట్టి కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రూప్లనాయక్ వైస్ ఛైర్మన్ అరిగే లింగయ్య మరియు కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు తిరుపతి రెడ్డి గ్రామ కాంగ్రెస్ నాయకులు ఈదుల రాజేశ్వర్ రెడ్డి , శివ కుమార్ రెడ్డి , చేపూరి లచ్చయ్య , బోనగిరి పెద్దులు , గూడ పవన్ రెడ్డి , తుమ్మ కనకయ్య ,పొన్నం కృష్ణ ,భువనగిరి అజయ్ కుమార్ ,బల్ల రమేష్, బోనగిరి మహేష్,రేండ్ల సురేష్,ఐలవేణి శ్రీనివాస్,కట్కూరి ప్రతాప్ రెడ్డి చేపూరి శేఖర్ , ఎండికాశీం,గ్రామ నాయకులు, యువకులు, మరియు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజలు లేకుండా జరిపిన పర్యావరణ ప్రజ అభిప్రాయ సేకరణ రద్దు చేయాలి

- ప్రభావిత గ్రామాల డివిజన్ ప్రజల సమక్షంలో జరుపాలి
- రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్



**గోదావరిఖని జనవరి 30 నినాదం న్యూస్:** ప్రజలు లేకుండా జరిపిన పర్యావరణ ప్రజ అభిప్రాయ సేకరణ రద్దు చేయాలి... ప్రభావిత గ్రామాల డివిజన్ ప్రజల సమక్షంలో జరుపాలని రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అధ్యక్షతన గురవారం ఓ ఫంక్షన్ హాల్లో ఎన్టీపీసీ ప్రజాభిప్రాయ సేకరణకు నిరసనగా అఖిల పక్ష జే.ఏ.సి ఎర్పాటు చేశారు. ఈ సందర్భంగా చందర్ మాట్లాడుతూ... రామగుండంలో ఎన్టీపీసీ ఉత్పత్తి నుండి ఇప్పటికే వెలువడుతున్న కాలుష్యం తో ప్రజల ప్రాణాలు పోతున్నాయన్నారు. ఎన్టీపీసీ 2400 మెగావాట్ల ప్రాజెక్టు నిర్మాణం తప్పనిసరి అయుతే సోలార్ ద్వారా నిర్మాణం చేసుకోవాలన్నారు. ఎన్టీపీసీ ప్రజాభిప్రాయ సేకరణకు నిరసనగా అఖిల పక్ష జే.ఏ.సిలో బిఆర్ఎస్ పార్టీ నుండి కోరుకంటి చందర్ బిజెపి నుండి బల్మూరి అమరేందర్ రావు న్యూడెమాక్రసి ఈ.నరేష్ బిఎస్పి ఇరికిల్ల శంకరయ్య టి.డి.పి దామెదర్ రెడ్డి న్యూ ఇండియా పార్టీ జె.వి.రాజు, మాస్ లైన్ జూపాక శ్రీనివాస్, తోకల రమేష్, పర్యావరణ పరిరక్షణ వేదిక ఉమ మహేశ్వర్ రావు, మేకల శ్రీధర్, మాజీ కార్పోరేటర్లు కుమ్మరి శ్రీనివాస్, కల్వచర్ల కృష్ణ వేణి, నాయకులు నారాయణదాసు, మారుతి, బుర్ర శంకర్ గౌడ్ పాల్గొన్నారు

## పదిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

### -జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




**మంచిర్యాల ప్రతినిధి, జనవరి 30 (నినాదం న్యూస్)** పదో తరగతి వార్షిక పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో ఎస్.సి. కళాశాల, బాలికల వసతి గృహంలో నిర్వహించిన ప్రేరణ అవగాహన తరగతులకు జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్యతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలకు 50 రోజుల సమయం మాత్రమే ఉన్నందన, విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఏకాగ్రతతో చదవాలని, ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని సాధించే దిశగా పట్టుదలతో కృషి చేయాలని తెలిపారు. పాఠశాలల్లో సిలబస్ పూర్తి చేయడం జరిగిందని, రివిజన్, తరగతులు కొనసాగుతున్నాయని, చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉపాధ్యాయులకు తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని, నూతన మెను ప్రకారం సకాలంలో పౌష్టికాహారం అందించాలని, అవసరమైన వైద్య సేవలు నిర్వహించి చికిత్స అందించాలన్నారు.

## ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్
# 'గో ఫర్ ఫ్రీడమ్ గోల్డ్ ఆఫర్ 2024'
## విజేతలకు బంగారు నాణేలు ప్రదానం



**హైదరాబాద్, (నినాదం న్యూస్):**
ప్రముఖ వంట నూనెల బ్రాండ్ ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్, 'గో ఫర్ ఫ్రీడమ్ గోల్డ్ ఆఫర్ 2024' బంపర్ డ్రా విజేతలకు బంగారు నాణేలు అందజేసింది. ఈ పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల నుండి ఎంపికైన ముగ్గురు అదృష్టవంతులకు బంగారు నాణేలు లభించాయి. ప్రతి రాష్ట్రం నుండి ఒక విజేతకు 50 గ్రాముల బంగారు నాణెం, ఇద్దరు విజేతలకు 10 గ్రాముల బంగారు నాణేలు ప్రదానం చేయబడ్డాయి. గత పండుగ సీజన్ సందర్భంగా ఈ ప్రమోషనల్ స్కీమ్ నిర్వహించబడింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, ఒడిశా మరియు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలలో ఈ ఆఫర్ అందుబాటులో ఉంది. ఈ పథకంలో పాల్గొనడానికి వినియోగదారులు రెండు 1-లీటర్ ఫ్రీడమ్ రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ ప్యాకెట్లను కొనుగోలు చేయాల్సి వచ్చింది. ప్రతిరోజూ 100 మంది వినియోగదారులు ఒక గ్రాము బంగారం గెలు చుకునే అవకాశం ఉంది. ఈ ఆఫర్‌కు అన్ని రాష్ట్రాల నుండి అద్భుతమైన స్పందన లభించింది. మొత్తం 5500 మందికి పైగా విజేతలు ఒక గ్రాము బంగారు నాణేలను గెలుచుకున్నారు. విజేతల జాబితా వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ నటుడు తనికెళ్ల భరణి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.జెమిని ఎడిబుల్స్, ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్ సేల్స్, మార్కెటింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పి. చంద్రశేఖర రెడ్డి మాట్లాడుతూ, "ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ వినియోగదారులకు నాణ్యమైన మరియు సురక్షితమైన ఉత్పత్తులను అందించడమే కాకుండా, ఇటువంటి ఆఫర్ల ద్వారా వారికి ఆనందాన్ని కలిగించాలని ప్రయత్నిస్తుంది. ఈ ఆఫర్ విజయవంతం కావడం పట్ల సంతోషంగా ఉంది" అని అన్నారు. ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ మార్కెటింగ్ జీఎం చేతన్ పింపాల్ఖుటే మాట్లాడుతూ "ఆరోగ్యకరమైన వంట అలవాట్లను ప్రోత్సహించడమే మా లక్ష్యం. ఈ పండుగ సీజన్‌లో వినియోగదారులకు బహుమతులు అందించడానికి ఈ ఆఫర్‌ను ప్రవేశపెట్టాము. ఈ ఆఫర్ విజయవంతం చేసిన విజేతలకు పాల్గొన్న కస్టమర్లకు ధన్యవాదాలు" అని అన్నారు.

## కష్టపడ్డ కార్మికులకు ఘనంగా సన్మాన కార్యక్రమం

**కోదాడ,జనవరి 30 (నినాదం న్యూస్):**
ఐదు సంవత్సరాలు వార్డు అభివృద్ధి కోసం కష్టపడ్డ పారిశుద్ధ కార్మికుల సేవలను గుర్తించుకొని కోదాడ పట్టణ 5వ వార్డ్ మాజీ కౌన్సిలర్ కందుల చంద్రశేఖర్ కార్మికులను గురువారం ఘనంగా సన్మానించారు. గడిచిన 5 ఏండ్లుగా వార్డ్ నిరంతరం అభివృద్ధి చెందడంలో పారిశుధ్య కార్మికుల పాత్ర కీలకమన్నారు. వార్డు ప్రజలతో మమేకమై అనేక సమస్యల పరిష్కారంలో ముందున్నారని, భవిష్యత్తులో కూడా వార్డును అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లాలని కోరారు. మా సేవలను గుర్తుంచుకొని మాకు సన్మానం చేయడం నిజంగా ఆనందంగా ఉందని ఐదు సంవత్సరాల కౌన్సిలర్గా పూర్తి అయిన సందర్భంగా కార్మికుల కూడా చంద్రశేఖర్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నరేష్ చారి, శ్రావణ్ సతీష్ భరత్ పాల్గొన్నారు.

## జాతీయస్థాయి సైక్లింగ్ పోటీల్లో సత్తా చాటిన
# భూపాలపల్లి విద్యార్థులు
### విజేతలకు శాలువాలు కప్పి అభినందించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**భూపాలపల్లి, జనవరి 30 (నినాదం న్యూస్):**
ఇటీవల బీహార్ రాష్ట్ర రాజధాని పాట్నాలో జరిగిన జాతీయ స్థాయి సైక్లింగ్ పోటీలలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రభుత్వ పాఠశాల, మోడల్ స్కూల్ విద్యార్థులు పాల్గొని విజయం సాధించడం అభినందనీయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం భూపాలపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ స్థాయి సైక్లింగ్ పోటీలో పాల్గొని విజయం సాధించి, భూపాలపల్లికి వచ్చిన విద్యార్థులు కందికట్ల వైష్ణవి, ఈరవేణి అంజలి, ఎండి రుజ్దా నైమా, గన్నంపల్లి హాసినిలకు ఎమ్మెల్యే శాలువాలు కప్పి, మెమెంటోలు ఇచ్చి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన జిల్లా జాతీయస్థాయి సైకిల్ పోటీల్లో పాల్గొని పథకాలు సాధించడం అభినందనీయమని అన్నారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని ఇతర విద్యార్థులు కూడా జాతీయ, రాష్ట్ర స్థాయిలో వివిధ క్రీడా పోటీల్లో రాణించాలని సూచించారు. సైక్లింగ్ జిల్లా అసోసియేషన్ ప్రెసిడెంట్ బోనాల రాజమౌళి విద్యార్థులకు సరైన సైకిళ్ళు అందుబాటులో లేకపోవడంతో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించలేకపోతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వారికి అవసరమైన సైకిళ్లను జిల్లా కలెక్టర్ తో మాట్లాడి సమకూరుస్తానని హామీ ఇచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆధీనంలో ఉన్నటువంటి క్రికెట్ కిట్లను కలెక్టర్ తో మాట్లాడి మండలంలో ఉన్నటువంటి క్రికెట్ క్రీడాకారులకు త్వరలోనే పంపిణీ చేసేలా చూస్తానన్నారు. అనంతరం నేషనల్ సైక్లింగ్ కాంపిటీషన్ తెలంగాణ టీం కోచ్ గా వ్యవహరించిన జడ్.పి.హెచ్.ఎస్ పెద్దాపూర్ స్కూల్ పీడీ కూస మమతకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శాలువా కప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో సైక్లింగ్ జిల్లా అసోసియేషన్ ప్రెసిడెంట్ బోనాల రాజ మౌళి, జిల్లా స్పోర్ట్స్ అధికారి చిర్ర రఘు, సైక్లింగ్ జిల్లా అసోసియేషన్ సెక్రటరీ చాగంటి ఆనంద్, కోశాధికారి సాంబరాజు ఉన్నారు. గురువారం జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భం గా భూపాలపల్లి పట్టణంలో నిర్వహించిన వర్ధంతి వేడుకల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పాల్గొని, గాంధీ చిత్రపటానికి పూల మాలవేసి ఘన నివాళులర్పించారు.

**ప్రభుత్వ ఉద్యోగులకు ఉద్యోగ విరమణ సహజం : ఎమ్మెల్యే**
ప్రభుత్వ ఉద్యోగులకు ఉద్యోగ విరమణ సహజమని, వృత్తిలో ఉన్నప్పుడు చేసిన సేవలే చిరకాలం గుర్తిండిపోతాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం భూపాలపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో భూపాలపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి(ఎంపీడీవో) మహమ్మద్ ఇక్బాల్ హుస్సేన్ ఉద్యోగ విరమణ వీడ్కోలు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగులకు ఉద్యోగ విరమణ సహజమని, వృత్తిలో ఉన్నప్పుడు చేసిన సేవలే చిరకాలం గుర్తిండిపోతాయన్నారు. అనంతరం ఎంపీడివో దంపతులకు ఎమ్మెల్యే శాలువా కప్పి సన్మానం చేశారు.

## ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు
# అధికారులు సన్నద్ధంగా ఉండాలి
### స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధత పై సమీక్ష - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష



**పెద్దపల్లి, జనవరి30(నినాదం):**
రాబోయే గ్రామ పంచాయతీ, స్థానిక సంస్థల ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధత పై అదనపు కలెక్టర్లు జే.అరుణ శ్రీ,,డి.వేణు లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష మాట్లాడుతూ రాష్ట్రంలో పంచాయతీ స్థానిక సంస్థ ఎన్నికలకు త్వరలో నోటిఫికేషన్ రానున్న నేపథ్యం లో ఎంపీటీసీ పరిధి చెక్ చేసుకోవాలని, ఎంపిడీఓ లు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. మండల స్థాయిలో అందుబాటులో ఉన్న సిబ్బంది ఎన్నికల సమయంలో ఏ బాధ్యతలను నిర్వర్తించాలో స్పష్టమైన ప్రణాళిక తయారు చేసుకోవాలని సూచించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి అవసరమైన బ్యాలెట్ పత్రాలు, బాక్సులు స్ట్రాంగ్ రూమ్ లో అందుబాటులో ఉన్నా యని తెలిపారు. ఎన్నికలు వస్తే చేయాల్సిన పను లను మండల పంచాయతీ అధికారి,ఎంపిడిఓ కలిసి లిస్ట్ ఔట్ చేసుకోవాలని, ప్రతి పనికి ఒక అధికారికి బాధ్యతలు అప్పగించాలని, అవసరమైన సిబ్బంది, మెటీరియల్ వివరాలు అందించాలని కలెక్టర్ సూచించారు. అసెంబ్లీ ఎన్నికలు, పార్ల మెంట్ ఎన్నికలు, స్థానిక సంస్థ ఎన్నికలు వేరువేరుగా ఉంటాయని, స్థానికత పరిస్థితుల ఆధారంగా పోలింగ్ కేంద్రాలను విభజించాలని, క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని స్థానిక సంస్థల ఎన్నికల కౌంటింగ్ ప్రణాళికలు చేసుకోవాలని, ఎన్నికల సమయంలో బ్యాలెట్ బాక్స్ ల తరలింపుకు అవసరమైన వాహ నాలు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఎన్నికల వ్యయ పరిశీలనకు అవసరమైన బృందాలు ఏర్పా టు చేసుకునే సన్నద్ధంగా ఉండాలని అన్నారు. అనంతరం జనవరి 29న మృతి చెందిన అంతర్గాం ఎంపీడీవో అలీముద్దీన్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ కలెక్టర్, ఎంపీడీవోలు, ఇతర అధికారులు రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ సమావేశంలో డిపిఓ వీర బుచ్చయ్య, జడ్పీ సీఈవో నరేందర్, హౌసింగ్ ఈ.ఈ రాజేశ్వర్, ఎన్నికల నోడల్ అధికారులు, డిఎల్ పిఓలు, ఎంపీడీవోలు మరియు ఎంపీవోలు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం రోడ్డు విస్తరణకు సహకరించండి : కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్

**మహాదేవపూర్, జనవరి 30 (నినాదం న్యూస్):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వర క్షేత్రంలో మే నెలలో జరిగే సరస్వతి పుష్కరాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా జరిగే అభివృద్ధి పనులలో భాగంగా రోడ్డు విస్తరణకు సహకరించాలని కాటారం సబ్ కలెక్టర్ మాయాక్ సింగ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో గ్రామ రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ పుష్కరాలకు వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించుటకై కాళేశ్వరం గోదావరినది, విఐపి పుష్కర ఘాట్ నుండి మెయిన్ ఘాట్ వరకు తాత్కాలిక రోడ్డు నిర్మాణం కొరకు రైతుల భూముల లీజ్, వీఐపీ ఘాట్ నుండి 108 లింగాల దేవాలయం వరకు రోడ్డు విస్తరణ కోసం రైతులు సహకరించాలని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం జరిగే అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రహ్లాద్ రాథోడ్, డిప్యూటీ తహసిల్దార్ కృష్ణ, కార్యదర్శి తోపాటు సంబంధిత రైతులు పాల్గొన్నారు.






### జీవితంలో వారిని
## ఎప్పటికీ వదులుకోను

స
మం
త

స్టార్ హీరోయిన్ సమంత ప్రస్తుతం తిరిగి సినిమాల్లో బిజీ అవ్వాలని చూస్తుంది. మాయోసైటిస్ కారణంగా ఏడాది పాటు సినిమాలకు దూరంగా ఉంటున్న సామ్ ఇప్పుడు వరుసగా సినిమాలు కమిట్ అవుతుంది. సమంతకు తెలుగు, తమిళ్‌లో చాలా మంది అభిమానులు ఉన్నారు. ఈ ముద్దుగుమ్మ చివరిగా శివ నిర్వాణ దర్శకత్వంలో ఖుషి సినిమాలో నటించింది.ఈ చిత్రంలో నటు డు విజయ్ దేవరకొండకు జోడీగా నటిం చింది ఈ అమ్మడు.. ఈ చిత్రం తెలుగులోనే కాకుండా తమిళం, మలయాళం, కన్నడ వంటి భాషల్లో కూడా విడుదలై ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఏడాది పాటు సినిమాలకు బ్రేక్ తీసుకుంది. ఇటీవలే రెండు మూడు సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇదిలా ఉంటే సమంత సోషల్ మీడి యాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. మయోసైటిస్ కోసం చికిత్స తీసుకుంటున్న సమయంలో ప్రతిరోజు అతను తన దగ్గరకు వచ్చిన ఎంతో ధైర్యం చెప్పేవాడని, కొంత సమయం నాతో గడిపి జోక్స్ వేస్తూ తనను నవ్వించేవాడని, చిన్మయి కూడా తనకు బెస్ట్ ఫ్రెండ్ అని తెలిపింది. జీవితంలో వారిని ఎప్పటికీ వదులుకోను అని సామ్ చెప్పుకొచ్చింది.

## ఆకట్టుకుంటున్న పరదా ఫస్ట్ లుక్

అనుపమ పరమేశ్వరన్ లీడ్ రోల్‌లో నటిస్తున్న చిత్రం 'పరదా'. మలయాళ నటి దర్శన, సంగీత కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



శ్రీధర్ మక్కువ, విజయ్ డొంకాడ నిర్మిస్తున్న ఈ మూవీ ఫస్ట్ లుక్‌తోపాటు టీజర్‌ను కూడా విడుదల చేయగా.. మంచి స్పందన వస్తోంది. కాగా ఈ సినిమా మలయాళ వెర్షన్‌కు సంబంధించిన వార్త ఒకటి బయటకు వచ్చింది. ఈ మూవీ మలయాళ థియాట్రికల్ హక్కులను పాపులర్ మాలీవుడ్ స్టార్ యాక్టర్ దుల్కర్ సల్మాన్ సొంతం చేసుకున్నాడు. హోంబ్యానర్ వేఫరెర్ ఫిలిమ్స్‌లో పరదా చిత్రాన్ని విడుదల చేయనున్నారు. మిస్టికల్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ చిత్రం సంప్రదాయపు కట్టుబాట్లు మహిళలను ఎలా అణచివేస్తున్నాయి. ఎలా ఎదగకుండా అణగదొక్కుతున్నాయి.. వాటిని దాటి మహిళలు ఎలా ఎదుగుతున్నారు అనే కాన్సెప్ట్ తో రాబోతున్నట్లు టీజర్ హింట్ ఇచ్చేస్తుంది.

## నాన్న పెట్టిన నిబంధనల మేరకే సినిమాలు చేస్తున్నా : అదితి



తన తండ్రి ఎస్. శంకర్ పేరు, ఇమేజ్‌ను ఉపయోగించుకుని సినిమా అవకాశాలు అడగడం లేదని హీరోయిన్ అదితి శంకర్ స్పష్టం చేశారు. డాక్టర్ కోర్సు పూర్తి చేసిన అదితి.. సినిమాలపై ఉన్న ఆసక్తితో హీరోయిన్‌గా అరంగేట్రం చేశారు. కార్తీ హీరోగా వచ్చిన 'విరుమన్' సినిమాలో తొలిసారి నటించారు. ఆ తర్వాత 'మావీరన్', 'నేసిప్పాయ' సినిమాల్లో నటించగా ప్రస్తుతం 'వన్స్‌మోర్' అనే చిత్రంలో నటిస్తున్నారు. సంక్రాంతికి థియేటర్లలోకి వచ్చిన 'నేసిప్పాయ' చిత్రం పాజిటివ్ టాక్‌తో మంచి సక్సెస్‌ను అందుకుంది. ఇప్పుడీ చిత్రం తెలుగులో 'ప్రేమిస్తావా' అనే టైటిల్‌తో విడుదలకాబోతోంది. ఈ నేపథ్యంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. సంచలన కామెంట్స్ చేశారు. "శంకర్ కుమార్తె కావడం గర్వంగానే ఉంది. కానీ, ఆయన పేరు చెప్పి సినిమా అవకాశాలు కోరడం ఇష్టంలేదు. అవకాశం వచ్చిన ప్రతి అడిషన్‌కు వెళ్తున్నాను. సినిమాల్లో సక్సెస్, ఫెయిల్యూర్ మన చేతుల్లో లేదు. వైద్య కోర్సు పూర్తి చేసిన వెంటనే సినిమాల్లోకి వెళతానని డాడీకి చెప్పాను. ఆయన సుధీర్ఘంగా ఆలోచన చేసి నిర్ణీత గడువులోగా సక్సెస్ కాకపోతే తిరిగి వైద్య వృత్తికి అంకితం కావాలని కండిషన్ పెట్టారు. ఆ నిబంధనకు అంగీకరించి ఇపుడు సినిమాల్లో నటిస్తున్నాను. డబ్బుకోసం సినిమాల్లో యాక్ట్ చేయడం లేదు. హిస్టరీ, పురాణకథల్లో నటించాలన్న కోరికవుంది. తెలుగులో బెల్లంకొండ సాయి శ్రీనివాస్‌లో హీరోగా చేస్తున్న చిత్రంలో నటిస్తున్నాను. తమిళంలో రజనీకాంత్, నిత్యా మేనన్, సాయి పల్లవి అంటే ఇష్టం. నా తండ్రి దర్శకత్వంలో నటించాలన్న కోరిక ఉంది. ఆయన పిలుపు కోసం ఎదురు చూస్తున్నాను" అని అదితి శంకర్ చెప్పుకొచ్చారు. ఈ సినిమాను అందరూ తప్పకుండా చూడండి. మా నాన్న గారిపై చూపిస్తున్న ప్రేమను నాపై కూడా చూపించాలని కోరుకుంటున్నానని తెలిపింది.



## సాయిపల్లవి పారితోషకం పెంచిందా..?

దక్షిణాదిలో సాయిపల్లవికి అగ్ర హీరోలతో సమానమైన ఇమేజ్ ఉంది. అభిమానగణం కూడా ఎక్కువే. గత ఏడాది 'అమరన్' సినిమాలో సాయిపల్లవి నటనకు సర్వత్రా ప్రశంసలు దక్కాయి. ఈ చిత్రం మూడొందల కోట్లకుపైగా వసూళ్లను సాధించి ఆమె కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. ఈ నేపథ్యంలో సాయిపల్లవి తన పారితోషికాన్ని భారీగా పెంచిందని తమిళ మీడియాలో వార్తలొస్తున్నాయి. ప్రస్తుతం ఈ భామ తెలుగులో 'తండేల్'తో పాటు బాలీవుడ్‌లో రెండు చిత్రాల్లో నటిస్తున్నది. 'అమరన్' చిత్రానికి మూడుకోట్ల పారితోషికం అందుకున్న ఆమె..'తండేల్'కు ఐదు కోట్లు స్వీకరించిందని ప్రచారం జరుగుతున్నది. సినిమాల విషయంలో మంచి కథలు, పాత్రలకే అధిక ప్రాధాన్యం ఇస్తుందని, పారితోషికం విషయంలో డిమాండ్ చేసిన సందర్భాలు లేవన్నది ఇండస్ట్రీ మాట. 'పడి పడి లేచె మనసు' సినిమా ఫెయిల్యూర్ కావడంతో ఆమె తన పారితోషికాన్ని కూడా వదులుకుందని అంటారు. సాయిపల్లవి నాగచైతన్యతో కలిసి నటించిన 'తండేల్' ఫిబ్రవరి 7న ప్రేక్షకుల ముందుకురానుంది.



టాలీవుడ్ యాక్టర్ పవన్ కల్యాణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం హరిహరవీరమల్లు. జ్యోతికృష్ణ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ రెండు పార్టులుగా వస్తుంది. హరిహరవీరమల్లు పార్ట్ 1 మార్చి 28న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానున్న విషయం తెలిసిందే. కాగా ఈ సినిమాకు సంబంధించి

## పవన్‌తో పూజిత, అనసూయ డ్యాన్స్

ఏదో ఒక అప్‌డేట్‌తో అభిమానుల్లో జోష్ నింపుతున్నాడు. ఇప్పటికే మాట వినాలి బీటీఎస్ వీడియో రిలీజ్ చేయగా నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై హైప్ పెంచేస్తుంది. తాజాగా మరో ఆసక్తికర వార్త ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. ఈ చిత్రంలో స్పెషల్ సాంగ్ ఉండబోతుందని ఇప్పటికే వార్తలు వచ్చిన విషయం తెలిసిందే.

ఈ సాంగ్‌లో పవన్ కల్యాణ్‌తో పూజిత పొన్నాడ, అనసూయ భరద్వాజ్ డ్యాన్స్ చేయబోతున్నారు. ఈ విషయాన్ని అనసూయ ఓ టీవీ రియాలిటీ షోలో చెప్పేసింది. అంతేకాదు ఇప్ప టికే పవన్ కల్యాణ్‌కు అదిరిపోయే పాటలు కంపోజ్ చేసిన గణేశ్ మాస్టర్ మరోసారి ఈ సాంగ్‌కు కొరియోగ్రఫీ చేయబోతున్నాడట. ఎంఎం కీరవాణి మ్యూజిక్ విజువల్ ట్రీట్‌గా ఉండబోతుందని సమా చారం. మొత్తానికి జ్యోతికృష్ణ ల్యాండ్ మార్క్‌గా నిలిచిపోయేలా ప్లాన్ చేశాడని అర్థమవుతుండగా.. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.
పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీలో బాలీవుడ్ యాక్టర్, దర్శక నిర్మాత అనుపమ్ ఖేర్, అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ మూవీని ఏఎం రత్నం సమర్పణలో మేఘ సూర్య ప్రొడక్షన్ బ్యానర్‌పై ఏ దయాకర్‌రావు నిర్మిస్తున్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741